

మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | No: KNL/3-77(D)/2026-2028 | సంచిక : 258 | శనివారం 26 - 09 -2026 | పేజీలు : 12 | వెల-3

## ఏపీ పొగాకు రైతులకు కేంద్రం తీపి కబురు



## 13 నెలల్లోనే గూగుల్.. 17 నెలల్లో ఆర్సెలర్..

## ఏపీ స్పీడ్ ఇదేనన్న లోకేశ్

- వికసిత్ భారత్ నిర్మాణంలో ఏపీని గ్రోత్ ఇంజన్‌గా నిలుపుతామన్న లోకేశ్
- అహ్మదాబాద్‌లో గుజరాత్ పారిశ్రామికవేత్తలతో మంత్రి సమావేశం
- ఏపీలో 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'కు ప్రాధాన్యత ఇస్తున్నామని వెల్లడి
- ప్రభుత్వ పనితీరు బుల్లెట్ ట్రైన్ వేగంతో ఉంటుందని పెట్టుబడిదారులకు హామీ
- గుజరాత్, ఏపీ కలిసి పనిచేస్తే అద్భుతాలు సృష్టించవచ్చని వ్యాఖ్య



2047 నాటికి వికసిత్ భారత్ నిర్మాణంలో ఆంధ్రప్రదేశ్ ప్రధాన గ్రోత్ ఇంజన్‌గా నిలవాలని, ఈ అభివృద్ధి ప్రయాణంలో పెట్టుబడిదారులు భాగస్వాములు కావాలని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. అహ్మదాబాద్‌లో సీఐఐ (కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ) ఆధ్వర్యంలో జరిగిన పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ రోడ్‌షోలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గుజరాత్ పారిశ్రామిక స్ఫూర్తి దేశానికి ఆదర్శమని, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ఆ రాష్ట్రం సాధించిన ప్రగతి అద్భుతమని కొనియాడారు. వైబ్రంట్ గుజరాత్ మోడల్ స్ఫూర్తితో ఏపీ కూడా శరవేగంగా దూసుకెళ్తోందని, ఈ ప్రగతిలో గుజరాత్ పారిశ్రామిక రంగం భాగస్వామి కావాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికతతో, వేగవంతమైన నిర్ణయాలతో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారని లోకేశ్ తెలిపారు. తమ ప్రభుత్వ పనితీరుకు ఫలితాలే నిదర్శనమని, 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి తొమ్మిది నెలల్లో దేశానికి వచ్చిన మొత్తం పెట్టుబడుల్లో 25.3 శాతం ఏపీకే వచ్చాయని గుర్తుచేశారు. ఏపీలో 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'కు

## ఎన్నికల సంఘంలో విభేదాలు అంటూ కథనం..

- ప్రస్తుత నియామక చట్టాన్ని సవరించాలని కేంద్రానికి డిమాండ్
- ప్రధాని, ప్రతిపక్ష నేతతో పాటు సీజేఐ కూడా కమిటీలో ఉండాలన్న జగన్
- ఈసీలో కమిషనర్ల అభ్యంతరాలపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని సూచన
- ఏపీలో గతంలో తమ అభ్యంతరాలను పట్టించుకోలేదని ఆరోపణ



కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ)లో అంతర్గత విభేదాలు ఉన్నట్టు జాతీయ మీడియాలో కథనం రావడం, దేశవ్యాప్తంగా ప్రకంపనలు రేగడంపై వైసీపీ అధినేత, ఏపీ మాజీ సీఎం జగన్ స్పందించారు. ఈసీ పనితీరు, నియామకాల పద్ధతిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల సంఘం వంటి రాజ్యాంగబద్ధ సంస్థలపై ప్రజలకు సంపూర్ణ విశ్వాసం ఉన్నప్పుడే ప్రజాస్వామ్యం నిలబడుతుందని అభిప్రాయపడ్డారు.

## పవన్ సమక్షంలో జనసేనలో చేరిన యనమల కృష్ణుడు, నవీన్ నిశ్చల్



- జనసేన పార్టీలో చేరిన పలువురు వైసీపీ నేతలు
- పవన్ కల్యాణ్ సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్న నేతలు
- పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నేతలకు పవన్ సూచన
- పవన్ పాలన, నిబద్ధతకు ఆకర్షితులై చేరామన్న నేతలు

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో జనసేన పార్టీలోకి చేరికల పర్వం కొనసాగుతోంది. అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీ బలోపేతంపై దృష్టి సారించిన జనసేన, తాజాగా వైసీపీకి గట్టి షాక్ ఇచ్చింది. పలు నియోజకవర్గాలకు చెందిన కీలక వైసీపీ నేతలతో పాటు, కాంగ్రెస్ నాయకురాలు ఒకరు శుక్రవారం జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమక్షంలో పార్టీలో చేరారు.

## ఏపీ హోంగార్డులకు శుభవార్త..


### కానిస్టేబుల్ ఉద్యోగాల్లో 10 శాతం రిజర్వేషన్



- ఏపీలోని హోంగార్డులకు ప్రభుత్వం శుభవార్త
- కానిస్టేబుల్ డ్రైవర్ పోస్టుల నియామకాల్లో 10 శాతం రిజర్వేషన్
- ప్రభుత్వ పాత ఉత్తర్వులను సవరిస్తూ కొత్త జీవో జారీ
- పోలీస్ రవాణా విభాగంలో 198 పోస్టుల భర్తీకి రంగం సిద్ధం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని హోంగార్డులకు ప్రభుత్వం శుభవార్త వినిపించింది. పోలీస్ శాఖలో స్టిపెండరీ కానిస్టేబుల్ (డ్రైవర్) పోస్టుల నియామకాల్లో వారికి 10 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు గతంలో ఉన్న ప్రభుత్వ ఉత్తర్వులను (జీవో) సవరిస్తూ నూతన ఆదేశాలను జారీ చేసింది.

## మత్తు దందాకు అడ్డేదీ?




- జోరుగా డైజోఫామ్ అక్రమ వ్యాపారం
- వరుసగా పట్టుబడుతున్నా తగ్గని రవాణా
- పాపన్నపేట మండలంలో విచ్చలవిడిగా విక్రయాలు
- భారీ లాభాలే లక్ష్యంగా రెచ్చిపోతున్న కేటుగాళ్లు
- అధికారుల అండదండలతోనేనని చర్చ

కల్లులో కలిపే మత్తుమందు డైజోఫామ్ అక్రమ వ్యాపారం పాపన్నపేట మండలంలో మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. కొందరు వ్యక్తులు డైజోఫామ్‌ను అక్రమంగా తరలిస్తూ, విక్రయిస్తూ భారీగా లాభాలు గడిస్తున్నట్లు తెలుస్తోంది. ఎక్సైజ్ అధికారులు వరుసగా దాడులు చేసి కేసులు నమోదు చేస్తున్నప్పటికీ, ఈ దందా మాత్రం అంతులేకుండా కొనసాగుతుండటంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**వరుస ఘటనలు..** వారం రోజుల క్రితం మండలంలోని సీతానగరం గ్రామంలో ఓ వ్యక్తి వద్ద డైజోఫామ్‌ను ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. తాజాగా యూసుఫ్‌పేట గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులను జోగిపేట మండల పరిధిలో ఎక్సైజ్ అధికారులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. వారి వద్ద నుంచి పెద్ద మొత్తంలో డైజోఫామ్‌ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిసింది. వరుసగా ఇలాంటి ఘటనలు వెలుగుచూడటంతో మండలంలో ఈ మత్తుమందు అక్రమ వ్యాపారం ఏ స్థాయిలో వేళ్లూనుకుందనే చర్చ సర్వత్రా మొదలైంది. గతేడాది ఏడుపాయల జాతర సమయంలో పాడిచెన్‌పల్లి గ్రామంలో ప్రత్యేక బృందాలు భారీ మొత్తంలో డైజోఫామ్‌ను స్వాధీనం చేసుకున్న ఘటన అప్పట్లో సంచలనంగా మారింది. కేసులు నమోదవుతున్నా, ఇందులో లాభాలు అధికంగా ఉండటంతో కొందరు ఈ ప్రమాదకర వ్యాపారాన్ని వదులుకోవడం లేదనే ప్రచారం సాగుతోంది. ముఖ్యంగా జాతరలు, కల్లు విక్రయాలు అధికంగా ఉండే ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని దీన్ని సరఫరా చేస్తున్నారనే చర్చ కూడా ఉంది.




## రైతుకు భరోసా

రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడం, వినియోగదారులకు నిత్యావసర వస్తువులను సరసమైన ధరలకు అందించడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. రైతుబజార్లు, ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిత్యావసర సరుకులను అందిస్తూ ప్రజలపై ధరల భారం తగ్గిస్తున్నామన్నారు. మరోవైపు మార్కెట్ అవసరాలకు అనుగుణంగా పంటల సాగును ప్రోత్సహించి, రైతులకు కొనుగోలు భరోసా కల్పించేలా సమగ్ర ప్రణాళిక రూపొందించినట్లు వెల్లడించారు. రాష్ట్రంలో ధరల పర్యవేక్షణ, నిత్యావసరాల ధరల స్థిరీకరణ, వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర, రబీ పంటల ప్రణాళికపై గురువారం రాత్రి మంత్రుల బృందం వర్చువల్ సమావేశం జరిగింది. వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సమావేశంలో పాల్గొన్నారు. చర్చించిన అంశాలు, రూపొందించిన ప్రతిపాదనలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లినట్లు అచ్చెన్నాయుడు తెలిపారు. ఆయన ఆదేశాలు, సూచనల మేరకు రైతులు,

## హైదరాబాద్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహం..

- హైదరాబాద్ గచ్చిబౌలిలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ విగ్రహం ఏర్పాటు
- ఆయన జయంతి సందర్భంగా శనివారం ఆవిష్కరించనున్న సీఎం రేవంత్ రెడ్డి



## సీఎం రేవంత్ రెడ్డికి 'ఆర్యదాన్ మొహమ్మద్' ఉత్తమ ప్రజాసేవ అవార్డు



- కేరళలోని నీలంబూరులో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ చేతుల మీదుగా అవార్డు
- తెలంగాణలో సంక్షేమ పథకాలకు గుర్తింపుగా ఎంపిక చేసినట్లు ఫౌండేషన్ వెల్లడి
- మతతత్వ శక్తులను వ్యతిరేకించడమే నిజమైన నివాళి అని పేర్కొన్న రేవంత్
- కేంద్ర ప్రభుత్వంపై ఓట్లు, పార్టీలు, నిధుల దొంగతనం అంటూ తీవ్ర విమర్శలు

# రైతుకు భరోసా

వినియోగదారుల ప్రయోజనాలను పరిరక్షించేలా కార్యాచరణ చేపట్టామన్నారు. వినియోగదారులకు నాణ్యమైన సరుకులను అందించేందుకు రైతుబజార్లలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ల ద్వారా కేఎన్ఎం, బీపీటీ వంటి సూపర్ ఫైన్ రకం బియ్యాన్ని కిలో రూ.50కు విక్రయిస్తున్నట్లు మంత్రి వివరించారు. రాష్ట్రంలోని అన్ని రైతుబజార్ల ద్వారా ఉల్లిపాయలను కిలో రూ.35కు అందిస్తున్నామన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నాణ్యమైన పామాయిల్, కందిపప్పును సబ్సిడీ ధరలకు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. చక్కీ గోధుమపిండిని కూడా కిలో రూ.27కు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. పాలు, బియ్యం, చికెన్, వంటనూనెలు, కందిపప్పు, మినుములు, వేరుశనగ, ఉల్లిపాయలు, గుడ్లు, టమాటా, అరటి తదితర 14 ప్రధాన వస్తువుల ధరలను నిరంతరం పర్యవేక్షించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. రాష్ట్ర వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ)లో ఆహార వస్తువులకు కేటాయించిన మొత్తం వెయిటేజీలో వీటి వాటా 57.37 శాతంగా ఉందన్నారు. అందువల్ల ఆయా వస్తువుల ఉత్పత్తి, సరఫరా, నిల్వలు, మార్కెట్ ధరలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

రాష్ట్ర వినియోగ అవసరాలు, పంటల ఉత్పత్తి, రైతులకు లభించే ధరలు, వాతావరణ అనుకూలత, మార్కెట్ పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని జిల్లాలవారీగా సమతుల్య పంటల ప్రణాళిక రూపొందించామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 8.81 లక్షల హెక్టార్లలో ప్రత్యామ్నాయ పంటల సాగుకు కార్యాచరణ సిద్ధం చేసినట్లు వివరించారు. ఈ ప్రణాళికలో భాగంగా వరి సాగు నుంచి 3 లక్షల హెక్టార్లు, ఖరీఫ్‌లో సాగు కాని 4 లక్షల హెక్టార్లు, మిరప సాగు తగ్గిన 1.50 లక్షల హెక్టార్లను ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లించనున్నట్లు తెలిపారు. శనగలు 1.88 లక్షల హెక్టార్లు, మొక్కజొన్న 1.51 లక్షల హెక్టార్లు, మినుములు 1.27 లక్షల హెక్టార్లలో సాగు చేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు మంత్రి పేర్కొన్నారు. పొద్దుతిరుగుడు 72 వేల హెక్టార్లు, పెసలు 68 వేలు, వేరుశనగ 62 వేలు, రబీ జొన్న 60 వేలు, కంది 46 వేలు, ఉల్లిపాయలుబిందు సేద్యంతో కూరగాయలు 44 వేలు, రాగులుకొర్రలుఇతర చిరుధాన్యాలు 38 వేలు, పచ్చిరొట్ట పంటలు 25 వేల హెక్టార్లలో సాగు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ప్రకాశం జిల్లాలో అత్యధికంగా 1.08 లక్షల హెక్టార్లు, వైఎస్సార్ కడప, పల్నాడు జిల్లాల్లో చెరో 82 వేల హెక్టార్లు, నెల్లూరు జిల్లాలో 78 వేల హెక్టార్లలో ఎంపిక చేసిన పంటలను సాగు చేయాలని నిర్ణయించినట్లు వివరించారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు ముందస్తుగా నమోదు చేసుకున్న రైతుల నుంచి రాగులు, కందులు, మినుములను కనీస మద్దతు ధరకు 100 శాతం కొనుగోలు చేయాలని నిర్ణయించినట్లు అచ్చెన్నాయుడు వెల్లడించారు. పచ్చిరొట్ట పంటల విత్తనాలను సైతం పూర్తిస్థాయిలో తిరిగి కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. పెసలు, శనగలు, వేరుశనగ, పొద్దుతిరుగుడు ఉత్పత్తిలో 30 శాతం వరకు కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. మొక్కజొన్నకు అవసరమైన కొనుగోలు మద్దతు కల్పించనున్నట్లు మంత్రి తెలిపారు. మొక్కజొన్న ధరలు గుడ్లు, చికెన్, పాల ధరలపై ప్రభావం చూపుతున్నందున మార్కెట్‌లో తగిన జోక్యం చేసుకోవాలని నిర్ణయించామన్నారు. జొన్నలు, రాగులను ప్రజా పంపిణీ వ్యవస్థలో చేర్చి, కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసే అంశంపై కేంద్ర ప్రభుత్వ సహకారం కోరనున్నట్లు వివరించారు. కందుల సాగు కాలం ముగిసిన నేపథ్యంలో ధరల స్థిరీకరణ నిధి బఫర్ నిల్వల నుంచి రాష్ట్రానికి లక్ష మెట్రిక్ టన్నుల కందులను కేటాయించాలని కేంద్రాన్ని కోరాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఉల్లిపాయలకు కనీస మద్దతు ధర లేనందున రాష్ట్ర ధరల స్థిరీకరణ నిధి ద్వారా కొనుగోలు చేసి, అదే సమయంలో మార్కెట్‌లో విక్రయించే విధానాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు.

సాంప్రదాయేతర ప్రాంతాల్లోనూ ఉల్లిపాయల సాగును విస్తరించి, రాష్ట్ర వినియోగ అవసరాలకు సరిపడా ఉత్పత్తిని సాధించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. తద్వారా మహారాష్ట్ర నుంచి సరఫరాపై ఆధారపడటాన్ని దశలవారీగా తగ్గించాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు. అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులతో వంటనూనెల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో పొద్దుతిరుగుడు, వేరుశనగ సాగు విస్తీర్ణాన్ని పెంచాలని నిర్ణయించినట్లు వివరించారు. కార్యక్రమాలకు మొత్తం రూ.2,216.48 కోట్ల ఆర్థిక మద్దతు అవసరమవుతుందని అంచనా వేసినట్లు అచ్చెన్నాయుడు తెలిపారు. ఇందులో వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలుకు రూ.1,979 కోట్ల ప్రభుత్వ హామీ, కొనుగోలు కార్యకలాపాల నిర్వహణకు రూ.237.48 కోట్ల వ్యయం ఉన్నట్లు వివరించారు. విత్తనాల సరఫరా కోసం ఆంధ్రప్రదేశ్ విత్తనాభివృద్ధి సంస్థకు పెండింగ్‌లో ఉన్న రూ.184 కోట్లతోపాటు అదనంగా ఆమోదించిన రూ.94 కోట్లు కలిపి మొత్తం రూ.278 కోట్లు విడుదల చేయాలని నిర్ణయించినట్లు మంత్రి వెల్లడించారు. పంటలను కాపాడేందుకు అవసరమైన రక్షక తడులు అందించడానికి రూ.190 కోట్ల బడ్జెట్‌ను ప్రతిపాదించినట్లు తెలిపారు. కార్యాచరణ అమలుకు అవసరమైన నిధులను విడుదల చేయడంతోపాటు వ్యవసాయ, మార్కెటింగ్, పౌరసరఫరాలు, ఆర్థిక శాఖలు సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించినట్లు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## 13 నెలల్లోనే గూగుల్.. 17 నెలల్లో ఆర్సెలర్..

అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, మాటలకే పరిమితం కాకుండా చేతల్లో వేగం చూపిస్తున్నామని వివరించారు. గుజరాత్‌లో డబుల్ ఇంజన్ సర్కార్ ఉంటే, ఏపీలో కేంద్రం సహకారంతో 'నాయుడు-మోదీజీ' జోడీతో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉందని వ్యాఖ్యానించారు.ప్రభుత్వ వేగానికి ఉదాహరణగా గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ ప్రాజెక్టులను లోకేశ్ ప్రస్తావించారు. విశాఖలో గూగుల్ ఏఐ హబ్, డేటా సెంటర్ ఏర్పాటుకు సంబంధించిన ప్రక్రియను కేవలం 13 నెలల్లో పూర్తి చేశామని తెలిపారు. అదేవిధంగా, సుమారు 12 బిలియన్ డాలర్ల పెట్టుబడితో రానున్న ఆర్సెలర్ మిట్టల్ గ్రీన్‌ఫీల్డ్ స్టీల్ ప్లాంట్‌కు సంబంధించిన భూసేకరణ, పర్యావరణ అనుమతులు, పునరావాసం వంటి క్లిష్టమైన ప్రక్రియలను కేవలం 17 నెలల్లో పూర్తి చేశామని వివరించారు. పెట్టుబడిదారుల సమస్యలను వ్యక్తిగత సమస్యగా కాకుండా, వ్యవస్థాగత సమస్యగా చూసి శాశ్వత పరిష్కారాలు చూపుతామని భరోసా ఇచ్చారు. అందుకే కొందరు తనను సరదాగా 'ఆంధ్రా డోలో-650' అని పిలుస్తారని అన్నారు.పెట్టుబడిదారులను కేవలం అనుమతుల కోసం వచ్చేవారిగా కాకుండా రాష్ట్ర అభివృద్ధిలో దీర్ఘకాలిక భాగస్వాములుగా చూస్తామని లోకేశ్ స్పష్టం చేశారు. 'స్పీడ్, స్టెబిలిటీ, సర్వీస్' అనే మూడు సూత్రాలతో ముందుకెళ్తున్నామన్నారు. రాష్ట్రంలో క్లస్టర్ ఆధారిత అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని, ఎలక్ట్రానిక్స్, ఆటోమోటివ్, గ్రీన్ ఎనర్జీ, ఫార్మా వంటి 23 రంగాల్లో ప్రత్యేక క్లస్టర్లను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. విశాఖ, అమరావతి, తిరుపతిలను ప్రత్యేక ఆర్థిక రీజియన్లుగా తీర్చిదిద్దుతామని, హైదరాబాద్‌ను అభివృద్ధి చేసిన అనుభవంతో అమరావతిని కూడా ఉన్నతంగా నిర్మిస్తామని చంద్రబాబు పట్టుదలతో ఉన్నారని అన్నారు. గుజరాత్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు పోటీపడాల్సిన అవసరం లేదని, కలిసి పనిచేస్తే అద్భుతాలు సృష్టించవచ్చని అభిప్రాయపడ్డారు. ఏపీని తూర్పు భారతదేశానికి వ్యూహాత్మక గేట్‌వేగా వినియోగించుకోవాలని గుజరాత్ పారిశ్రామికవేత్తలను కోరారు. నవంబర్‌లో జరగనున్న పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్‌లో పాల్గొనాలని ఆహ్వానిస్తూ, 2047 నాటికి ఏపీ ఆర్థిక వ్యవస్థను 2.4 ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే తమ లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో సీఐఐ గుజరాత్ ప్రతినిధులు, ఏపీఐఐసీ ఉన్నతాధికారులు, పలువురు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

## ఏపీ హోంగార్డులకు శుభవార్త..

ప్రభుత్వ నిర్ణయం సుదీర్ఘ కాలంగా ఎదురుచూస్తున్న హోంగార్డులకు పెద్ద ఊరటనిచ్చింది.పోలీస్ రవాణా సంస్థ (ట్రాన్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్) పరిధిలో 198 స్టైపెండరీ కానిస్టేబుల్ (డ్రైవర్) పోస్టుల భర్తీకి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ పోస్టుల భర్తీకి సంబంధించిన నోటిఫికేషన్ ఈ నెలలోనే విడుదలయ్యే అవకాశం ఉంది. ఈ నియామక ప్రక్రియ నుంచే హోంగార్డులకు కేటాయించిన 10 శాతం రిజర్వేషన్ అమలులోకి రానుంది. నూతన రిజర్వేషన్ విధానం ద్వారా శాశ్వత ప్రభుత్వ ఉద్యోగాల్లో చేరాలనుకుంటున్న అర్హులైన హోంగార్డులకు మెరుగైన అవకాశాలు లభిస్తాయని అధికారులు భావిస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయం పట్ల హోంగార్డుల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

## మత్తు దందాకు అడ్డేదీ?

**ప్రధాన ఆదాయం మార్గంగా...** డైజోఫామ్ అక్రమ వ్యాపారంలో మార్జిన్ ఎక్కువగా ఉండటంతో కొందరు దీనినే ప్రధాన ఆదాయ మార్గంగా ఎంచుకున్నట్లు స్థానికంగా ప్రచారం జరుగుతోంది. చిన్నస్థాయిలో మొదలైన ఈ వ్యవహారం క్రమంగా విస్తరిస్తోంది. ఒకవైపు ఎక్సైజ్ అధికారులు నామమాత్రపు కేసులు నమోదు చేస్తుండగా, మరోవైపు కొత్త వ్యక్తులు ఈ దందాలోకి వస్తుండటం అధికారుల నిఘా వైఫల్యాన్ని ఎత్తిచూపుతోంది.

**ఎవరి అండతో..?** పాపన్నపేట మండలంలో కొంతమంది డైజోఫామ్ వ్యాపారులకు ఎక్సైజ్ శాఖలోని కొందరు కిందిస్థాయి అధికారుల అండదండలు ఉన్నట్లు తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. వరుసగా డైజోఫామ్ పట్టుబడుతున్నా, అక్రమ రవాణాకు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట పడకపోవడానికి ఇదే కారణమనే వాదన స్థానికంగా బలంగా వినిపిస్తోంది. ఈ ప్రచారంలో వాస్తవమెంత ఉందనేది ఉన్నతాధికారుల సమగ్ర విచారణలో తేలాల్సి ఉంది. ఇప్పటికైనా ఎక్సైజ్ ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి, డైజోఫామ్ దందా వెనుక ఉన్న అసలు సూత్రధారులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి 'ఆర్యదాన్ మొహమ్మద్' ఉత్తమ ప్రజాసేవ అవార్డు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్ఠాత్మక 'ఆర్యదాన్ మొహమ్మద్ ఉత్తమ ప్రజాసేవ పురస్కారం-2026' అందుకున్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, కేరళ మాజీ మంత్రి దివంగత ఆర్యదాన్ మొహమ్మద్ నాలుగో వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం కేరళలోని నీలంబూరులో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఈ పురస్కారాన్ని స్వీకరించారు. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ చేతుల మీదుగా రేవంత్ రెడ్డి ఈ అవార్డును అందుకున్నారు. తెలంగాణలో రైతులు, బడుగు బలహీన వర్గాలు, సామాన్య ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, రేవంత్ రెడ్డి నాయకత్వ పటిమ, ప్రజాస్వామ్య విలువల పట్ల ఉన్న నిబద్ధతను గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు ఆర్యదాన్ మొహమ్మద్ ఫౌండేషన్ ప్రకటించింది. ఈ అవార్డు కింద లక్ష రూపాయల నగదు బహుమతి, ప్రశంసాపత్రం, జ్ఞాపికను అందజేశారు. ఎంపీ బెన్నీ బెహనాన్, కేరళ మంత్రి ఏపీ అనిల్ కుమార్, ప్రముఖ మేధావి కల్పేట నారాయణన్ సభ్యులుగా ఉన్న జ్యూరీ రేవంత్ రెడ్డిని ఈ పురస్కారానికి ఎంపిక చేసింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు లౌకిక శక్తులన్నీ ఏకం కావాలని పిలుపునిచ్చారు. మతతత్వ శక్తులను వ్యతిరేకించడమే ఆర్యదాన్ మొహమ్మద్‌కు అసలైన నివాళి అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. దేశంలో ఓట్ల దొంగతనం, పార్టీల దొంగతనం, నిధుల దొంగతనం జరుగుతోందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం దేశ యువత భవిష్యత్తును దొంగిలిస్తోందని విమర్శించిన ఆయన, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాజ్యాంగ వ్యతిరేక శక్తులను ఓడించాలని ప్రజలను కోరారు. రాహుల్ గాంధీ తదుపరి భారత ప్రధాని అవుతారని రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. దేశ భవిష్యత్తును నిర్దేశించే రాజకీయ పోరాటం "గాంధీ పరివార్", "సంఘ్ పరివార్" మధ్యే జరుగుతోందని ఆయన అభివర్ణించారు. ఆర్ఎస్ఎస్ మతం, కులం, ప్రాంతం, భాషల పేరుతో దేశాన్ని విచ్ఛిన్నం చేస్తోందని ఆయన తీవ్రంగా ఆరోపించారు. ఈ దేశం సంఘ్ పరివార్ వైపు ఉంటుందా లేక గాంధీ పరివార్ వైపు ఉంటుందా అనేది తేల్చుకోవాల్సిన సమయం వచ్చిందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## హైదరాబాద్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహం..

మాజీ ప్రధానమంత్రి, ప్రముఖ ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లో ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాట్లు పూర్తి చేసింది. నగరంలోని ఐటీ కారిడార్ అయిన గచ్చిబౌలి విప్రో సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన ఈ కాంస్య విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం (సెప్టెంబరు 26) ఆవిష్కరించనున్నారు. ఈ కార్యక్రమ ఏర్పాట్లను హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన్మోహన్ సింగ్ దేశానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. ఈ విగ్రహం కేవలం ఒక స్మారక చిహ్నం కాదని, దేశ నిర్మాణంలో మన్మోహన్ సింగ్ పోషించిన పాత్ర, ఆయన ఆర్థిక దార్శనికత, నిస్వార్థ ప్రజాసేవ, నిరాడంబర నాయకత్వ లక్షణాలను భవిష్యత్ తరాలకు గుర్తుచేసే ఒక శాశ్వత ప్రతీక అని ఆయన అభివర్ణించారు. మన్మోహన్ సింగ్ పేరు భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పొన్నం కొనియాడారు. 1991లో ఆర్థిక మంత్రిగా ఆయన ప్రారంభించిన సంస్కరణలు భారత ఆర్థిక వ్యవస్థలో కీలక మార్పులకు బాటలు వేశాయని గుర్తుచేశారు. 2004 నుంచి 2014 వరకు ప్రధానమంత్రిగా దేశాభివృద్ధి, ప్రజా సంక్షేమం, ఆర్థిక స్థిరత్వం కోసం ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఆయన హయాంలోనే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం, విద్యా హక్కు చట్టం వంటివి అమల్లోకి వచ్చాయని తెలిపారు. తెలంగాణ ప్రజల దశాబ్దాల ఆకాంక్ష అయిన ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో మన్మోహన్ సింగ్ కీలక పాత్ర పోషించారని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. 2009లో ప్రక్రియ ప్రారంభించాలని నాటి యూపీఏ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం నుంచి 2014లో ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం ద్వారా తెలంగాణ రాష్ట్రం ఏర్పడే వరకు కేంద్రంలో మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని ప్రభుత్వం చారిత్రాత్మక పాత్ర పోషించిందని ఆయన వివరించారు. రాష్ట్ర ఏర్పాటులో యూపీఏ ప్రభుత్వం, మన్మోహన్ సింగ్ పాత్రను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా గుర్తించిందని ఆయన తెలిపారు. ప్రధానిగా మన్మోహన్ సింగ్ మార్గదర్శకత్వంలో ఎంపీగా పనిచేయడం తన రాజకీయ జీవితంలో గర్వకారణమని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.



## ఏపీ పొగాకు రైతులకు కేంద్రం తీపి కబురు

**ఏపీలోని ఎఫ్‌సీవీ పొగాకు రైతులకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక చేయూత**

**ఒక్కో బ్యారన్‌కు రూ. 50,000 చొప్పున వడ్డీలేని రుణం మంజూరు**

**రాష్ట్రవ్యాప్తంగా 44,000 మంది రైతులకు ప్రయోజనం**

**రూ. 220 కోట్ల నిధులు.. నేరుగా రైతుల ఖాతాల్లోకి జమ**

**మారుతున్న ప్రపంచ మార్కెట్ పరిస్థితుల నేపథ్యంలో కేంద్రం నిర్ణయం**



ఆంధ్రప్రదేశ్‌లోని ఫ్లూ-క్యూర్డ్ వర్జీనియా (ఎఫ్‌సీవీ) పొగాకు రైతులకు ఊరట కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మారుతున్న ప్రపంచ మార్కెట్ పరిస్థితుల నేపథ్యంలో రైతులకు సకాలంలో ఆర్థిక చేయూత అందించే లక్ష్యంతో, ఒక్కో బ్యారన్‌కు రూ. 50,000 చొప్పున వడ్డీలేని రుణాన్ని ఒకే దఫాలో అందించేందుకు శుక్రవారం ఆమోదం తెలిపింది.'వడ్డీలేని వర్కింగ్ క్యాపిటల్ సహాయ పథకం' కింద ఈ ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని సుమారు 44,000 మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది. ఇందుకోసం కేంద్రం దాదాపు రూ. 220 కోట్లను కేటాయించింది. ఈ మొత్తాన్ని డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ) పద్ధతిలో నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లోకి జమ చేయనున్నారు.ఈ తక్షణ ఆర్థిక సాయం ద్వారా రైతులు తమ కుటుంబ అవసరాలు తీర్చుకోవడంతో పాటు, సంస్థాగత రుణాలను చెల్లించడానికి, రాబోయే పంట సీజన్‌కు అవసరమైన విత్తనాలు, ఎరువులు వంటి వాటిని కొనుగోలు చేయడానికి వీలు కలుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. అదే సమయంలో ప్రైవేట్ అప్పులపై రైతులు ఆధారపడటాన్ని తగ్గించడం కూడా ఈ పథకం ముఖ్య ఉద్దేశం.ఆంధ్రప్రదేశ్‌లోని నల్ల రేగడి, దక్షిణ తేలికపాటి నేలల్లో పండించే ఎఫ్‌సీవీ పొగాకుకు అంతర్జాతీయ మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది. తక్కువ నికోటిన్, మంచి రంగు వంటి లక్షణాల కారణంగా ఎగుమతుల్లో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. రాష్ట్రంలో 2025-26 పంట సీజన్‌కు సంబంధించిన వేలం ప్రక్రియ మార్చి 25, 2026న ప్రారంభం కాగా, ఇప్పటివరకు సుమారు 100 మిలియన్ కిలోల పొగాకును వేలం వేసినట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా పొగాకు మార్కెట్‌లో మారుతున్న డిమాండ్, భౌగోళిక రాజకీయ పరిణామాలు, అంతర్జాతీయ వాణిజ్య పోకడల కారణంగా పంట సేకరణ, మార్కెటింగ్‌పై ప్రభావం పడుతోందని ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలో, పంట సేకరణను సులభతరం చేయడానికి, మార్కెట్‌లో భాగస్వామ్యాన్ని పెంచడానికి, ఎగుమతులను ప్రోత్సహించడానికి సమన్వయంతో చర్యలు చేపడుతున్నట్లు కేంద్రం వెల్లడించింది. ఎగుమతిదారులు, కొనుగోలుదారులు, రైతులతో నిరంతరం చర్చిస్తూ పొగాకు రంగాన్ని బలోపేతం చేయడానికి కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటించింది.

## ప్రజా సమస్యలు పరిష్కరించి, మెరుగైన వసతుల కల్పనే ధ్యేయం

### ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ

**ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 25, నంది పత్రిక** ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించి, వారికి మెరుగైన వసతులు కల్పించడమే నా ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు. శుక్రవారం తమ కార్యాలయం లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ఆళ్లగడ్డ తాలూకా నలుమూలల నుండి విచ్చేసిన ప్రజల నుండి పలు సమస్యలపై వినతి పత్రాలను ఆమె స్వీకరించారు. ముఖ్యంగా ఇళ్లు, ఇంటి స్థలాలు, రోడ్లు అలాగే పొలాల రస్తాల గురించి తమ వినతులను అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యపై నేను స్వయంగా సంబంధిత అధికారులతో మాట్లాడి, వాటిని త్వరలోనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని ఆమె హామీ ఇచ్చారు.



## ఎన్నికల సంఘంలో విభేదాలు అంటూ కథనం..

ఈ మేరకు శుక్రవారం ఆయన సోషల్ మీడియా వేదికగా ఒక సుదీర్ఘ పోస్ట్ చేశారు. ఎన్నికల కమిషనర్ల నియామకం కోసం ఉద్దేశించిన 'చీఫ్ ఎలక్షన్ కమిషనర్ అండ్ అదర్ ఎలక్షన్ కమిషనర్స్ యాక్ట్, 2023'ను పునఃసమీక్షించి, సవరించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల జాతీయ మీడియాలో వచ్చిన కథనాలను జగన్ తన పోస్టులో ప్రస్తావించారు. ఎన్నికల సంఘం తీసుకున్న పలు నిర్ణయాలు, ఓటర్ల జాబితాల రూపకల్పన, ఈసీఐనెట్ నిర్వహణ వంటి అంశాలపై ఇద్దరు ఎన్నికల కమిషనర్లు అభ్యంతరాలు వ్యక్తం చేశారన్న వార్తలు ప్రజల్లో తీవ్రమైన ప్రశ్నలు, సందేహాలకు తావిస్తున్నాయని పేర్కొన్నారు. ఆరోపణలు, ప్రత్యారోపణల కంటే.. ఏయే అంశాలపై అభ్యంతరాలు నమోదయ్యాయి, వాటిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు, ఓటర్ల జాబితాలో పేర్ల చేర్పులు, తొలగింపులు, పునరుద్ధరణ ప్రక్రియ ఎంత పారదర్శకంగా జరిగిందనే దానిపై ప్రజలకు స్పష్టత అవసరమని జగన్ నొక్కిచెప్పారు. ఈ విషయాలపై ప్రజలకు నమ్మకం కలిగించే చర్యలు తక్షణమే చేపట్టాలని సూచించారు. ఈ నేపథ్యంలో, గతంలో తాము కూడా మద్దతు ఇచ్చిన 2023 నాటి ఎన్నికల కమిషనర్ల నియామక చట్టాన్ని ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా పునఃసమీక్షించాల్సిన అవసరం ఉందని జగన్ పేర్కొన్నారు. ఈ భయాలను తొలగించి, సాధారణ పరిస్థితులను నెలకొల్పేందుకు కేంద్ర ప్రభుత్వమే ముందుకు రావాలని కోరారు. ప్రధానమంత్రి, లోక్‌సభలో ప్రతిపక్ష నేత, భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)లతో కూడిన త్రిసభ్య కమిటీ ద్వారానే ఎన్నికల కమిషనర్లను నియమించే పాత విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. "పరీక్ష రాసే విద్యార్థే, తన ఎగ్జామినర్ ను నియమించుకుంటే, ఆ అధికారి ఎంత నిజాయతీపరుడైనా ఆరోపణలకు ఆస్కారం ఉంటుంది. ఆ స్థానంలో ఒక తటస్థ వ్యక్తి ఉంటేనే మేలు" అని జగన్ ఉదహరించారు. ఈ మార్పు ఎన్నికల సంఘంపై ప్రజల గౌరవాన్ని, విశ్వాసాన్ని కచ్చితంగా పునరుద్ధరిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.ఆంధ్రప్రదేశ్‌లో తమ పార్టీ ఎదుర్కొన్న అనుభవాలను కూడా జగన్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఏపీలో ఎస్ఐఆర్ (ూ×=) ప్రక్రియ సమయంలో అధికార పార్టీ తన అధికారాన్ని దుర్వినియోగం చేసిందని, అనేక సందర్భాల్లో తమ విజ్ఞప్తులను పట్టించుకోలేదని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలోనూ డివిజన్ల పునర్విభజన తీరుపై ప్రతిపక్షంగా తాము లేవనెత్తిన అభ్యంతరాలను పక్కన పెట్టేశారని అన్నారు. ఇలాంటి చర్యలు ఎన్నికల ప్రక్రియపై ప్రజా విశ్వాసాన్ని బలహీనపరుస్తాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండటమే కాదు, అవి ఉన్నట్టుగా కనిపించాలని, వాటిని కాపాడటమే రాజ్యాంగ సంస్థల ప్రాథమిక విధి అని జగన్ తన పోస్టులో స్పష్టం చేశారు.

## పవన్ సమక్షంలో జనసేనలో చేరిన యనమల కృష్ణుడు, నవీన్ నిశ్చల్

తుని నియోజకవర్గానికి చెందిన వైసీపీ నేత యనమల కృష్ణుడు, హిందూపురం సీనియర్ నాయకుడు నవీన్ నిశ్చల్ వంటి ప్రముఖులు జనసేన తీర్థం పుచ్చుకున్నారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పవన్ కల్యాణ్ వీరికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు, ముఖ్యంగా ఉప ముఖ్యమంత్రిగా పవన్ కల్యాణ్ పరిపాలనలో చూపుతున్న నిబద్ధత, చేపడుతున్న సంస్కరణలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు ఈ సందర్భంగా నేతలు తెలిపారు. వీరితో పాటు ఏలూరు డీసీసీబీ మాజీ ఛైర్మన్ పీవీఎల్ఎన్ నరసింహరాజు, కందుకూరు, సర్వేపల్లి, కనిగిరి నియోజకవర్గాల వైసీపీ పరిశీలకుడు మన్నెమాల సుకుమార్ రెడ్డి, కాంగ్రెస్ నాయకురాలు అయితాబత్తుల సుభాషిణి కూడా జనసేనలో చేరారు. తునికి చెందిన పోలినాటి శేషగిరిరావు, తణుకు నుంచి దిరిశాల కృష్ణ శ్రీనివాస్, శ్రీకాళహస్తికి చెందిన సత్రవాడ ప్రవీణ్, మిద్దెల హరి, ముమ్మిడివరం మాజీ ఏఎంసీ ఛైర్మన్ కుడిపూడి శివన్నారాయణ, నరసరావుపేటకు చెందిన ఏలూరి ప్రసాద్ తదితరులు పవన్ కల్యాణ్ చేతుల మీదుగా పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా కొత్తగా చేరిన నాయకులను ఉద్దేశించి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. అందరినీ కలుపుకొని, సమష్టిగా పనిచేస్తూ పార్టీ ఉన్నతికి కృషి చేయాలని వారికి దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జనసేనలో చేరికలు ఊపందుకోవడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.



## 162 మంది లబ్ధిదారులకు పీఎంఏవై గృహాల మంజూరు పత్రాలు



**డోన్ : నంది పత్రిక సెప్టెంబర్ 25** పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద డోన్ పట్టణానికి చెందిన 162 మంది అర్హులైన లబ్ధిదారులకు గృహాల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి పంపిణీ చేశారు. డోన్‌లోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. గృహాలు మంజూరైన 162 కుటుంబాలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఇళ్ల నిర్మాణాన్ని నాణ్యతతో, వేగంగా పూర్తి చేసుకునేలా అధికారులు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని, అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు కొనసాగుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ నరేష్ రెడ్డి, కొత్రికే ఫణిరాజ్, హరికిషన్, రాఘవేంద్ర గౌడ్,లక్కసాగరం లక్ష్మి రెడ్డి మరియు అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో పరిశుభ్రతపై అవగాహన.



**బేతంచెర్ల సెప్టెంబర్ 25 ( నంది పత్రిక ).** స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా బేతంచెర్ల మండలం ఆర్.ఎస్. రంగాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ ఎంపీడీవో బి. మల్లికార్జున ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు,ఉపాధ్యాయులకు పారిశుద్ధ్యం,వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఇంటి పరిసరాలతో పాటు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం,తడి-పొడి చెత్తను వేరు చేసి, సక్రమంగా నిర్వహించడం, చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా జాగ్రత్తలు తీసుకోవడం వంటి అంశాలను వివరించారు. ప్రతి ఇంటిలో బిన్‌బ్యాగ్ విధానాన్ని తప్పనిసరిగా ఏర్పాటు చేసుకుని, దాని వినియోగాన్ని ఆచరణలోకి తీసుకురావాలని సూచించారు. ఇంటి వద్ద ఉత్పత్తయ్యే చెత్తను సక్రమంగా వేరు చేసి, పారిశుధ్య సిబ్బందికి అందించడం ద్వారా గ్రామాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు, ప్రతి కుటుంబం సహకరించాలని కోరారు.పరిశుభ్రత అనేది ఒక్కరోజు కార్యక్రమంగా కాకుండా, నిరంతర ప్రక్రియగా కొనసాగాలని, ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన గ్రామాన్ని నిర్మించ గలమని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శాంతిరాం కళాశాలలో ఘనంగా రక్తదాన శిబిరం



**నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 25 . (నంది పత్రిక ):** శాంతిరాం ఇంజినీరింగ్ కళాశాల (అటానమస్), నంద్యాలలో ఎన్ఎస్ఎస్ దినోత్సవం సందర్భంగా ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో 24 సెప్టెంబర్ 2026న రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు.సామాజిక సేవా భావనను పెంపొందించడంతో పాటు అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి సహాయపడాలనే ఉద్దేశంతో ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు మరియు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. వి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, రక్తదానం ఒక మహత్తరమైన సామాజిక సేవ అని, ప్రతి ఆరోగ్యవంతమైన వ్యక్తి రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడేందుకు సహకరించవచ్చని తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జి. రామచంద్రుడు మాట్లాడుతూ, ఎన్ఎస్ఎస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ రక్తదాన శిబిరానికి విద్యార్థులు, అధ్యాపకులు మరియు సిబ్బంది అందించిన సహకారం అభినందనీయమని తెలిపారు. యువతలో సేవాభావం, సామాజిక బాధ్యత మరియు మానవతా విలువలను పెంపొందించడమే ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా "రక్తదానం చేయండి ప్రాణాలను కాపాడండి" అనే సందేశాన్ని సమాజానికి అందించారు. రక్తదానం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగులు, ప్రమాద బాధితులు మరియు ఇతర అవసరమైన వారికి విలువైన సహాయం అందించవచ్చని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు తెలుసుకుంటూ.. అభివృద్ధి పనులను వివరిస్తూ.. తారక రామ్ నగర్, సుజాతమ్మ నగర్‌లో మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ పర్యటన



**డోన్ : డోన్ నంది పత్రిక సెప్టెంబర్ :25** పట్టణంలోని తారక రామ్ నగర్, సుజాతమ్మ నగర్ ప్రాంతాల్లో డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ఈరోజు పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక ప్రజలతో మమేకమై, వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులు, మంజూరైన పనుల పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.వార్డుకు నూతనంగా మంజూరైన సి.సి. రోడ్ల నిర్మాణ పనులు, అమృత్ 2.0 పథకం ద్వారా తాగునీటి వసతుల మెరుగుదల, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి వంటి పనుల గురించి కోట్ల సుజాతమ్మ ప్రజలకు వివరించారు. ఆయా పనులు పూర్తయితే స్థానిక ప్రజలకు రాకపోకలు, తాగునీటి సరఫరా, పారిశుధ్య పరంగా మరింత సౌకర్యం కలుగుతుందని తెలిపారు.ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఆమె పేర్కొన్నారు. రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ వంటి ప్రాథమిక సదుపాయాల విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనులను వేగవంతం చేయాలని సూచించారు.అనంతరం వార్డు ప్రజలతో నేరుగా మాట్లాడిన కోట్ల సుజాతమ్మ, వారి సమస్యలు, అవసరాలు, స్థానికంగా ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సరఫరా, రోడ్ల పరిస్థితి, డ్రైనేజీ సమస్యలు, పారిశుధ్య నిర్వహణ తదితర అంశాలపై ప్రజలు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని కోట్ల సుజాతమ్మ హామీ ఇచ్చారు. అభివృద్ధి పనుల అమలులో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, పనులు నిర్ణీత సమయంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.ఈ పర్యటనలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



## శ్రీశైలం దేవస్థానానికి బంగారు హారం సమర్పణ



**శ్రీశైలం సెప్టెంబర్ 25 (నంది పత్రిక)** ( 25.09..2026) శ్రీ పి. సంతోష్‌కుమార్, హైదరాబాదు వారు 28 లక్ష్మీకాసులతో కూడిన బంగారు హారాన్ని దేవస్థానమునకు సమర్పించారు. ఈ హారం బరువు 19 గ్రాములు.ఈ బంగారు హారాన్ని దాత కార్యాలయములో కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు వారికి అందజేశారు. అనంతరం వీరికి తగు రశీదును అందజేసి వేదాశీర్వచనముతో పాటు శ్రీస్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలు, ప్రసాదాలను అందజేయబడ్డాయి.

## రూ.2.66 కోట్లతో గుమ్మకొండకర్లకుంట రహదారి అభివృద్ధికి శ్రీకారం

**డోన్ : నంది పత్రిక సెప్టెంబర్ 25** డోన్ మండలం గుమ్మకొండ గ్రామంలో రూ.2.66 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న గుమ్మకొండకర్లకుంట రహదారి అభివృద్ధి పనులకు శుక్రవారం ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి భూమిపూజ చేసి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రహదారి అభివృద్ధి పూర్తయితే గుమ్మకొండ, కర్లకుంట గ్రామాల ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో దశరథ రామిరెడ్డి, లక్కసాగరం లక్ష్మిరెడ్డి, శేషఫణిగౌడ్, బీజేపీ నాయకులు, రూరల్ ఎస్ఐ మమత, పోలీసు సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, అధికారులు, కార్యకర్తలు, గుమ్మకొండ గ్రామస్తులు పాల్గొన్నారు.



## వర్షపునీటితో కె.సి. కెనాల్ క్రింది 13 చెరువుల్ని పూర్తిగా నింపాల్సిందే.

### కొండపేట చెరువును కూడా నింపాల్సిందే.

### వెలుగోడు నీటితో ఎస్సార్ 1, 2 లతోపాటు బ్రహ్మసాగర్ ను నింపాలి:రెడ్యం డిమాండ్.



**కడప నంది పత్రిక ప్రతినిధి సెప్టెంబర్ 25** (ఖాజీపేట:) వైఎస్సార్ కడప జిల్లాలోని 13 చెరువులను వర్షపు నీటితో పూర్తిగా నింపాలని.. అలాగే ఒక్క చుక్క నీరు చేరని కొండపేట చెరువును సైతశీ నింపాలని వైయస్సార్ సిపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకట సుబ్బారెడ్డి డిమాండ్ చేశారు. ఖాజీపేట మండలం, దుంపలగట్టు లోని ఆయన స్వగృహంలో శుక్రవారం రెడ్యం విలేకరులతో మాట్లాడుతూ పైతట్టు ప్రాంతంలో కురిసిన వర్షాలతో రాజోలు ఆనకట్ట వద్ద కుందూ నదిలో శుక్రవారం ఉదయానికి 5,100 క్యూసెక్కుల నీరు ఉందన్నారు. వైయస్సార్ జిల్లాలోని చాపాడు మండలం ఉన్న పల్లవోలు,నాగులపల్లె, మదూరు,ఖాజీపేట మండలంలోని పుల్లూరు, రావులపల్లె,దుంపలగట్టు, చెముళ్ళపల్లె,ప్రొద్దుటూరు మండలం లోని నాగాయపల్లె, చెన్నం రాజుపల్లె, చెన్నూరు మండలంలోని కొండపేట, రాచిన్నాయ పల్లె, కడప మున్సిపాలిటి పరిధి లోని పాత కడప,బచ్చుశీపల్లె చెరువులను వర్షపు నీటితో తక్షణం నింపాలని లేకుంటె త్రాగు నీటికి కూడా తీవ్ర ఇబ్బందులు తప్పవని ఆయన హెచ్చరించారు. చెరువు లతో పాటు కుంటలు, కె.సి. కెనాల్ కు సంబందం లేని చెరువులను సైతం నింపాలన్నారు. శ్రీశైలంలో 856 అడుగులు,94 టి.ఎం. సీ ల నీరు ఉందని ఇన్ఫ్లో లేదని, ఔట్ ఫ్లో 7 వేల క్యూసెక్కులుగా ఉందన్నారు. వర్షపునీరు రాజులు వద్ద 5,100 క్యూసెక్కుల నీరు ఉన్నందున అన్ని కాలువలకు పూర్తి స్థాయిలో నీరు పెట్టి చెరువులను,కుంటలను నింపాలన్నారు తాను ఎప్పటికప్పుడు కె.సి కెనాల్ ఇంజనీర్ల దృష్టికి తెస్తున్నానన్నారు.వర్షపునీరు తగ్గక ముందే ప్రత్యేక శ్రద్ధ తీసికొని చెరువులను నింపి, బోర్ల లో నీరు పెరిగే విదంగా త్రాగునీటి ఇబ్బందులు తీరే విదంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగే కె.సి.కెనాల్ క్రింద ఉన్న పైర్ల ను కాపాడేందుకు శ్రీ శైలం లోని నీటిని పోతిరెడ్డిపాడు ద్వారా విడుదల చేయాలని... వెలుగోడు లో ఉన్న నీటితో వీలైనంత మేర తక్షణం నీటిని విడుదల చేసి ఎస్సార్ - 1,2 తోపాటు బ్రహ్మం సాగర్ ను నింపాలని రెడ్యం డిమాండ్ చేశారు.

## ఉన్నవ, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యంకు ఘన నివాళి



**ఖాజీపేట:** ఖాజీపేట బస్టాండులో సూక్ష్మ నిర్మాణాల కళాకారుడు, కవి షేక్ హాజీ గౌస్ ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత ఉన్నవ లక్ష్మీనారాయణ, ప్రముఖ గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు.ఉన్నవ లక్ష్మీనారాయణ 68వ వర్ధంతి సందర్భంగా, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం 6వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమాజం, సాహిత్యం, సినీ సంగీత రంగాలకు వారు అందించిన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో రచయిత షేక్ ఇంతియాజుద్దీన్, ఈ. మొహమ్మద్ హుస్సేన్, మహబూబ్ బాషా, బొమ్మలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యపై మంత్రి ఎన్.ఎండి. ఫరూక్ తక్షణ స్పందన

### 13వ వార్డులో రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభం




**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 25 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణ పరిధిలోని 13వ వార్డు, భీమాస్ హోటల్ సమీపంలో ఉన్న నేషనల్ జూనియర్ కాలేజ్ రోడ్డు సమస్యపై రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తక్షణమే స్పందించి పరిష్కార చర్యలు చేపట్టారు. సదరు రోడ్డు పూర్తిగా పాడైపోవడంతో పాటు, వర్షం పడిన ప్రతిసారీ రోడ్డుపై భారీగా నీరు నిలిచిపోయి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానిక ప్రజలు మంత్రి ఫరూక్ దృష్టికి తీసుకువెళ్లారు. కాలేజీ విద్యార్థులు, స్థానికులు రాకపోకలకు పడుతున్న ఇబ్బందులను అర్థం చేసుకున్న మంత్రి ఫరూక్ , సమస్యపై సంబంధిత అధికారులతో మాట్లాడి యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మంత్రి ఫరూక్ ఆదేశాలతో సంబంధిత అధికారులు తక్షణమే రంగంలోకి దిగారు. 13వ వార్డు భీమాస్ హోటల్ ఎదురుగా ఉన్న రోడ్డుపై వర్షపు నీరు నిలవకుండా, గుంతలను పూడ్చేందుకు అవసరమైన 'వెట్‌మిక్స్' మెటీరియల్‌తో ప్యాచ్ వర్క్ (రోడ్డు మరమ్మతు) పనులను వేగవంతంగా చేపట్టారు. సమస్యను తమ దృష్టికి తీసుకువచ్చిన వెంటనే స్పందించి రోడ్డు పనులు ప్రారంభించినందుకు గాను 13వ వార్డు ప్రజలు, విద్యార్థులు మంత్రి ఎన్ఎండి ఫరూక్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు .




# దేశద్రోహి ప్రధాని మోడీ రాజీనామా చేయాలి

### 13 కోట్ల ఓట్లను తొలగించిన జ్ఞానేష్ 'సర్' కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ డిమాండ్

భారతదేశానికి తీవ్రమైన తల వంపులు తీసుకువచ్చి, దేశ ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేస్తూ ఓట్లను దొంగిలించి తద్వారా దొంగ ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన భారతీయ జనతా పార్టీ ఆ పార్టీ కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వ సారధి ప్రధాని నరేంద్ర మోడీ దేశద్రోహానికి పాల్పడినందున వెంటనే ప్రధాని పదవికి రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ డిమాండ్ చేశారు. కడపలోని తన కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ఎన్నికల సంఘం చీఫ్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ గుప్తా, హోం మంత్రి అమిత్ షా సంయుక్తంగా కలిసి ఓట్ల దొంగతనం చేశారని ధ్వజమెత్తారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పేరుతో దేశంలోని 30 రాష్ట్రాలలో సుమారుగా 13 కోట్ల ఓటర్లను తొలగించారన్నారు. ఈ ఓట్ల దొంగతనం సర్ పేరుతో పది నెలల పాటు నిజమైన ఓటర్లను తొలగించి వారి ఓటు హక్కును కాజేసిన చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ను దేశద్రోహం కేసు కింద అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా సూత్రధారులుగా ఓట్ల దొంగతనం తద్వారా దొంగ ఓట్ల ఫలితాలను తారుమారు చేసి దొంగ ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా లను కూడా వెంటనే అరెస్టు చేసి దేశద్రోహం కింద కేసులు నమోదు చేయాలని కోరారు. ఇటీవల ఒక ఆంగ్ల దినపత్రిక ద్వారా ముగ్గురు కమిషనర్లు ఉన్న కేంద్ర ఎన్నికల సంఘంలో సుఖ్ బీర్ సింగ్ సింధు, వివేక్ జోషిల అభ్యంతరాలను కూడా పరిగణలోకి తీసుకోకుండా జ్ఞానేశ్ కుమార్ దొంగ ఓట్లను సమీకరించి, వాటిని భారతీయ జనతా పార్టీ కి పోలైనట్లు సాంకేతిక ప్రక్రియ ద్వారా ఎన్నికల ఫలితాలను ధ్వంసం చేశాడన్నారు. ఈ విధంగా పది నెలల కాలంలో సుమారుగా ముగ్గురు కమిషనర్లు ఉన్న కేంద్ర ఎన్నికల సంఘంలో మిగిలిన ఇద్దరు కమిషనర్ల మెజారిటీ అభ్యంతరాలు, ఆవేదనను గణేష్ కుమార్ పట్టించుకోలేదని ఆరోపించారు. గోవా రాష్ట్రంలో సర్ లో తొలగించిన 97 మంది ఓటర్లు నిజమైన ఓటర్లుగా అక్కడి ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి గుర్తించి, వాటిని తిరిగి ఓటర్లు జాబితాలో నమోదు చేసేందుకు చేసిన ప్రయత్నాన్ని పూర్తిగా కేంద్ర ఎన్నికల సంఘం అడ్డుకుందన్నారు. దీనిపై దుమారం రేగడంతో ఇండియన్ ఎక్స్ ప్రెస్ జర్నలిస్టు రితిక చోప్రా పరిశోధించి ఎన్నికల కమిషన్ దొంగ ఓట్ల బాగోతాన్ని బయటపెట్టారన్నారు. ఇదివరకే లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్ని ఆధారాలతో కేంద్ర ఎన్నికల సంఘం ద్వారా ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేస్తున్న దేశద్రోహం, ఓట్ల దొంగతనం, మోసం, దొంగ ప్రభుత్వాల ఏర్పాటు గురించి దేశ ప్రజలకు, ప్రపంచానికి తెలియజేశారన్నారు. కిందిస్థాయి ఎన్నికల అధికారులకు కూడా వీలు లేకుండా కేవలం బిజెపికి అనుకూలంగా ఓ ప్రత్యేక సాఫ్ట్ వేర్ తయారుచేసిన చీఫ్ ఎలక్షన్ కమిషన్ జ్ఞానేష్ కుమార్ గుప్తా ఓట్ల దొంగతనానికి పాల్పడ్డారని ఆరోపించారు. భారతీయ జనతా పార్టీ ఆర్ఎస్ఎస్ భావజాలంతో పూర్తిగా దేశాన్ని భ్రష్టు పట్టించి దేశ వ్యవస్థలను ధ్వంసం చేసిందన్నారు. ఎన్నికల వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేస్తూ ప్రజల ఓట్లను దొంగతనం చేసిన దేశద్రోహులుగా మోడీ, అమిత్ షా, జ్ఞానేష్ కుమార్ లను దేశద్రోహం కేసు కింద వెంటనే అరెస్టు చేసి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ భారీ స్థాయిలో ప్రజా ఆందోళన చేపడుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు మయాన రహమతుల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



## కానిస్టేబుల్ అర్హత సాధించిన బేతంచెర్ల దూదేకుల షమీల.



**బేతంచెర్ల సెప్టెంబర్ 25 ( నంది పత్రిక ).** బేతంచర్ల పట్టణానికి చెందిన దూదేకుల షమీల కానిస్టేబుల్ ఉద్యోగానికి అర్హత సాధించింది. ఒంగోలు పట్టణంలో తన 9 నెలల ట్రైనింగ్‌ను పూర్తి చేసుకుంది. ఉన్నత అధికారుల చేత ప్రశంస పత్రాలను అందుకున్నది.త్వరలోనే ఉద్యోగంలో చేరి, సేవలు అందిస్తానని షమీల తెలిపారు. బేతంచెర్ల పట్టణానికి చెందిన పలువురు షమీలకు శుభాకాంక్షలు తెలిపారు. చాలా గర్వంగా ఉందని తన సోదరుడు షేక్షావలి సంతోషం వ్యక్తం చేశారు.

# శ్రీశైలం దేవస్థానంలోఅక్టోబరు నెల దర్శనం మరియు ఆర్జితసేవలు టికెట్లు విడుదల

**శ్రీశైలం సెప్టెంబర్ 25(నంది పత్రిక)** అక్టోబరు నెలకు సంబంధించి శ్రీస్వామివారి స్పర్శదర్శనం, శీఘ్ర, అతిశీఘ్ర దర్శనాలు మరియు ఆర్జితసేవా టికెట్లు విడుదల ఏ.పి.టి.ఎస్ వారి వెబ్‌సైట్ షష్.ఎం.ఖజూ.స్త్రశీజ.ఱఅ ద్వారా కూడా టికెట్లు పొందే సదుపాయం . రాష్ట్ర ప్రభుత్వ మనమిత్ర వాట్సప్ ద్వారా టికెట్లు పొందే అవకాశం టికెట్ల లభ్యతను బట్టి ఒక గంట ముందువరకు కూడా ఆర్జితసేవా టికెట్లు పొందే ఏర్పాటు అక్టోబరు మాసానికి సంబంధించి శ్రీస్వామివారి స్పర్శదర్శనం, శీఘ్ర, అతిశీఘ్రదర్శనం మరియు ఆర్జితసేవాటికెట్లను ఈ రోజు (25.09.2026) విడుదల చేసినట్లు ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పోతుగుంట రమేష్ నాయుడు, కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు తెలిపారు భక్తులు సులభంగా ఆయా టికెట్లు పొందేందుకు వీలుగా 80శాతం టికెట్లను రాష్ట్ర ప్రభుత్వ మనమిత్ర వాట్సప్ ద్వారా పొందే అవకాశం కల్పించడం జరిగిందని వారు తెలిపారు. మిగిలిన 20 శాతం టికెట్లను ఏ.పి.టి.ఎస్ వారి వెబ్‌సైట్ ద్వారా పొందవచ్చునని అన్నారు. అలాగే పరోక్షసేవాటికెట్లను కేవలం మనమిత్ర వాట్సప్ ద్వారా మాత్రమే పొందవచ్చునని తెలిపారు. ఆయా సేవలను సులభతరంగా అందించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం మనమిత్ర వాట్సాప్ నెంబరును 9552300009 అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. శ్రీశైలదేవస్థానం నందలి శ్రీస్వామివారి స్పర్శదర్శనం, శీఘ్రదర్శనం, అతిశీఘ్రదర్శనం టికెట్లను పొందవచ్చునని తెలియజేశారు. అదేవిధంగా శ్రీస్వామివారి ఆర్జిత గర్భాలయఅభిషేకం, ఆర్జితసామూహిక అభిషేకం, కుంకుమార్చన, గణపతిహోమం, రుద్రహోమం, మహామృత్యుంజయ హోమం, చండీహోమం, కల్యాణోత్సవం, అన్నప్రాశన, అక్షరాభ్యాసం మొదలైన ఆయా 14 రకాల ఆర్జితసేవలకు సంబంధించిన సేవా టికెట్లను విడుదల చేయడం జరిగిందన్నారు. తదుపరి వారాంతపు రోజులు, సెలవురోజులు మరియు సోమవారం, ఇతర పర్వదినాలలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందన్నారు. ఈ రోజులలో ముందస్తు టికెట్లు దొరకని భక్తులు టికెట్ అందుబాటులో ఉండే మంగళ, బుధ, గురు, శుక్రవారాలలో ఆయా టికెట్లను పొందవచ్చునని వారు సూచించారు. ఆయా సేవాటికెట్లు పొందినవారు విధిగా మనమిత్ర లేదా ఆన్‌లైన్ ద్వారా పొందిన టికెట్ కాపీని ( హార్డుకాపీ) మరియు ఆధార్ కార్డు ఒరిజినల్ లేదా జిరాక్స్ కాపీని తప్పని సరిగా తెచ్చుకోవలసివుంటుందన్నారు.ఆయా సేవాటికెట్లను స్కానింగ్ జరిపి సంబంధిత టికెట్లను ఒరిజినల్ ఆధార్ గుర్తింపు కార్డుతో సరిచూసిన తదుపరే భక్తులను ఆయా ఆర్జిత సేవలకు అనుమతించడం జరుగుతుందని పేర్కొన్నారు. భక్తుల కోరిక మేరకు మరియు భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆయా ఆర్జితసేవల ప్రారంభ సమయానికంటే ఒక గంట ముందు వరకు కూడా అందుబాటును బట్టి భక్తులు మనమిత్ర మరియు ఆన్‌లైన్‌లో టికెట్లను పొందే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. భక్తుల సౌకర్యార్థం దేవస్థానం పలుచోట్ల మనమిత్ర వాట్సాప్ సహాయ కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. ఇక యథావిధిగా ప్రతీరోజు ఉదయం గం.4.30లనుంచి సర్వదర్శనం (ఉచిత దర్శనం)ఉంటుందన్నారు. కాగా దసరా మహోత్సవాల



సందర్భంగా అక్టోబరు 11 నుండి 20వ తేదీ వరకు శ్రీస్వామివారి స్పర్శదర్శనం రాత్రి వేళలో పూర్తిగా నిలుపుదల చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఈ దసరా ఉత్సవ రోజులలో శ్రీ అమ్మవారి ఆర్జిత కుంకుమార్చనలను కూడా ఉదయం వేళలలో మాత్రమే నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. దసరా రోజులలో సాయంకాలం మరియు రాత్రి వేళలలో ఆర్జిత కుంకుమార్చనలకు అవకాశం ఉందన్నారు. అదేవిధంగా దసరా మహోత్సవాల కారణంగా తేది : 11.10.2026 నుండి 20.10.2026 వరకు గణపతిహోమం, రుద్రహోమం, మృత్యుంజయహోమం, చండీహోమం, లక్ష కుంకుమార్చన, నవావరణ పూజ, సువర్ణపుష్పార్చన, ఉదయాస్తమానసేవ, ప్రదోషకాలసేవ, ప్రాత:కాలసేవలు నిలుపుదల చేయడం జరిగిందన్నారు. భక్తులకు ఉత్సవ రోజులలో ఈ మార్పును గమనించవలసిందిగా అధ్యక్షులు మరియు కార్యనిర్వహణాధికారి వారు తెలిపారు.

## కేంద్ర ప్రధాన ఎన్నికల అధికారి జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి.

**స్థానిక సంస్థల ఎన్నికల్లో మిత్రపక్షలతో కలిసి అన్నిచోట్ల పోటీ.**

**ధరల నియంత్రణలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఘోర వైఫల్యం.**

**డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.**



**25-09-2026, కడప.** కేంద్ర ప్రధాన ఎన్నికల అధికారి జ్ఞానేశ్ కుమార్ స్వతంత్రత, విశ్వసనీయత కోల్పోయారని,వెంటనే రాజీనామా చేయాలని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు.శుక్రవారం కడపలో జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో తులసి రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ఎన్నికలు ప్రాణవాయువు అని, ఆ ఎన్నికలు స్వేచ్ఛా వాతావరణం లో నిష్పక్షపాతంగా జరిగితే దానికి అర్థం ఉంటుందని లేకపోతే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుందని అన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రధాన ఎన్నికల అధికారి అయిన జ్ఞానేశ్ కుమార్ స్వతంత్ర కోల్పోయారని, కేంద్ర ప్రభుత్వం చేతిలో కీలుబొమ్మగా తయారయ్యారని,తద్వారా ఓటర్లలో విశ్వసనీయత కోల్పోయారని అన్నారు. ప్రధాన ఎన్నికల అధికారి, మిగతా ఇద్దరు కేంద్ర ఎన్నికల అధికారుల మధ్య ఏకాభిప్రాయం లేదని, ప్రధాన ఎన్నికల అధికారి నియంత ధోరణిలో వ్యవహరిస్తున్నారని అన్నారు. విశ్వసనీయత లోపించిన కారణంగా ఆయన వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని, ఆయన స్థానంలో కొత్త ప్రధాన ఎన్నికల అధికారిని నియమించాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు.ఎంపిక కమిటీలో కూడా కేంద్ర మంత్రి స్థానంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని నియమించాలని అన్నారు.కేంద్ర ప్రధాన ఎన్నికల అధికారి స్వచ్ఛందంగా రాజీనామా చేయకపోతే కేంద్ర ప్రభుత్వమే ఆయన చేత రాజీనామా చేయించాలని,అదీ కుదరకపోతే అభిశంషన తీర్మానం ద్వారా ఆయనను తొలగించాలని తులసి రెడ్డి అన్నారు.

**స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పోటీ చేస్తుంది.** త్వరలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో మిత్రపక్షాలతో కలిసి కాంగ్రెస్ పార్టీ వీలైనంత వరకు అన్నిచోట్ల పోటీ చేస్తుందని తులసి రెడ్డి అన్నారు. ఇటీవల జరిగిన కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తులసి రెడ్డి చెప్పారు.అటు వైకాపా ఇటు టిడిపి కూటమి రాష్ట్రానికి రాహుకేతువులుగా దాపురించాయని,దొందు దొందే అని తులసి రెడ్డి అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలు,ప్రతిపక్ష పార్టీగా వైకాపా పార్టీ వైఫల్యం, కాంగ్రెస్ ప్రభుత్వాలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, సామాజిక న్యాయం ప్రచార అస్త్రాలుగా ఉంటాయని తులసి రెడ్డి అన్నారు.ఎస్సీలకు 15%, ఎస్టీలకు ఆరు శాతం,బిసి లకు విద్యా ఉద్యోగాలలో 25 శాతం, స్థానిక సంస్థల్లో 34 శాతం,ముస్లింలకు నాలుగు శాతం, మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించి కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం చేసిందని తులసి రెడ్డి అన్నారు.

**నిత్యవసర ధరల నియంత్రణ విషయంలో ప్రభుత్వాల వైఫల్యం.** నిత్యావసర సరుకుల ధరల నియంత్రణలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయని తులసిరెడ్డి విరుచుకుపడ్డారు.బియ్యము,పప్పు దినుసులు, వంట నూనెలు, చక్కెర,మిర్చి,ఉల్లి, కాయగూరలు ఇలా అన్ని నిత్యవసర సరుకుల ధరలు సామాన్యునికి అందుబాటులో లేవన్నారు.అదేవిధంగా రైతులకు ఎరువుల ధరలు అందుబాటులో లేవని,వాహనదారులకు పెట్రోలు డీజిల్ ధరలు అందుబాటులో లేవని తులసి రెడ్డి అన్నారు. రాబోవు ఎన్నికల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

**మీడియా సమావేశంలో కడప అసెంబ్లీ** కోఆర్డినేటర్ బండి జకరయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ సత్తార్, డిసిసి ఉపాధ్యక్షులు సిరాజుద్దీన్, కదిరి ప్రసాద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సుధాకర్, మహిళ జిల్లా మాజీ అధ్యక్షురాలు శ్యామలమ్మ, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం మాజీ జిల్లా నాయకులు వెంకటరమణ, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ళ బాబు, ఐఎన్టీయూసీ (సమాఖ్య) జిల్లా అధ్యక్షులు ఆసిఫ్ అలీ ఖాన్, మహిళా నాయకురాలు నాగరత్న గౌడ్, తోపిరెడ్డి, అమర్నాథ్ రెడ్డి, రాజు, ఐచర్ రమణ పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యముగా పనిచేయాలి.. ఎమ్మెల్యే గిత్త జయసూర్య



**జూపాడు బంగ్లా, సెప్టెంబర్ :25 : (నంది పత్రిక)** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు గెలుపే లక్ష్యంగా పనిచేయాలి అని నందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్త జయ సూర్య పిలుపునిచ్చారు. మండల టిడిపి కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య నాయకులు,కార్యకర్తలు, సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామ ప్రతి వార్డు నుండి పార్టీ అభ్యర్థులు పోటీ చేయాలి. గ్రామస్థాయి నుండి బలంగా పనిచేయాలి. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లాలి అన్నారు. ప్రతి కార్యకర్త సైనికుల పనిచేసి ఎన్నికల్లో విజయం సాధించాలని అన్నారు. అదేవిధంగా పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర యాదవ్, తర్తూరు దేవస్థాన కమిటీ చైర్మన్ మందడి నారాయణరెడ్డి , జంగాల పెద్దన్న, తాటిపాడు మాజీ సర్పంచ్ శ్రీనివాస గౌడ్, లక్ష్మణ్ గౌడ్, నల్లబోతుల రాముడు, గిరీశ్వర్ రెడ్డి, దొడ్డు సుధాకర్, కే రవి కుమార్ యాదవ్, పి. లింగాపురం వేణుగోపాల్ రెడ్డి, బంతిపూల బాబు, తర్తూరు రమణారెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.



**సిరివెళ్ల (నంది పత్రిక)** సిరివెళ్ల మండల పరిధిలోని ఎర్రగుంట్ల డిగ్రీ కళాశాలలో దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకొని మేరా యువ భారత్ నంద్యాల జిల్లా ఆధ్వర్యంలో శుక్రవారం నాడు ఎర్రగుంట్లలోని గంగుల తిమ్మారెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాసరచన, డ్రాయింగ్, ప్రసంగం తదితర పోటీలు నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు కళాశాల ప్రిన్సిపల్ మరియు మేరా యువ భారత్ ప్రతినిధులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, మేరా యువ భారత్ ప్రతినిధులు విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆపన్న వృద్ధుడికి అండగా స్ఫూర్తి సేవా సమితి



**డోన్, సెప్టెంబర్ 25 (నంది పత్రిక):** ఆపన్న స్థితిలో ఉన్న ఓ వృద్ధుడికి స్ఫూర్తి సేవా సమితి సభ్యులు అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు. డోన్ రైల్వే స్టేషన్ పరిసరాల్లో ఆశ్రయం పొందుతూ జీవిస్తున్న ఓ వృద్ధుడి చేతికి తీవ్ర గాయం కావడంతో, సరైన వైద్యం అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. వృద్ధుడి పరిస్థితిని గమనించిన స్ఫూర్తి సేవా సమితి సభ్యులు వెంటనే స్పందించి అతడి వద్దకు చేరుకున్నారు. గాయానికి ప్రాథమిక సంరక్షణ అందించి, గాయాన్ని శుభ్రపరిచి అనంతరం ఆసుపత్రికి తరలించారు. వైద్యులతో మాట్లాడి అవసరమైన చికిత్స అందేలా సహకరించారు.అంతేకాకుండా వృద్ధుడికి కొత్త దుస్తులు, ఆహారం అందించి కొంత ఊరట కల్పించారు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడం సామాజిక బాధ్యతగా భావించి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న స్ఫూర్తి సేవా సమితి సభ్యులను స్థానికులు అభినందించారు. ఈ సేవా కార్యక్రమంలో స్ఫూర్తి మధు, భాస్కర్, శివయ్య, ఆటో చిన్న, అంబులెన్స్ గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## చీకటి గోపి మరణానికి కారణమైన పోలీసులపై కటిన చర్యలు తీసుకోవాలి



**శిరివెళ్ల( నంది పత్రిక )** పోలీసు వేధింపు వల్ల తాడికొండ నియోజకవర్గంలో చనిపోయిన చీకటి గోపి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మాల సంఘాల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి దస్తగిరి కోరారు శుక్రవారం నాడు సిరివెళ్ల పట్టణంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ చీకటి గోపి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రభుత్వ ఉద్యోగము 30 లక్షల రూపాయలు ఎక్స్గ్రేశా చెల్లించాలని కోరారు ఈ సందర్భంగా మాలల రాష్ట్ర కార్యదర్శి దస్తగిరి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై దాడులు హత్యాకాండలు అధికమయ్యాయి అని ఆరోపించారు రాష్ట్రంలో దళిత హోంమంత్రి ఉండి కూడా దళితులకు న్యాయం జరగలేదని వాపోయారు తాడికొండ నియోజకవర్గం లో ఒక దళితుడు చనిపోతే కనీసం ఒక్క శాసనసభ్యుడు కూడ కుటుంబాన్ని పరామర్శించకపోవడం దారుణమని ఖండించారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వైసిపి పుల్లయ్య మాల మహానాడు రాయలసీమ అధ్యక్షులు భీ.మద్దిలేటి మాల మహానాడు నంద్యాల మహిళా జిల్లా ఉపాధ్యక్షురాలు వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ సీడ్స్ వార్షిక సర్వసభ్య సమావేశాల్లో పాల్గొన్న చైర్మన్ సుబ్బారెడ్డి

**డోన్ : నంది పత్రిక సెప్టెంబర్ 25**విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన వాయిదాపడిన 48వ వార్షిక సర్వసభ్య సాధారణ సమావేశం, 49వ వార్షిక సర్వసభ్య సాధారణ సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థ కార్యకలాపాలు, విత్తనాల ఉత్పత్తి, పంపిణీ, రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులోకి తీసుకురావడం వంటి పలు అంశాలపై సమావేశంలో చర్చించారు. ముఖ్యంగా సీడ్స్ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, విత్తనోత్పత్తిలో ఎదురవుతున్న ఇబ్బందులు, రైతులకు అందుతున్న సేవలు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించినట్లు తెలిపారు. రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలను సకాలంలో అందించడంతో పాటు విత్తనోత్పత్తిలో రైతుల భాగస్వామ్యాన్ని మరింత పెంచే అంశాలపై సమావేశంలో చర్చించినట్లు పేర్కొన్నారు. విత్తన రంగంలో సంస్థ పాత్రను మరింత బలోపేతం చేయడం, రైతుల ప్రయోజనాలకు అనుగుణంగా కార్యక్రమాలను అమలు చేయాల్సిన అవసరాన్ని సమావేశంలో ప్రస్తావించారు.సీడ్స్ రైతుల నుంచి వచ్చిన సూచనలు, సమస్యలను సంబంధిత అధికారులు పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని చైర్మన్ సూచించినట్లు తెలిపారు. విత్తనోత్పత్తి ప్రక్రియలో నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ రైతులకు అవసరమైన సహకారం అందించాల్సిన బాధ్యత సంస్థపై ఉందని పేర్కొన్నారు. సమావేశంలో ఏపీ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్లు జగదీశ్వరి, కమఠం కాటమయ్యతో పాటు సంబంధిత అధికారులు, సీడ్స్ రైతులు పాల్గొన్నారు. సంస్థ భవిష్యత్ కార్యకలాపాలు, రైతులకు అందించాల్సిన సేవలు, విత్తనోత్పత్తి అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చలు కొనసాగాయి.




## ఈర్నపాడు నీటి కుంటలలో గంబుషియా చేపలు విడుదల



**బండి ఆత్మకూరు నంది పత్రిక సెప్టెంబర్ 25:** నీటి కుంటలు నిల్వ ఉన్న ప్రాంతాలలో వైద్య సిబ్బంది గంబుషియా చేపలను వదిలారు. శుక్రవారం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఈర్నపాడు గ్రామంలోని నీటి కుంటలలో దోమ లార్వాలను నివారించేందు కుగాను ఈ చర్యలు చేపట్టారు. మలేరియా చికెన్ గున్యా డెంగ్యూ వంటి వ్యాధులు దోమల ద్వారా వచ్చే ప్రమాదకరమైన వ్యాధులను కీర్తించడానికి ఆరోగ్య శాఖ నీటి వనరులు ఉన్న ప్రాంతాలలో ఈ చేపలను వదిలే దిశగా చర్యలు చేపట్టారు. పూర్తిగా పెరిగిన గంపుషియా చేప రోజు 100 నుండి 200 వరకు దోమల లార్వాను తింటుందని ఈ చేపలు విభిన్న వాతావరణ పరిస్థితులను నీటి కాలుష్యాన్ని తట్టుకొని జీవిస్తాయి. ఆక్సిజన్ ను పీల్చుకునేందుకు దోమ లార్వా బయటికి వస్తుందని ఆ సమయంలో కంపోజిట్ చేప లార్వాను తినేస్తుంది వ్యాధుల నిర్మూలనకు ఉపయోగకరమైన కంపోసియా చేపలను నీటి కుంటలలో వదిలారు. ఈ కార్యక్రమంలో మలేరియా సభ్యులు ఆఫీసర్ వెంకటేశ్వర్ రెడ్డి ,ఎంపీహెచ్వో వెంకటరమణ ,డి మౌలాలి, ఎంపీహెచ్ఏ మోహన్ నాయక్ ,ఈర్నపాడు ఎం ఎల్ హెచ్ పి నాగవేణి, ఏఎన్ఎం దేవి, ఆశాలు శేషమ్మ ,సుశీల మౌలాలమ్మలు పాల్గొన్నారు

## జూపాడుబంగ్లా మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి.. వైసీపీ నాయకులు,



**జూపాడు బంగ్లా, సెప్టెంబర్ :25: (నంది పత్రిక)**జూపాడు బంగ్లా మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలోని ఫంక్షన్ హాల్ లో నంద్యాల జిల్లా కలెక్టర్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించడం జరిగింది. జూపాడు బంగ్లా మండలాన్ని కరువు మండలం గా ప్రకటించాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం వైసిపి నాయకులు రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు వై.వి రమణ, పోతలపాడు గోపాల్ రెడ్డి, కే కృష్ణారెడ్డి, అందజేశారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ ఐదు నెలలుగా వర్షాలు పడనందున వ్యవసాయం పూర్తిగా సంక్షోభంలో పడిందని పేర్కొన్నారు. జూపాడుబంగ్లా మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని వర్షాలు పడకపోవడంతో రైతులు వేసిన పంటలు కూడా ఎండిపోయి తీవ్ర నష్టానికి గురయ్యారని రైతులు అప్పుల పాలై దిక్కు తొచని స్థితిలో ఉన్నారని అధికారులు స్పందించి ఎకరానికి 50,000 రూపాయలు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఎంవి రమణ కృష్ణారెడ్డి తిరుమలేశ్ రెడ్డి, పోతులపాడు గోపాల్ రెడ్డి, నరసింహులు,మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా.

**సామూహిక వందే మాతరం గీతాలాపన కార్యక్రమం.**



**బేతంచెర్ల సెప్టెంబర్ 25 ( నందిపత్రిక ).** బేతంచెర్ల పట్టణం లో శ్రీ సరస్వతి శిశు మందిరం ఉన్నత పాఠశాల,బేతంచెర్ల ఉన్నత పాఠశాలల యందు వందేమాతరం 150 సంవత్సరాల కార్యక్రమమును పాఠశాల అధ్యక్షులు మారుతి కృష్ణన్ మరియు కార్యదర్శి మద్దిలేటి స్వామి ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా బేతంచెర్ల మండల తహసీల్దార్ నాగమణి డిప్యూటీ తహసీల్దార్ రామ్మోహన్ రావు బేతంచెర్ల మండల విద్యాధికారి సోమశేఖర్,పాఠశాల ఉపాధ్యక్షులు మధుమోహన్ రెడ్డి కోశాధికారి మాణిక్యం శెట్టి లక్ష్మీనారాయణ ఎ.సురేష్ బాబు, ఎ.కిషోర్ కుమార్,ప్రతాప్ కుమార్,సభ్యులు జి. నాగరాజు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రాజేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఇతర పాఠశాలల గ్రేస్ స్కూల్,నుంచి 300 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మొత్తం పెద్దలు 25 మంది.పోషకులు 30 మంది. ఇతర పాఠశాల ఆచార్యులు 20 మంది తో పాటు గ్రేస్ స్కూల్ హనుమాన్ నగర్ స్కూల్, ప్రభుత్వ పాఠశాల మొదలగు విద్యార్థులందరూ,శ్రీ సరస్వతి విద్యా మందిర్ ఆవరణలోపాల్గొనడం జరిగింది.



## గణనాథుని ఆశీస్సులు అందరిపై ఉండాలి

### చిన్న కంజర్ల కౌన్సిలర్ మల్లేపల్లి శ్రీనివాస్



**పఠాన్ చెరు, సెప్టెంబర్ 25** పఠాన్ చెరు మండలం చిన్న కంజర్ల గ్రామంలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్, చిన్న కంజర్ల గ్రామంలో కొలువుదీరిన గణనాథుడికి ఇంద్రేశం మున్సిపాలిటీ, చిన్న కంజర్ల 1వ వార్డు కౌన్సిలర్ మల్లెపల్లి శ్రీనివాస్, వారి కుటుంబ సభ్యులు, లావణ్య, అనన్య శ్రీ, అక్షిత్ సాయి, ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణనాథుడు ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని విఘ్నేశ్వరుని వేడుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మల్లేపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు విఘ్నేశ్వరుని ఆశీస్సులతో సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు అందరూ ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం విగ్నేశ్వరుని లడ్డు వేలం పాటలో గణనాథులు లడ్డు కూడా దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్, కమిటీ సభ్యులు, భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చౌడేశ్వరి మాతకు ఘనంగా బోనాలు



**వెలుగోడు, సెప్టెంబరు 25 (నంది పత్రిక):**వెలుగోడు మండల కేంద్రంలో కొలువై ఉన్న గ్రామ దేవత శ్రీ చౌడేశ్వరి మాత అమ్మవారికి శుక్రవారం భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో బోనాలను సమర్పించారు. శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని మహిళా భక్తులు ద్వారకా నగర్ నుంచి అలంకరించిన బోనాలతో, డోలు వాయిద్యాలు, నృత్యాల నడుమ ఘనంగా ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారికి బోనాలు నైవేద్యంగా సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ.. గ్రామం సుభిక్షంగా ఉండాలని, ప్రజలు, పంటలు, పశువులు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రతి ఏటా ఈ బోనాల జాతర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బండి ఆత్మకూరు మండలంలో ప్లాట్ల వెరిఫికేషన్

**బండి ఆత్మకూరు నంది పత్రిక సెప్టెంబర్ 25:** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఆరు గ్రామాలలో తహసిల్దార్ పద్మావతమ్మ శుక్రవారం పర్యటించారు. పరమటూరు ఈర్నపాడు గాలి చెన్నయ్యపాలెం, నారాయణపురం సంత జూటూరు, గ్రామాలలో గతంలో ఇళ్ల స్థలాలకు మంజూరు చేసిన ప్లాట్ లకు సంబంధించి తాసిల్దార్ తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నాగరాజు, మండల సర్వే నాగప్రసాద్ తో పాటు గ్రామ రెవెన్యూ అధికారులు సర్వేలు పాల్గొన్నారు.



## కేజీబీవీ విద్యార్థిని మృతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేయాలి

### - భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ




**కొత్తపల్లి - నంది పత్రిక :** మండలకేంద్రంలోని కేజీబీవీలో విద్యార్థిని భవ్య మృతి ఘటనపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని ఎస్ ఎఫ్ ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.ఆర్.నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు కే.దినేష్ కుమార్ డిమాండ్ చేశారు. విద్యార్థిని మృతిపై ఎలాంటి అనుమానాలకు తావులేకుండా సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని కోరారు. గతంలో ఇదే కేజీబీవీలో విద్యార్థినులు ఆత్మహత్యలకు ప్రయత్నించిన ఘటనలు జరిగినప్పటికీ, విద్యార్థినుల భద్రతకు సంబంధించి విద్యాశాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే విద్యార్థిని భవ్య మృతి చెందిందని ఆరోపించారు. విద్యార్థిని భవ్య పోస్టుమార్టం రిపోర్టులో ఎలాంటి ప్రలోభాలకు, ఒత్తిళ్లకు గురికాకుండా వాస్తవాలను నమోదు చేయాలని, పోస్టుమార్టం ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. విద్యార్థిని కుటుంబానికి ప్రభుత్వం రూ. 25 లక్షల ఆర్థిక సహాయం అందించాలని కోరారు. కేజీబీవీల్లో విద్యార్థినుల భద్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో,ఆత్మకూరు మండల కార్యదర్శి సాయికుమార్, తరుణ్ లు పాల్గొన్నారు.

## దోమల నివారణకై గంబూజియా చేపలు.



**బేతంచెర్ల సెప్టెంబర్ 25 ( నందిపత్రిక ).** దోమల నివారణకై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ నంద్యాల వారి ఆదేశాల మేరకు మరియు,జిల్లా మలేరియా అధికారి సూచనల మేరకు, పెద్ద నీటి కుంటలలో మలేరియా శాఖ వారు గంబూజియా చేపలు వదిలారు. బేతంచెర్ల మండలం బుగ్గాని పల్లె నందు గల బావిలో,ముద్దవరం నందు గల పెద్ద నీటికుంట నందు,హెచ్. కొట్టాల లోని సచివాలయం దగ్గర ఉన్న పెద్ద నీటికుంట నందు, బేతంచర్ల లోని బైటిపేట బావి నందు శుక్రవారం నాడు నీటి లోని లార్వా దోమ పిల్లల నివారణకు గంభుజియా చేపలు వదిలారు. ఈ కార్య క్రమంలో బేతంచర్ల మలేరియా యూనిట్ అధికారి బి.సుబ్బరాజ, బేతంచర్ల మండల డిప్యూటీ ఎంపిడిఓ మల్లికార్జున, పంచాయితీ సెక్రటరీ శివ నాగయ్య, శివన్న, ఆరోగ్య సహాయకులు రామాంజ నేయులు,ప్రభాకర్, విజయ కుమార్ ,ఎంఎల్హెచ్పి జయసుధ,ఎఎన్ఎం సావిత్రి, రేష్మ బేగం,ఆశా కార్యకర్త సులోచన,పుష్ప,సుజాత,శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు





**బండి ఆత్మకూరు నంది పత్రిక సెప్టెంబర్ 25:** పిల్లలలో నులిపురుగుల నివారణకు ప్రభుత్వాలు చర్యలు చేపడుతూ ఉన్నాయి. ప్రతి ఏటా సెప్టెంబర్ నెలలో ప్రపంచ నులిపురుగుల నివారణ దినోత్సవం నిర్వహిస్తున్నారు. ప్రధానంగా ఒకటి నుండి 19 సంవత్సరముల లోపు వయసు కలిగిన పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేస్తూ ఉన్నారు. ఈ నులిపురుగుల కారణంగా పిల్లలు తిన్న ఆహారాన్ని పురుగులు తినేస్తాయి. దీనితో రక్తహీనత, బరువు తగ్గడం, పొట్ట పెద్దగా అవ్వడం, రోజు కడుపు నొప్పి, వాంతులు ,తీవ్రమైన విరేచనాలు, మలబద్ధకం లాంటి సమస్యలకు దారి తీస్తాయి. జీర్ణ సమస్యలు, బలహీనత, అలసట, అనీమియా, మలద్వారం వద్ద దురద లాంటి లక్షణాలు కనిపిస్తాయి. వీటిని నివారించేందుకుగాను, పిల్లలలో రక్తహీనతను తగ్గించేందుకు శారీరక మానసిక ఉల్లాసాన్ని పెంపొందించేందుకుగాను పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేస్తున్నారు. నులిపురుగుల దినోత్సవం సందర్భంగా బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్యం పరిధిలో ఉన్న బండి ఆత్మకూరు పార్నపల్లి ఏ కోడూరు బి కోడూరు ఎర్రగుంట్ల సబ్ సెంటర్ లతోపాటు అంగన్వాడీ కేంద్రాలు ఉన్నత పాఠశాలలు జూనియర్ ప్రభుత్వ కళాశాల తో పాటు కస్తూరిబా ఆదర్శ పాఠశాలల్లో 5,296 మంది ఒకటి నుండి 19 సంవత్సరముల వయసు కలిగిన పిల్లలు ఉన్నట్లుగా గుర్తించారు. వీరిలో 5,137 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. కస్తూరిబా పాఠశాలలో వైద్యాధికారి సవిత, బికోడూరు ఉన్నత పాఠశాలలో వైద్యాధికారి భావనా రెడ్డి పాల్గొని పిల్లలకు మాత్రలను పంపిణీ చేశారు.నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పెద్దదేవరాపురం భోజనం సంత జూటూరు పరమటూరు లింగాపురం ,గాలి చెన్నయ్యపాలెం, ఈర్ణపాడు కడమల కాల్వ, సింగవరం సబ్ సెంటర్ల పరిధిలో 4,500 మంది పిల్లలు ఉన్నట్లు గుర్తించారు. 4,356 మంది పిల్లలకు ఆల్బెండజోలు మాత్రలను పంపించేశారు. ఆరోగ్యం కేంద్రం పరిధిలో ఉన్న నెమళ్లకుంట , నారపురెడ్డి కుంట చెంచుగూడెం లను వైద్య సిబ్బంది సందర్శించి గిరిజన పిల్లలకు ఆల్బెండజోలు మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు దినేష్ బాబు, హేమంతా సమీరా, ఎంపీహెచ్ఈఓ వెంకటరమణ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలతో పాటు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రథమ నంది దేవస్థానం బ్రిడ్జి పునరుద్ధరణ పనులకు మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆదేశం

### కూలిన బ్రిడ్జికి యుద్ధప్రాతిపదికన మరమ్మతులు;

### నూతన బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు ఆమోదం

### ఉత్తర మాడవీధిలో టీటీడీ ఆలయ నిర్మాణానికి స్థల పరిశీలన



**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 25 ( నంది పత్రిక )** నంద్యాలలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ ప్రథమ నంది దేవస్థానం వద్ద కూలిపోయిన బ్రిడ్జి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి. ఫరూక్ స్పష్టం చేశారు. గత వారంలో కురిసిన వర్షాల ప్రభావంతో ప్రథమ నంది దేవస్థానం వద్ద ఉన్న వంతెన (బ్రిడ్జి) ఒకవైపు కూలిపోవడంతో భక్తులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యను దేవస్థానం చైర్మన్ చలం బాబు మంత్రి ఫరూక్ దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై వెంటనే స్పందించిన మంత్రి, గతంలోనే అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో బ్రిడ్జి ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ క్రమంలో కూలిపోయిన వంతెనకు తక్షణమే అవసరమైన మరమ్మతు పనులను చేపట్టడంతో పాటు, రాబోయే రోజుల్లో భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా నూతన బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలకు నిధులు మంజూరు చేయించడం జరిగిందని మంత్రి ఫరూక్ తెలిపారు. అలాగే ప్రథమ నంది దేవస్థానం ఉత్తరం వైపు ఉన్న మాడవీధి ప్రాంగణంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్వర్యంలో నిర్మించతలపెట్టిన శ్రీవారి ఆలయ స్థలాన్ని కూడా మంత్రి ఫరూక్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఆలయ అభివృద్ధికి, భక్తుల సౌకర్యార్థం అన్ని విధాలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ చలం బాబు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ప్రియాంక, ఆర్డీవో విశ్వనాథ్, మున్సిపల్ కమిషనర్ శేషన్న, ఎమ్మార్వో శ్రీనివాసులు, నంద్యాల టిడిపి మండల కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి, చంద్రారెడ్డి, పబ్బతి వేణు, తాటికొండ బుగ్గ రాముడు , మహేష్ మరియు సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## విద్యార్థినులకు శక్తి యాప్ రక్షణ కల్పిస్తుంది.

### ఆపద సమయాల్లో అండగా ఉంటుంది.



**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 25 ( నంది పత్రిక )** విద్యార్థినులకు శక్తి యాప్ రక్షణ కల్పిస్తుందని,ఆపదసమయం లో అండగా ఉంటుందని నంద్యాల జిల్లా మహిళా పోలీస్ స్టేషన్ సీఐ జయరాం పేర్కొన్నారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థినులకు శక్తి యాప్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఏపీ సమగ్ర శిక్ష నందు అక్కడ ఇంటర్మీడియట్ చదువుతున్న బాలికలకు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసినటువంటి శక్తియాకులపై మరియు ఫైబర్ నేరాలపై ఇప్పుడు కొత్తగా సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నటువంటి 80 జనరేషన్ ఫోటోల గురించి ఆ ఫోటోలు అప్లోడ్ చేయడం వల్ల మీ యొక్క గోప్యత సమాచారాన్ని కొంతమంది సైబర్ నేరగాళ్ల చేతుల్లో పడితే మీ ఫోటోలను మార్ఫింగ్ చేసి మీకు బ్లాక్ మెయిల్ ద్వారా బెదిరించుకొని మీ నుంచి డబ్బులు వసూలు చేయడం గానీ లేదా మీ యొక్క పరువు ప్రతిష్ట లకు సంబంధించిన ఏదైనా నేరాలు జరగవచ్చు అన్నారు. ఎటువంటి సమాచారం లేకుండా మీకు గిఫ్ట్ వచ్చినాయి పార్సిల్స్ వచ్చినాయి అన్నప్పుడు మీరు ఓటీపీ నెంబర్లు చెప్పకపోవడం మంచిది అన్నారు. ఒంటరిగా బయటికి వెళ్లినప్పుడు శక్తి యాప్ లో మీ ఫోన్ లో డౌన్లోడ్ చేసుకోవడం మీ యొక్క పరిసరాలలో అనుమానాస్పద వ్యక్తులు తిరుగుతున్నారు అని తెలిసినప్పుడు ప్రిన్సిపల్ కు కానీ అధ్యాపకులకు గాని అధ్యాపకులకు లేదా కుటుంబ సభ్యులకు సమాచారం తెలియజేయాలి అన్నారు. ఆపద సమయంలో 112 ఫోన్ నెంబర్లను ఉపయోగించుకోవాలి సైబర్ నేరాలు జరిగినప్పుడు 1930 ఫోన్ నెంబర్లను ఉపయోగించుకోవాలి ఏదైనా పరీక్షలు రాసేటప్పుడు దూరప్రాంతాలకు వెళ్ళినప్పుడు వన్ స్టాప్ సెంటర్ సహాయం కోరి అక్కడ వసతి తీసుకోగలరు అని పేర్కొన్నారు.

## పోషణతో ఆరోగ్యం... మంచి భవిష్యత్తు ఉంది... ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీల..

**చాగలమర్రి సెప్టెంబర్ 25 నంది పత్రిక** మాతృ సంరక్షణ, శిశు అభివృద్ధి, మహిళా సాధికారత సాధించేందుకు పోషణ ఎంతో అవసరం అని పోషణతో భవిష్యత్తులో మంచి ఆరోగ్యం కలిగి ఉంటారని ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీల అన్నారు. శుక్రవారం 9వ అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 7 వరకు ప్రతి కేంద్రంలో మూడు రోజులపాటు నిర్వహించాలన్నారు. భారత ప్రధాని ప్రారంభించిన సేవా సంకల్ప అభియాన్ ద్వారా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. టీకాలు బాల్య వివాహాల నివారణ, పోషన్ పక్వాడ, తల్లిదండ్రుల సమావేశాలు, ఆరోగ్య సమస్యలు, మానవ అక్రమ రవాణా నివారణ, పిల్లలు మానసిక ఒత్తిడికి గురికాకుండా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రీ స్కూల్ కార్యకలాపాలు, మిషన్ వాత్సల్య, పీఎంఈవై, మాతృత్వ సేవలు, పోశన్ ట్రాకర్ తదితరములు అంగన్వాడి టీచరు అవగాహన కల్పిస్తారని సూపర్వైజర్ తెలిపారు.



## క్రీడాకారులు చదువుతోపాటు క్రీడల్లో ముందుండాలి: ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి



**నంది పత్రిక ఆత్మకూరు..** శ్రీశైలం నియోజకవర్గ క్రీడా కారులకు అన్ని విధాలుగా సహకరిస్తానని శ్రీశైలం ఎమ్మెల్యే .బుడ్డా రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఈనెల 28 వ తేదీ గోవా పట్టణంలో జరిగే జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు క్రీడా కిట్లు పంపిణీ చేశారు. ఆత్మకూరు పట్టణంలోని ఎన్టీఆర్ కేవీకే స్టేడియం లో శిక్షణ తీసుకొని జాతీయస్థాయి లో పాల్గొనే క్రీడాకారులను అభినందించారు. గోవా లో కబడ్డీ క్రీడలో పాల్గొని మంచి ప్రతిభ చూపించి నియోజకవర్గానికి మంచి పేరు తేవాలని తెలిపారు స్టేడియం లో క్రీడాకారులకు తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. స్టేడియం లో క్రీడాకారులకు శిక్షకులచే మెలకువలు నేర్పి మంచి ఫలితాలు సాధించేలా చేస్తున్నా స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా ను అభినందించారు. క్రీడాకారులకు జిల్లాస్తాయి నుంచి అంతర్జాతీయ స్తాయి లో పాల్గొనేలా అందరూ కష్టపడాలని సూచించారు. చదువుతో పాటు క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనాలన్నారు. ప్రతి ఒక్కరు చదువుతో పాటు క్రీడల్లో రాణించి దేశానికి మంచి పేరు తేవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం క్రీడాకారుల టీ షర్ట్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు కెవికె స్టేడియం ఇన్చార్జ్ జునీత్ భాషా, ఆత్మకూర్ వాలీబాల్ అసోసియేషన్ సెక్రెటరీ రైల్వే కృష్ణ, ఖోఖో శిక్షకులు మహబూబ్,కబడ్డీ శిక్షకులు సతీష్, స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు

## ఎస్టీ కాలనీ విద్యుత్ మస్యలు పరిష్కరించేదేప్పుడు....

### విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం తో ఎస్టి కాలనీ లో అంధకారం....



**పోరుమామిళ్ల, సెప్టెంబర్ 25 (నంది పత్రిక):**పోరుమామిళ్ల మండలం రంగసముద్రం పంచాయతీ ఎస్టీ కాలనీలో విద్యుత్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. రెండు వారాల క్రితం చెట్ల కొమ్మలు విద్యుత్ తీగలపై పడటంతో రెండు స్తంభాలు విరిగిపోయినా, అధికారులు నామమాత్రపు పనులతో సరిపెట్టి మిగిలిన పనులను వదిలేశారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొన్నేళ్లుగా టౌన్ కరెంటు సరఫరా లేక ఇబ్బందులు పడుతున్నారని విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి గురప్పాగారిపల్లి గ్రామానికి చెందిన పోరుమామిళ్ల ప్రసన్న కు ఎస్టి కాలనీకి వెళ్లి వారి సమస్యను తెలుసుకొని విద్యుత్ అధికారులతో చర్చించి సమస్య పరిష్కరించాలని తెలియచేసారు వెనువెంటనే ప్రసన్నకుమార్ (అయ్యప్ప )కాలనీని వెల్లి ఎస్టి కాలనీ ప్రజలు విద్యుత్ సమస్యలతో పడుతున్న ఇబ్బందులను తెలుసుకుని వారి సమస్యలను పరిష్కరించేలా అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలియజేశారు.

## రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ ఛాంపియన్లకు మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఘన సన్మానం

### సీనియర్ మెన్స్ విభాగంలో స్వర్ణ పతకం సాధించిన నంద్యాల జిల్లా జట్టు

### క్రీడల్లో రాణించి జిల్లాకు మరింత గుర్తింపు తేవాలని మంత్రి ఫరూక్ ఆకాంక్ష



**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 25 ( నంది పత్రిక )** రాష్ట్ర స్థాయి సీనియర్ బేస్‌బాల్ (పురుషుల) పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుని, బంగారు పతకాన్ని సాధించిన నంద్యాల జిల్లా జట్టు సభ్యులను నంద్యాల మంత్రి క్యాంప్ కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా విజేతలైన క్రీడాకారులను మంత్రి ఫరూక్ శాలువా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల యువత క్రీడల్లో రాణించి రాష్ట్ర స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించడం జిల్లాకే గర్వకారణమని అన్నారు. క్రీడాకారులు నిరంతర సాధనతో జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ వారికి తన ఆశీస్సులు అందజేశారు. క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్ఏపీఈ అధ్యక్షులు నిమ్మకాయల సుధాకర్, జిల్లా బేస్‌బాల్ గౌరవ సలహాదారు చలం బాబు , జిల్లాల బేస్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శులు సుబ్బయ్య, రమణయ్య, నంద్యాల జిల్లా వైస్ ప్రెసిడెంట్ నరేష్ నాయుడు, మాజీ కౌన్సిలర్ కండే శ్యామ్ సుందర్ లాల్ తో పాటు ఇతర నాయకులు, క్రీడా ప్రముఖులు పాల్గొన్నారు.

## వందేమాతరం గీతానికి 150 ఏళ్ళు

### వందేమాతరం స్ఫూర్తిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి

### పట్టణ సీఐ నాగరాజారావు



**ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 25, నంది పత్రిక** ఆళ్లగడ్డ పట్టణంలోని శ్రీ భారతి విద్యా మందిరంలో శుక్రవారం వందే మాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నమామి భారతం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణ సిఐ నాగరాజరావు ముఖ్యఅతిథిగా పాల్గొని పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందేమాతరం స్ఫూర్తిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం పాఠశాల గౌరవాధ్యక్షులు ప్రముఖ పారిశ్రామికవేత్త టిఎంసి వేణుగోపాల్ మాట్లాడుతూ విద్యా భారతి అఖిల భారతీయ విద్యాసంస్థాన్ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా అన్ని శిశు మందిరాలలో శుక్రవారం పండుగ వాతావరణం నెలకొందని ఆయన తెలిపారు. అనంతరం విద్యార్థులు సామూహిక వందేమాతరం గానాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి గుండా శివకుమార్, సమితి కార్యదర్శి న్యాయవాది మురళీధర్ సభ్యులు గంగాధర్, కోశాధికారి వజ్రాలు, ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.



## ఆల్బెండజోల్ మాత్రలతో రక్తహీనత నివారణ.. డాక్టర్ శారద బాయి



**జూపాడుబంగ్లా: సెప్టెంబర్ :25: (నంది పత్రిక)** ఆల్బెండ జోల్ మాత్రలు మింగడం ద్వారా విద్యార్థులు శారీరకంగా, మానసికముగా, ఎదుగుతారని, రక్తహీనత నుంచి నివారణ పొందవచ్చు అని జిల్లా వైద్య ఆరోగ్యధికారి డాక్టర్ శారద భాయి పిలుపునిచ్చారు. జాతీయ నులి పురుగుల నిర్మూల దినోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జాతీయ నూలి పురుగుల నివారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ శారద భాయి ఆల్బెండ జోల్ మాత్రలను నమిలి మింగించారు. ఈ సందర్భంగా జాయింట్ డైరెక్టర్ డాక్టర్ దేవసాగర్ మాట్లాడుతూ జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం ప్రతి ఆరు నెలలకు ఒకసారి నిర్వహిస్తున్నామన్నారు. 1-19 సంవత్సరాల వయసు ఉన్న పిల్లలందరికీ అంగన్వాడీ ,ప్రాథమిక, ఉన్నత పాఠశాల లో ఈ మాత్రలు మింగటం ద్వారా పిల్లలు మానసికముగా శారీరకంగా ఎదుగుతారని, అన్ని రంగాల్లో ముందుండి లక్ష్యాలను చేరుకుంటారన్నారు. ఈ మాత్రలతో రక్తహీనత, నివారించవచ్చని, పోషకాల గ్రాహ్యతను మెరుగుపరుస్తుంది న్నారు. నులి పురుగులు సోకిన, పిల్లలు కిషోర్ బాలలు అనేక ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని, రక్తహీనత, ఆకలి మందగించడం, నిరసముగా ఉండటం, ఆందోళనకరముగా ఉండటం, తరచూ కడుపునొప్పి, వాంతులు, విరోచనాలు, అవుతుండటం, బరువు తగ్గడం లక్షణాలు కలిగి ఉంటాయన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ నులి పురుగుల నివారించేందుకు ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, చేతులు శుభ్రంగా సబ్బుతో కడుక్కోవాలని సూచించారు. మాత్రలను మింగటంతో పిల్లల చదువుపట్ల ఏకాగ్రత చదువుకునే సామర్థ్యం అభివృద్ధి చెందుతుందిన్నారు. పోష ఆహార లోపాలను నివారించవచ్చని తెలిపారు. ప్రస్తుతం అందుబాటులోని పిల్లలకు వెయ్యడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డి సి హెచ్ డాక్టర్ శైలజ, స్టేట్ కన్సలెంట్ ప్రోగ్రాం మానిటర్ ఆఫీసర్ రమేష్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కాంతారావు, వైద్యాధికారులు డాక్టర్ గంగాధర్, డాక్టర్ సాబా, శిశు సంక్షేమ శాఖ అధికారి లీలావతి, సిహెచ్ఓ గుర్రప్ప, వహాబ్, ఆరోగ్య పర్యవేక్షకులు రాముడు, విజయ లక్ష్మమ్మ, ప్రిన్సిపాల్ యశోద, అనూష, శ్రీలత, ఉపాధ్యాయులు ఆరోగ్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాశినాయనలో వైఎస్సార్‌సీపీలోకి భారీ చేరికలు.. టీడీపీని వీడి 50 కుటుంబాల చేరిక



**శ్రీ అవధూత కాశినాయన : సెప్టెంబర్ 25 (నంది పత్రిక)** బద్వేల్ నియోజకవర్గం కాశీనాయన మండలం వరికుంట్ల పంచాయతీలోని నాయనపల్లె గ్రామానికి చెందిన పారిశ్రామికవేత్త ఆర్. చంద్రయాదవ్‌తో పాటు సుమారు 50 కుటుంబాలు తెలుగుదేశం పార్టీని వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ జెడ్పిటిసి దేవసాని సత్యనారాయణ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు హనుమంతు రెడ్డి, వెంకట్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ, నియోజకవర్గ యువ నాయకుడు, రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి నూతనంగా పార్టీలో చేరిన వారికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన ఆర్. చంద్రయాదవ్ మాట్లాడుతూ కాశీనాయన మండల ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి ఆధ్వర్యంలో పనిచేస్తూ, యువ నాయకుడు దేవసాని ఆదిత్య రెడ్డి సారథ్యంలో ముందుకు సాగాలని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు. తనకు ఎలాంటి పదవులపై ఆశ లేదని, ప్రజలకు మంచి చేయాలనే సంకల్పంతోనే గోవిందరెడ్డి నాయకత్వాన్ని చూసి పార్టీలో చేరినట్లు తెలిపారు. గోవిందరెడ్డి ఇచ్చే సూచనలు, సలహాల మేరకు పార్టీ కోసం, ప్రజల కోసం నిరంతరం పనిచేస్తానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ, దేవసాని ఆదిత్య రెడ్డి నూతనంగా పార్టీలో చేరిన కుటుంబాలకు ధైర్యం చెబుతూ పార్టీ కుటుంబంలోకి సాదరంగా స్వాగతం పలికారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు, నూతనంగా పార్టీలో చేరిన కుటుంబాలు అందరూ కలిసికట్టుగా పనిచేసి కాశీనాయన మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను మరోసారి ఎగురవేసేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. బద్వేల్ నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసి, మన బద్వేల్ నియోజకవర్గం పేరు రాష్ట్రంలోనే ప్రతి ఒక్కరికీ తెలిసేలా సమష్టి కృషితో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మరియు జిల్లా అనుబంధ విభాగాల నాయకులు పంగా గురువిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, పోరుమామిళ్ల మండల్ అబ్జర్వర్ ఓబుల్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి, మండల నాయకులు జయరాం రెడ్డి, చిన్న శంకరయ్య, కృష్ణారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, లక్ష్మిరెడ్డి, నరసింహారెడ్డి, దుగ్గిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, తిరుపతిరెడ్డి, చెంచు ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ కీటక జనిత వ్యాధుల పై అవగాహన కలిగి ఉండాలి

### టి. నరసింహా రెడ్డి సబ్ - యూనిట్, ఆఫీసర్



**బి. కోడూరు, సెప్టెంబర్ 25 (నంది పత్రిక):** వైయస్సార్ కడప జిల్లా బి. కోడూరు మండలం, కాసానగరం, కస్తూరిబా గాంధీ విశ్వావిద్యాలయం లో విద్యార్థులు కు దోమ కాటు వలన వచ్చే జ్వరాలపై పూర్తిగా అవగాహన కల్పించడం జరిగింది, కసానగరం లో జరిగే ఫ్రైడే డ్రైడే కార్యక్రమం లో పాల్గొని ఇంటింటి లార్వా మరియూ ఫీవర్ సర్వే చేయడం జరిగింది,ప్రజలు ప్రతి శుక్రవారం డ్రై డే పాటిస్తే దోమలు ఉత్పత్తి కాకుండా నివారించవచ్చు అని, మలేరియా, డెంగ్యూ, చికున్ గునియా, ఫైలేరియా, మెదడువాపు, మొదలగు దోమద్వారా వచ్చు జ్వరాలు నివారించవచ్చు అని సబ్ యూనిట్ అధికారి, టి. నరసింహా రెదడ్డి, ప్రజలకు తెలియచేసారు, ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, కళాశాల సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు,.

## జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన



**బద్వేల్, సెప్టెంబర్ 25 (నంది పత్రిక ):** బద్వేల్ మండలం, మున్సిపాలిటీ పరిధిలోని పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో జాతీయ నులిపురుగుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ విద్యా నికేతన్ స్కూల్‌తో పాటు బద్వేల్ మండలం ఎత్తిరాజుపల్లి గ్రామంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జి. రాజేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రెండు పర్యాయాలు విద్యార్థినీ, విద్యార్థులకు నులిపురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రను వేయించడం జరుగుతుందని తెలిపారు. దీనివల్ల శరీరంలో రక్తహీనతను నివారించడంతో పాటు కడుపునొప్పి వంటి సమస్యలు రాకుండా ఉంటాయని, ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాలను శ్రద్ధగా గ్రహించి చదువుపై దృష్టి సారించేందుకు ఉపయోగపడుతుందని వివరించారు. భోజనం ముందు, భోజనం తర్వాత, బహిరంగ ప్రదేశాలకు వెళ్లిన అనంతరం చేతులను శుభ్రంగా కడుక్కోవడం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని, ప్రతి శుక్రవారం డ్రైడే-ఫ్రైడేగా పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్నారు. అనంతరం ఎత్తిరాజుపల్లి గ్రామంలో సంచార చికిత్స కార్యక్రమం కింద సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా షుగర్, బీపీ, సంక్రమణ, అసంక్రమణ వ్యాధులపై పరీక్షలు నిర్వహించారు. రాష్ట్రీయ బాల ఆరోగ్య కార్యక్రమం సమీక్షతో పాటు లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ సమావేశాన్ని నిర్వహించి వైద్య సిబ్బందికి తగిన సలహాలు, సూచనలు అందించారు. కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. వెంగయ్య పాల్గొని గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత, చేతుల శుభ్రతపై విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. జాతీయ నులిపురుగుల దినోత్సవం ప్రాముఖ్యతను ఆరోగ్య విద్య ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ విద్యానికేతన్ కరస్పాండెంట్ విజిత, హెల్త్ సూపర్‌వైజర్ కె. సులోచి, హెల్త్ అసిస్టెంట్ వి. జనార్దన్ రావు, ఆరోగ్య కార్యకర్తలు వాణిశ్రీ, భానుమతి, కృష్ణవేణి, మహాలక్ష్మమ్మ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ హర్షిత, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యలపై బద్వేలు ఎమ్మెల్యేకు ఏబీవీపీ వినతిపత్రం



**బద్వేల్, సెప్టెంబర్ 25 (నంది పత్రిక ):** రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న స్కాలర్‌షిప్,ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ)బద్వేలు శాఖ ఆధ్వర్యంలో బద్వేలు ఎమ్మెల్యే దాసరి సుధా ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ కడప విభాగ్ కన్వీనర్ అభిలాష్ మాట్లాడుతూ...రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న సుమారు రూ. 6,800 కోట్ల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. బకాయిలు సకాలంలో విడుదల కాకపోవడంతో విద్యార్థులు,వారి తల్లిదండ్రులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అదేవిధంగా పీజీ విద్యార్థులకు సంబంధించిన జీఓ నెం.77పై ప్రభుత్వం పునఃపరిశీలించి జీఓ నెం.77 ను రద్దు చేయాలని అభిలాష్ కోరారు. ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల విషయంలో విద్యార్థులపై ఒత్తిడి లేకుండా అధికారులు పర్యవేక్షించాలని,విద్యార్థుల సమస్యలను ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఆయన కోరారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే చొరవ తీసుకుని ప్రభుత్వం దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ తరఫున విజ్ఞప్తి చేసినట్లు అభిలాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ బద్వేలు బాగ్ కన్వీనర్ చంద్ర,ప్రశాంత్, సాయి, చందు పాల్గొన్నారు.

# జెడ్పీ ప్రత్యేకాధికారిగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



### జెడ్పీ పాలకవర్గం పదవీకాలం ముగియడంతో

### ప్రారంభమైన ప్రత్యేకాధికారుల పాలన

### అన్ని మండలాలకు ప్రత్యేక అధికారుల నియామకం

**కడప, బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 25 నంది పత్రిక:** వైఎస్ఆర్ కడప జిల్లా పరిషత్ పాలకవర్గం పదవీకాలం ఇటీవల ముగిసిన నేపథ్యంలో, జిల్లా పరిషత్ ప్రత్యేకాధికారిగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల మేరకు జిల్లా పరిషత్‌లకు ప్రత్యేకాధికారులను నియమించగా, కడప జెడ్పీ ప్రత్యేకాధికారిగా జిల్లా కలెక్టర్ బాధ్యతలు చేపట్టారు. జిల్లా పరిషత్ కార్యాలయానికి చేరుకున్న కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరికి జెడ్పీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సుబ్రహ్మణ్యం, అధికారులు, ఉద్యోగులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీఈఓ పుష్పగుచ్ఛం అందించి కలెక్టర్‌కు అభినందనలు తెలిపారు. అనంతరం జెడ్పీ ప్రత్యేకాధికారిగా బాధ్యతలు చేపట్టిన డా. శ్రీధర్ చెరుకూరి.. జిల్లా పరిషత్ కు సంబంధించి పలు అంశాలపై జెడ్పి సీఈఓ తో చర్చించారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలను ప్రణాళిక ప్రకారం చేపట్టాలని, ప్రతి ఒక్కరూ ఎన్నికల విధులను పారదర్శకంగా నిర్వహించేందుకు బాధ్యతగా పనిచేయాలని.. ఎన్నికల విధులకు కేటాయించిన సిబ్బందికి జిల్లా కలెక్టర్, జెడ్పి ప్రత్యేక అధికారి డా. శ్రీధర్ చెరుకూరి సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా జడ్పీ చైర్‌పర్సన్లు, వైస్ చైర్‌పర్సన్లు, ఎన్నికైన సభ్యుల పదవీకాలం సెప్టెంబర్ 24తో ముగియడంతో, సెప్టెంబర్ 25 నుంచి ప్రభుత్వం ఆయా జిల్లాల కలెక్టర్లను జడ్పీలకు ప్రత్యేకాధికారులుగా నియమించింది. కొత్త పాలకవర్గం ఏర్పడే వరకు జెడ్పీ పరిపాలన ప్రత్యేకాధికారి పర్యవేక్షణలో కొనసాగనుంది. అదే సమయంలో ఎంపీపీల పదవీకాలం కూడా ముగియడంతో వారి స్థానంలో అన్ని మండలాలకు ప్రత్యేక అధికారులను కూడా నియమించడం జరిగింది.





## కళ్యాణి డ్యాంను పరిశీలించిన కమిషనర్ ఎం.జయకృష్ణ

**తిరుపతి బ్యూరో చీఫ్ సెప్టెంబరు 25 నంది పత్రిక** తిరుపతి నగరానికి ప్రధాన తాగునీటి వనరు అయిన కళ్యాణి డ్యాంను శుక్రవారం నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ సిబ్బందితో కలిసి సందర్శించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల నేపథ్యంలో డ్యాంలో నీటి నిల్వలు, ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నగరానికి తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నీటి నాణ్యతను ఎప్పటికప్పుడు పరీక్షించాలని, పంపింగ్ వ్యవస్థను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. కమిషనర్ వెంట సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్యాంసుందర్, డి ఈ మధు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు
# పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవాలి





### బాలింతలకు, గర్భిణులకు పోషకాహారంపై అవగాహన కల్పించాలి
### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు సిటీ నందిపత్రిక** అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అంగన్వాడీ సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం కోడుమూరు మండలం ప్యాలకుర్తి గ్రామంలోని అంగన్వాడీ-1 కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేసి, పిల్లలతో ఆప్యాయంగా మాట్లాడి, పిల్లలకు సరైన ఆహారం అందుతోందా అని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల హాజరును ప్రతిరోజూ పర్యవేక్షించాలని, కేంద్రాల్లో పరిశుభ్రత, తాగునీరు, మరుగుదొడ్ల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ అంగన్‌వాడీ సిబ్బందిని ఆదేశించారు.. పిల్లలకు అవసరమైన మౌలిక వసతులు, బాత్‌రూమ్‌ను కలెక్టర్ పరిశీలిస్తూ పిల్లలు ఖచ్చితంగా బాత్‌రూమ్ ను ఉపయోగించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పోషకాహార స్టాల్ ను కలెక్టర్ పరిశీలిస్తూ గుడ్లు, పాలు, రాగిజావ, చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, ఖర్జూర, చిక్కి తదితర పోషకాహార పదార్థాల ప్రయోజనాలను తల్లులకు, గర్భిణులకు అర్థమయ్యేలా పోషకాహారంపై అవగాహన కల్పించాలని కలెక్టర్ అంగన్వాడీ సిబ్బందిని ఆదేశించారు. కలెక్టర్ పిల్లలతో ముచ్చటిస్తూ అంగన్వాడీ కేంద్రంలో మీరు ఏమి నేర్చుకున్నారు చెప్పండి అని అడగగా చిన్నారులు సంఖ్యలు, గణాంకాలను, ఏబీసీ లను చక్కగా గుర్తించి చెప్పడం పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేస్తూ, చిన్నారులను అభినందించారు.. చిన్నారులు సంఖ్యలు, గణాంకాలను, ఏబీసీ లను బాగా చెప్తున్నారని కలెక్టర్ స్వయంగా వారికి చాక్లెట్లను అందచేసి ఇదే విధంగా బాగా చదువుకోవాలన్నారు.. చదువుకోవడంతో పాటు పాలు, కోడిగుడ్లు కూడా తిన్నాలన్నారు.. ఇదే విధంగా పాఠాలు బాగా చెప్పాలని కలెక్టర్ అంగన్వాడీ టీచర్ ను ఆదేశించారు.అనంతరం కేంద్రంలోని స్టోర్‌రూమ్‌లో నిల్వ ఉంచిన పోషకాహారాన్ని కలెక్టర్ పరిశీలిస్తూ, పోషకాహార పదార్థాలను సక్రమంగా నిల్వ చేసి, పిల్లలు, గర్భిణులు, బాలింతలకు క్రమం తప్పకుండా అందేలా చూడాలని కలెక్టర్ అంగన్‌వాడీ సిబ్బందిని ఆదేశించారు.. టేక్ హోమ్ రేషన్ పంపిణీ, ఆన్‌లైన్‌లో నమోదు, హోమ్ విజిట్లు తదితర అంశాలను కలెక్టర్ ఆన్లైన్ లో పరిశీలించారు. లబ్ధిదారులందరికీ నిర్దేశిత సమయంలో టేక్ హోమ్ రేషన్ అందేలా చూడాలని, పంపిణీ అనంతరం సంబంధిత వివరాలను ఆన్‌లైన్‌లో సక్రమంగా నమోదు చేయాలని కలెక్టర్ అంగన్వాడీ సిబ్బందిని ఆదేశించారు. గర్భిణులు, బాలింతలు, 3 సంవత్సరాల లోపు చిన్నారుల ఇళ్లను అంగన్వాడీ సిబ్బంది క్రమం తప్పకుండా సందర్శించి వారి ఆరోగ్య పరిస్థితి, పోషకాహారం, అవసరమైన వైద్య సేవలపై అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా గర్భిణులు, ప్రసవం అనంతరం పోషకాహారం తీసుకోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ అంగన్వాడీ సిబ్బందిని ఆదేశించారు... కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి విజయ, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నుులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు



**సిరివెళ్ల (నంది పత్రిక)** పిల్లలలో నులిపురుగుల నివారణకు ప్రభుత్వాలు చర్యలు చేపడుతూ ఉన్నాయి. ప్రతి ఏటా సెప్టెంబర్ నెలలో ప్రపంచ నులిపురుగుల నివారణ దినోత్సవం నిర్వహిస్తున్నారు. ప్రధానంగా ఒకటి నుండి 19 సంవత్సరముల లోపు వయసు కలిగిన పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేస్తూ ఉన్నారు. ఈ నులిపురుగుల కారణంగా పిల్లలు తిన్న ఆహారాన్ని పురుగులు తినేస్తాయి. దీనితో రక్తహీనత, బరువు తగ్గడం, పొట్ట పెద్దగా అవ్వడం, రోజు కడుపు నొప్పి, వాంతులు ,తీవ్రమైన విదేచనాలు, మలబద్ధకం లాంటి సమస్యలకు దారి తీస్తాయి. జీర్ణ సమస్యలు, బలహీనత, అలసట, అనీమియా, మలద్వారం వద్ద దురద లాంటి లక్షణాలు కనిపిస్తాయి. వీటిని నివారించేందుకుగాను, పిల్లలలో రక్తహీనతను తగ్గించేందుకు శారీరక మానసిక ఉల్లాసాన్ని పెంపొందించేం దుకుగాను పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేస్తున్నారు. నులిపురుగుల దినోత్సవం సందర్భంగా సిరివెళ్ల మండల పరిధిలో సిరివెళ్ల, కోటపాడు సబ్ సెంటర్ లతోపాటు కోటపాడు పాఠశాలల్లోనీ పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. కోటపాడు గ్రామంలోని ఒకటవ మరియు రెండవ అంగన్వాడి సెంటర్ లో ఆశ వర్కర్లు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు కళావతి, సునంద ఆశా వర్కర్లు ఆదిలక్ష్మి, శాంత కుమారి పాల్గొన్నారు...

## వీఆర్ఏల సమస్యల పరిష్కరించాలని అర్థనగ్న ప్రదర్శన.



**రుద్రవరం ప్రతినిధి సెప్టెంబర్ 25 (నంది పత్రిక):** మండల కేంద్రమైన రుద్రవరం లోని తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో చేపట్టిన వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అర్థ నగ్న ప్రదర్శన నిర్వహించారు. శుక్రవారం 10వ రోజు తహశీల్దార్ కార్యాలయం దగ్గర సహాయ నిరాకరణ ఉద్యమ దీక్షలో పాల్గొన్న వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు హుస్సేన్ భాష మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ వీఆర్ఏ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు దీక్ష నిర్వహించడం జరుగుతోందన్నారు. సమ్మె దీక్ష చేపట్టి 10 రోజులు అవుతున్న ప్రభుత్వ నుండి ఎటువంటి పరిష్కారం కనిపించడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ ఇబ్బందులను గుర్తించి తమకు సంబంధించిన సమస్యలను డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో సమ్మె ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాల వీఆర్ఏలు పాల్గొన్నారు.

## నీట్ పీజీలో ప్రతిభ చాటిన వైద్య విద్యార్థులకు మంత్రి అభినందనలు



**బనగానపల్లె సెప్టెంబర్ 25నందిపత్రిక** నీట్ పీజీ ప్రవేశ పరీక్షలో జాతీయ స్థాయిలో మంచి ర్యాంకులు సాధించి నంద్యాల జిల్లాకు గుర్తింపు తీసుకువచ్చిన యువ వైద్య విద్యార్థులకు రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అభినందనలు తెలిపారు. కష్టపడి చదివి జాతీయ స్థాయిలో రాణించడం గర్వకారణమని మంత్రి పేర్కొన్నారు. ఆల్ ఇండియా ర్యాంకు సాధించిన సాయి అనిల, దావాగ్ని చరణ్ రాఘవ, క్రైపా కల్యాణ్ కుమార్ రెడ్డిలకు మంత్రి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. వైద్య విద్యలో ప్రతిభతో పాటు సమాజ సేవ పట్ల వారు కలిగి ఉన్న సంకల్పాలను మంత్రి ప్రశంసించారు. జిల్లాకు చెందిన యువ వైద్య విద్యార్థులు జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటడం జిల్లా ప్రజలందరికీ గర్వకారణమని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. వైద్యవిద్యలో సాధించిన ఈ విజయాలు మరెంతో మంది విద్యార్థులకు స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో వైద్య రంగంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ పేదలు, సామాన్య ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు. వారి భవిష్యత్ విద్యాభ్యాసం, వృత్తి జీవితంలో మరిన్ని విజయాలు సాధించాలని మంత్రి ఆకాంక్షించారు.

## హైదరాబాద్‌లో నకిలీ వైద్యుడి అరెస్ట్.. లైంగిక సమస్యలకు కూడా వైద్యం!

హైదరాబాద్ నగరంలోని గోల్కొండలో వైద్య విద్యార్హత లేకుండా క్లినిక్ నిర్వహిస్తూ, నకిలీ డాక్టర్‌గా చలామణి అవుతున్నట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఓ యువకుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఇంటర్మీడియట్ మాత్రమే చదివిన 23 ఏళ్ల అద్నాన్, తన కుటుంబ సభ్యులతో కలిసి అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. సులభంగా డబ్బు సంపాదించాలనే దురాశతో ఈ మోసానికి పాల్పడినట్లు పోలీసులు తమ కథనంలో వెల్లడించారు.పోలీసుల కథనం ప్రకారం.. గోల్కొండ ప్రాంతంలో అద్నాన్ అనే యువకుడు 'హిక్మా సెహత్ కేర్ సెంటర్' పేరుతో ఓ క్లినిక్‌ను నడుపుతున్నాడు. కేవలం ఇంటర్ (2018-2020) మాత్రమే పూర్తి చేసిన ఇతను, తన తల్లి సబా ఖాన్ (అలియాస్ మహమ్మది బేగం), సోదరుడు మహ్మద్ ఫైజాన్‌తో కలిసి తమను తాము వంశపారంపర్య హకీంలుగా (సాంప్రదాయ వైద్యులు) పరిచయం చేసుకున్నారు. లైంగిక సమస్యలు, శ్వాసకోశ ఇబ్బందులు, ఛాతీ నొప్పి, కిడ్నీ సంబంధిత నొప్పులు వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు వీరు చికిత్స అందిస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. రోగులకు ప్రిస్క్రిప్షన్లు ఇవ్వడమే కాకుండా, ఎలాంటి లేబుల్స్ లేని, కేవలం మార్కర్‌తో కోడ్‌లు రాసిన మందులను ఇస్తూ ప్రజల ప్రాణాలను ప్రమాదంలోకి నెడుతున్నారని పోలీసులు తెలిపారు. విచారణలో మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చాయి. అద్నాన్ 2023లో బీయూఎంఎస్ (యునాని) పూర్తి చేసిన డాక్టర్ మునార్వా బేగంతో పరిచయం పెంచుకున్నాడు. ఆమెకు నెలకు రూ.13,000 చెల్లిస్తామని ఒప్పందం కుదుర్చుకుని, ఆమె పేరు మీద క్లినిక్‌ను నడపడం ప్రారంభించాడు. డాక్టర్ మునార్వా బేగం అప్పుడప్పుడు మాత్రమే క్లినిక్‌కు వచ్చి వెళ్తుండగా, అద్నాన్, అతని కుటుంబ సభ్యులే పూర్తిస్థాయిలో రోగులకు చికిత్స చేసేవారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, 'సాచ్ న్యూస్' వంటి మాధ్యమాల్లో తమ క్లినిక్‌కు విపరీతంగా ప్రచారం చేసుకుంటూ అమాయకులను ఆకర్షించేవారని పోలీసులు వివరించారు.

## ఆళ్లగడ్డ లో దోమల నివారణకు గంభూషియా చేప పిల్లలు విడుదల



**ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 25 నంది పత్రిక** ఆళ్లగడ్డ పట్టణంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణకు అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా లోతట్టు ప్రాంతాలలో, స్థానిక కడప రోడ్డు లోని ఆళ్లగడ్డ పట్టణంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణకు అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా లోతట్టు ప్రాంతాలలో, స్థానిక కడప రోడ్డు లోని గని గుంతలలో శుక్రవారం 1000 కి పైగా గంబుషియా చేప పిల్లలను వదిలినట్లు మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ బాలస్వామి తెలిపారు. ఈ చేపలు దోమల లార్వాలను తినడం ద్వారా దోమల నియంత్రణకు దోహదం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నరసింహ, హెల్త్ ఆఫీసర్ వంగల దస్తగిరి రెడ్డి, మలేరియా సబ్ యూనిట్ అధికారి శివచంద్రారెడ్డి, శానిటరీ కార్యదర్శి కృష్ణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.గని గుంతలలో శుక్రవారం 1000 కి పైగా గంబుషియా చేప పిల్లలను వదిలినట్లు మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ బాలస్వామి తెలిపారు. ఈ చేపలు దోమల లార్వాలను తినడం ద్వారా దోమల నియంత్రణకు దోహదం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నరసింహ, హెల్త్ ఆఫీసర్ వంగల దస్తగిరి రెడ్డి, మలేరియా సబ్ యూనిట్ అధికారి శివచంద్రారెడ్డి, శానిటరీ కార్యదర్శి కృష్ణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గూడూరు పట్టణంలో ఘనంగా అంగన్వాడీల మహోత్సవం

### సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరిగెల మురళీకృష్ణ

**కర్నూలు సిటీ నందిపత్రిక** కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గం గూడూరు నగర పంచాయతీ పరిధిలో సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా అంగన్వాడీల మహోత్సవం కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ జాతీయ, రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమం బీజేపీ సీనియర్ నాయకులు దమాం సురేష్ అధ్యక్షతన, గూడూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు బోజుగు రామాంజనేయులు ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమానికి బీజేపీ అంగన్వాడీల జిల్లా కన్వీనర్, కోడుమూరు మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ పరిగెల మురళీకృష్ణ, వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మురళీ నాయుడు, కిసాన్ మోర్చా కర్నూలు జిల్లా అధ్యక్షులు శ్రీ కురువ బసవరాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా గూడూరు నగర పంచాయతీ పరిధిలోని పడాఖానా వీధి -11,కొండిగేరి -10 అంగన్వాడీ కేంద్రాలను నాయకులు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అందిస్తున్న పోషకాహారం సక్రమంగా అందుతున్నదా, నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నారా అనే అంశాలను అంగన్వాడీ సిబ్బంది, లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే కేంద్రాల్లో ఉన్న సమస్యలు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల అమలు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అందుతున్న పోషకాహారం, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సక్రమంగా అందేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ కొనసాగిస్తామని నాయకులు తెలిపారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు చేరేలా నిరంతరం పరిశీలన చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మల్లేష్ నాయుడు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గోరంట్ల, మైనారిటీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దేశ్ పాండే సద్దాం హుస్సేన్, గజేంద్ర, మల్లికార్జున, మండ్ల హరి, మధు, కురువ ఆనంద్, బోయ శివ, భూషణం, బలరాముడు, తెలుగు శివ, హుజెఫా, జి. మురళీ, శ్రీను, లింగరాజు, భరత్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.



## 12వ రోజు వరుణ పూజలు



**కొత్తపల్లి - నంది పత్రిక :** మండలంలోని సంగమేశ్వరంలోని ఎగువ పుష్కర ఘాట్ వద్ద ఉన్న ఉమామహేశ్వరాలయంలో శుక్రవారం ఆలయ పురోహితులు తెలకపల్లి రఘురామ శర్మ వరుణ పూజలు నిర్వహించారు. 12 రోజు వరుణ పూజలలో భాగంగా శ్రీ లక్ష్మీ సమేత ఆదిశేష అనంతపద్మనాభ స్వామి, ఆదిశేష శ్రీ గణపతి పార్వతీ పరమేశ్వర వారి పూజా క్రతవులను నిర్వహించారు. అదేవిదంగా అనంత పద్మనాభ చతుర్దశి విశేష పర్వదినం కావున దేవతా మూర్తులకు కుంకుమార్చన, పుష్పార్చన, జలాభిషేకం. మంగళహారతి వంటి విశేష పూజలు నిర్వహించారు.జలావాసం వీడుతున్న ప్రాచీన సంగమేశ్వరాలయం సప్తనదీ తీరంలో వెలసిన ప్రాచీన సంగమేశ్వరాలయం ఈ ఏడాది అలస్యంగా ఆగష్టు నెలలో కృష్ణాజలాలలో జలాదీ వాసం అయింది. అయితే మరళ 45 రోజులలోనే శ్రీశైలం జలాశయం నీటిమట్టం తగ్గుముఖం పట్టడంతో సంగమేశ్వరాలయం మరళ జలాధీవాసం వీడుతుంది. ప్రధాన ఆలయం గోపురం, చుట్టూ ఉన్న ఇతర ఆలయ గోపురాలు కృష్ణాజలాల నుంచి బయల్పడుతున్నాయి. దీంతో సంగమేశ్వరానికి భక్తులు, సందర్శకుల తాకిడి అధికమవుతుంది.



## సమిష్టి కృషితో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు విజయవంతం చేద్దాం..

### దసరా ప్రత్యేక పూజా రుసుము రూ.15 వేలకు పెంపు..
### రింగు పార్కు వద్ద రాతి నంది విగ్రహానికి రాతి మండపం నిర్మాణం..
### భక్తుల పట్ల మర్యాదగా నడుచుకోవాలి : చైర్మన్ నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి

**మహానంది, సెప్టెంబరు 25 (నంది పత్రిక):-** అందరి సమిష్టి కృషితో మహానంది క్షేత్రంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా, విజయవంతంగా నిర్వహిద్దామని దేవస్థానం చైర్మన్ నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మహానంది దేవస్థానం కార్యాలయంలో ఈవో ఎన్. శ్రీనివాస రెడ్డి అధ్యక్షతన రెండవ ధర్మకర్తల మండలి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, ఉత్సవాలకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల ముందస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. సిబ్బంది అంతా బాధ్యత, క్రమశిక్షణతో సేవలు అందించాలని సూచించారు. అనంతరం ఆలయ ప్రగతి, అభివృద్ధి పనులపై సుదీర్ఘంగా చర్చించారు.అనంతరం అధికారులు, సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ.. స్వామి, అమ్మవార్ల దర్శనార్థం సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల పట్ల అత్యంత మర్యాదగా ప్రవర్తించి, వారి మన్ననలు పొందాలని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ సమయపాలన పాటిస్తూ, విధులను సక్రమంగా నిర్వహించి దేవస్థానం అభివృద్ధికి సహకరించాలని కోరారు.ధర్మకర్తల మండలి సమావేశంలో దసరా శరన్నవరాత్రుల పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొనే దాతల రుసుమును రూ. 13,000 నుండి రూ. 15,000లకు పెంచుతూ ధర్మకర్తల మండలి ఆమోదం తెలిపిందన్నారు. ఆలయం ముందు భాగంలోని రింగు పార్కు వెంట ఉన్న రాతి నంది విగ్రహానికి దాతల సహకారంతో నూతనంగా రాతి మండపం నిర్మించాలని తీర్మానించినట్లు తెలిపారు. భక్తులందరూ తిలకించేందుకు వీలుగా సదరు రాతి మండప ప్రదేశంలోనే ప్రతి నెల ప్రదోషకాల పూజ (అభిషేకం) నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ సమావేశంలో ఆలయ ఏఈవో మధు,ఆలయ పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి, సుబ్బారెడ్డి,నీలకంఠ రాజు,టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగ మల్లయ్య మరియు ధర్మకర్త మండలి సభ్యులు పాల్గొన్నారు.



# కర్నూలులో అత్యాధునిక పరికరాలతో కూడిన మొబైల్ ఫోరెన్సిక్ ల్యాబోరేటరి వాహానాన్ని జెండా ఊపి ప్రారంభించిన... కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్






**కేసుల్లో కన్విక్షన్ రేటు(శిక్షల శాతం) పెంచేందుకు సాంకేతిక ఆధారాలు కీలకం.**
**శాస్త్రీయ ఆధారాల సేకరణతోనే ...**
**నేరస్తులకు కఠిన శిక్షలు.**
**కేసుల సత్వర దర్యాప్తును దోషుల నిర్ధారణకు శాస్త్రీయ ఆధారాలే కీలకం...**
**కర్నూలు ఎస్పీ.**
**ముఖ్యమైన నేర ప్రదేశాలకు నేరుగా చేరుకోనున్న మొబైల్ ఫోరెన్సిక్ వాహనం.**

**కర్నూలు సిటీ నందిపత్రిక** నేర పరిశోధనలో శాస్త్రీయ పద్ధతులను పటిష్టం చేస్తూ, నేర దర్యాప్తును మరింత పటిష్టం చేసేందుకు , నేరస్తులకు త్వరితగతిన శిక్షలు పడేలా చేసేందుకు అత్యాధునిక సాంకేతిక పరికరాలతో కూడిన మొబైల్ ఫోరెన్సిక్ ల్యాబోరేటరి వాహనాన్ని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ శుక్రవారం జెండా ఊపి ప్రారంభించారు.జిల్లా పోలీసు కార్యాలయంలోని పరేడ్ మైదానంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి వాహనాన్ని ప్రారంభించారు. అనంతరం కర్నూలు ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ కేవలం కేసులు నమోదు చేయడమే కాకుండా, నేరం చేసిన వారికి చట్టపరంగా కఠిన శిక్షలు పడే శాతాన్ని (కన్విక్షన్ రేట్ ) శాస్త్రీయ దర్యాప్తు ద్వారా గణనీయంగా పెంచాలని రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి పలు సమీక్షా సమావేశాల్లో స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారన్నారు. అందులో భాగంగానే జిల్లాకు కేటాయించిన ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనాన్ని నేర దర్యాప్తు విభాగాలకు ఎంతగానో ఉపయోగపడనుందున్నారు .ఈ వాహనంలో నేర స్థలాన్ని విశ్లేషించేందుకు వేలిముద్రలను కచ్చితత్వంతో సేకరించే పరికరాలు, కంటికి కనిపించని రక్తపు మరకలను సైతం సులువుగా గుర్తించే ప్రత్యేక టార్చ్‌లు, డీఎన్ఏ శాంపిల్ కలెక్షన్ కిట్స్ కిట్లు అందుబాటులో ఉన్నాయన్నారు.

నేరం చూశామని చెప్పిన ప్రత్యక్ష సాక్షులు కోర్టు ట్రయల్ సమయంలో వాంగ్మూలం మార్చినా , ఘటనా స్థలంలో సేకరించిన శాస్త్రీయ, ఫోరెన్సిక్ ఆధారాలను ఎవరూ మార్చలేరని, వాటి ఆధారంగా నిందితులకు తప్పనిసరిగా శిక్ష పడేలా చేయవచ్చున్నారు. ముఖ్యమైన సీన్ ఆఫ్ క్రైమ్‌ల వద్ద కు ఈ వాహనం నేరుగా వెళ్లి,అక్కడి ఆధారాలను శాస్త్రీయ పద్ధతిలో సేకరించడం ద్వారా కేసుల దర్యాప్తును మరింత పటిష్టం చేయవచ్చున్నారు.మౌఖిక, పరిస్థితుల ఆధారాలతో పోలిస్తే శాస్త్రీయ ఆధారాలు కోర్టుల్లో అత్యంత కీలకమన్నారు. రాబోయే రోజుల్లో మొబైల్ ఫోరెన్సిక్ వాహానాన్ని పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. మొబైల్ ఫోరెన్సిక్ ల్యాబొరేటరీ సేవలు నిరంతరం సమర్ధవంతంగా అందేలా దీని నిర్వహణకు అవసరమైన అర్హత గల శాస్త్రీయ సిబ్బంది నియామక ప్రక్రియను కూడా వేగవంతం చేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో జిల్లాలో నేరాల విచారణ, కన్విక్షన్ రేటు కు మరింత సమర్ధవంతంగా మెరుగుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్, డిఎస్పీలు వెంకటరామయ్య, రాఘవేంద్ర, దుర్గాప్రసాద్, ఉపేంద్రబాబు, వెంకటరమణ, యఫ్ యస్ ఎల్ అసిస్టెంట్ డైరెక్టర్ కుమార్, ఫింగర్ ప్రింట్ సిఐ పవన్ కుమార్ రెడ్డి , డిసిఆర్బి సిఐ గుణశేఖర్ బాబు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల జాబితా ముసాయిదా ప్రదర్శన

### 26వ తేదీ సాయంత్రం వరకు సలహాలు, సూచనల స్వీకరణ

### అడిషనల్ ఎలక్షన్ అథారిటీ, కమిషనర్ చల్లా ఓబులేసు



**కర్నూలు సిటీ నందిపత్రిక** కర్నూలు నగరపాలక సంస్థకు సంబంధించి కొత్తగా 68 వార్డుల్లో 486 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదిత ముసాయిదా జాబితాను శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో అడిషనల్ ఎలక్షన్ అథారిటీ, కమిషనర్ చల్లా ఓబులేసు ప్రదర్శించారు. ముసాయిదా జాబితాపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఏవైనా సలహాలు, సూచనలు ఉంటే 26వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు సమర్పించవచ్చని తెలిపారు. అలాగే ఉదయం 9 గంటలకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ డీసీపీ శబ్నం షాస్త్రీ, ఏసీపీ నాగరాజు, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాషా, సూపరింటెండెంట్ సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లల విద్య, రక్షణకు ప్రాధాన్యత ఇవ్వండి : ఏఎస్పీ సుస్మిత పిలుపు

### బుక్కాపురంలో మహిళల భద్రత, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు




**మహానంది సెప్టెంబర్ 25 (నంది పత్రిక):-** మహిళలు తమ శక్తి సామర్థ్యాలను గుర్తించి నేరాలపై ధైర్యంగా నిలబడాలని, నేరాల నియంత్రణలో పోలీసులకు సహకరిస్తూ భాగస్వాములు కావాలని ఏఎస్పీ సుస్మిత పిలుపునిచ్చారు.మహానంది పోలీస్ స్టేషన్ పరిధిలోని బుక్కాపురం గ్రామంలో పొదుపు లక్ష్మి మహిళలు, అంగన్వాడీలు, గ్రామ ప్రజలతో కలిసి శనివారం మహిళల భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ నేరాల నియంత్రణ, మాదకద్రవ్యాల నిర్మూలన, నూతన చట్టాలు మరియు 'శక్తి యాప్' ప్రయోజనాలపై ఒక ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సమాజంలో మహిళలు, బాలికలపై నేరాలు జరుగుతున్నప్పుడు మౌనంగా ఉండకుండా, వెంటనే పోలీసులకు సమాచారం అందించి అండగా నిలవాలన్నారు.మహిళల రక్షణ కోసం పోలీస్ శాఖ అందుబాటులోకి తెచ్చిన వివిధ సేవలను, ముఖ్యంగా శక్తి యాప్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.పిల్లల్లో చిన్ననాటి నుంచే ఆత్మవిశ్వాసాన్ని, ధైర్యాన్ని పెంపొందించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనేలా వారిని ప్రోత్సహించాలన్నారు.బాల్య వివాహాలకు పూర్తిగా దూరంగా ఉంటూ, బాలికల విద్య, ఆరోగ్యం, మరియు భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ప్రజలు పోలీసులతో ఎల్లప్పుడూ సమన్వయంతో వ్యవహరిస్తూ నేర రహిత సమాజ స్థాపనకు తోడ్పడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మహానంది ఎస్ ఐ రామ్మోహన్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, శక్తి టీం బృందం,గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శి ఉమామహేశ్వరి,వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది, పొదుపు లక్ష్మి మహిళలు, అంగన్వాడీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# అక్కడ భూమిపూజ.. ఇక్కడ పనులు ప్రారంభం!

**ఆత్మకూరు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా రూ.140 కోట్లతో వేగవంతంగా అడుగులు**




**వెలుగోడు, సెప్టెంబరు 25 (నంది పత్రిక):** ఆత్మకూరు పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్ర తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం చేపట్టిన బృహత్తర తాగునీటి పథకం పనులు వేగవంతమయ్యాయి. శుక్రవారం ఒకవైపు ఆత్మకూరు పట్టణంలో శ్రీశైలం నియోజకవర్గ శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అత్యంత వైభవంగా భూమిపూజ నిర్వహించగా, మరోవైపు వెలుగోడు తెలుగు గంగ జలాశయం పరిధిలో నూతన పైపులైన్ ఏర్పాటుకు అవసరమైన పైపులను క్షేత్రస్థాయికి తరలించే పనులు చురుగ్గా ప్రారంభమయ్యాయి. భూమిపూజ జరిగిన రోజే పనులు మొదలుకావడం ప్రాజెక్టు పట్ల ప్రభుత్వ నిబద్ధతకు అద్దం పడుతోంది.

**పెరిగిన జనాభా తీవ్రమైన తాగునీటి ఎద్దడి** ప్రస్తుతం వెలుగోడు తెలుగు గంగ ప్రాజెక్టులోని పంప్‌హౌస్ ద్వారా రోజుకు సుమారు 4 క్యూసెక్కుల నీటిని ఆత్మకూరుకు సరఫరా చేస్తున్నారు. అయితే ఇటీవల కాలంలో పట్టణం వేగంగా విస్తరించడం, జనాభా గణనీయంగా పెరగడంతో ఈ సరఫరా ఎంతమాత్రం సరిపోవడం లేదు. ముఖ్యంగా వేసవి కాలంలో తాగునీటి కోసం పట్టణవాసులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో భవిష్యత్ అవసరాలను సైతం దృష్టిలో ఉంచుకుని శాశ్వత పరిష్కారం

**ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి చొరవ రూ.140 కోట్లు మంజూరు** తాగునీటి సమస్య తీవ్రతను గ్రహించిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.140 కోట్ల నిధులను మంజూరు చేయించారు. వెలుగోడు తెలుగు గంగ జలాశయం నుంచి ఆత్మకూరు పట్టణానికి అదనంగా తాగునీటిని తరలించేలా ఈ నూతన వ్యవస్థను రూపకల్పన చేశారు.

**అటవీ సమస్యలకు చెక్ ప్రత్యామ్నాయ మార్గంలో పైపులైన్** తొలుత ఆత్మకూరునంద్యాల ప్రధాన రహదారి మార్గంలో పైపులైన్ వేయాలని భావించినప్పటికీ, అటవీశాఖ (ఫారెస్ట్) అనుమతుల ప్రక్రియ ఆలస్యమయ్యే అవకాశం ఉండటంతో అధికారులు ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎంచుకున్నారు.నూతన పైపులైన్ మార్గం: వెలుగోడు తెలుగు గంగ ప్రాజెక్టు వన్‌ఆర్ తూము కాలువ వేంపెంట భానుగచెర్ల కరివేన ప్రాంతాల మీదుగా ఆత్మకూరుకు నీటి తరలింపు.ఈ నూతన మార్గం ద్వారా పనులు వేగంగా పూర్తికావడమే కాకుండా, రాబోయే దశాబ్దాల పాటు పట్టణ జనాభా పెరిగినా నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా బలమైన వ్యవస్థ అందుబాటులోకి రానుంది.

**ప్రజల్లో ఆనందోత్సాహాలు** భూమిపూజ కార్యక్రమం పూర్తయిన వెంటనే క్షేత్రస్థాయికి పైపులను తరలించి పనులు ప్రారంభించడం పట్ల ఆత్మకూరు, ప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఏళ్ల తరబడి పడుతున్న నీటి తిప్పలు త్వరలోనే తీరబోతున్నాయని స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# ఎన్నికల విధులకు సన్నద్ధం కావాలి నిష్పక్షపాతంగా పని చేయాలి.






**శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణే లక్ష్యం**
**పోలీసు అధికారుల నేర సమీక్షా సమావేశం ....**
**కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్**
**రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో 'ఆపరేషన్ త్రిశూల్' పటిష్టంగా అమలు చేయాలి.**
**స్మార్ట్ పోలీసింగ్ లో భాగంగా 60 నుంచి 90 రోజుల్లోగా కేసుల దర్యాప్తు పూర్తి కావాలి.**
**నేర పరిశోధనకు అత్యాధునిక సాంకేతికత ...**
**జిల్లాలోని 43 పోలీస్ స్టేషన్లకు సరికొత్త ఫింగర్‌ప్రింట్ పరికరాల పంపిణీ.**

**కర్నూలు సిటీ నందిపత్రిక** జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ మరియు సాంకేతిక ఆధారిత సేవల పై పోలీసు ఉన్నతాధికారులతో శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో నేరాల కట్టడికి ప్రత్యేకంగా 'ఆపరేషన్ త్రిశూల్'ను గట్టిగా అమలు చేయాలని ఆదేశించారు. ఇందులో భాగంగా మూడు ప్రధాన అంశాలపై దృష్టి సారించాలన్నారు: మహిళల భద్రతకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ, మహిళలపై జరిగే నేరాలను అరికట్టేందుకు విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. స్పీడ్ బ్రేకర్ల వద్ద వైట్ లైన్స్, ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయించి, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠినంగా వ్యవహరించాలన్నారు. .

గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల రవాణా మరియు విక్రయాలపై ఉక్కుపాదం మోపి, సంబంధిత నేరస్థులను కఠినంగా అణచివేయాలన్నారు. స్మార్ట్ పోలీసింగ్ లో భాగంగా కేసుల దర్యాప్తును వేగవంతం చేసి 60 నుంచి 90 రోజుల్లోగా విచారణ పూర్తి చేయాలన్నారు. కోర్టు సమన్లు, ఈ-ప్రాసిక్యూషన్ ప్రక్రియలను డిజిటల్ పద్ధతిలో సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ (ఫీూా) నివేదికలను ఆన్‌లైన్ ద్వారా వేగంగా తెప్పించుకుని కేసుల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. రాబోయే రోజుల్లో ఎన్నికలు జరిగే అవకాశాలు ఉన్నందున శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు . నేర పరిశోధనలో ఆధునిక సాంకేతికతను జోడించేందుకు ఐసీజేఎస్ (ఐసీజెస్ ) ప్రాజెక్ట్ కింద జిల్లాలోని 43 పోలీస్ స్టేషన్లకు ఎస్పీ చేతుల మీదుగా ప్రత్యేక పరికరాలను పంపిణీ చేశారు.ఫింగర్‌ప్రింట్ ఎన్‌రోల్‌మెంట్ డివైసెస్ (ఫెడ్ ): అరెస్టయిన నేరస్థుల వేలిముద్రలను సమగ్రంగా సేకరించి భద్రపరిచేందుకు స్టేషన్‌కు ఒకటి చొప్పున మొత్తం 43 డివైస్‌లు అందజేశారు. సింగిల్ డిజిట్ ఫింగర్‌ప్రింట్ స్కానర్లు:క్షేత్రస్థాయిలో అనుమానితుల వేలిముద్రలను త్వరితగతిన సరిచూసేందుకు స్టేషన్‌కు 6 చొప్పున మొత్తం 258 స్కానర్లు పంపిణీ చేశారు. కంప్యూటర్లు, ఈ డివైస్‌ల సహకారంతో నేరాలను మరింత వేగంగా ఛేదించాలని తెలిపారు. ఇటీవల ముగిసిన గణేష్ నిమజ్జనోత్సవాలను జిల్లా వ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించినందుకు పోలీస్ అధికారులు, సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.జిల్లాలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా విధి నిర్వహణ చేయాలని స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల విధులకు సన్నద్ధం కావాలన్నారు. పటిష్ట భద్రతతో పని చేయాలన్నారు. నిష్పక్షపాతంగా పని చేయాలన్నారు. సమాజంలో శాంతికి విఘాతం కలిగించే రౌడీషీటర్లు, సంఘ విద్రోహ శక్తులపై బహిష్కరణ (ఎక్స్‌టర్న్‌మెంట్) చర్యలు లేదా పీడీ (పీడీ ) యాక్టు ప్రయోగించాలన్నారు.

కోర్టుల ద్వారా జారీ అయిన నాన్-బెయిలబుల్ వారెంట్లను (ఎన్ బి డబ్ల్యూ ) త్వరితగతిన అమలు చేయాలన్నారు. చీటింగ్, క్రిమినల్ బ్రీచ్ ఆఫ్ ట్రస్ట్ వంటి వైట్ కాలర్ నేరాల కేసులను వేగంగా దర్యాప్తు చేసి, నిందితుల ఆస్తులను చట్టబద్ధంగా సీజ్ చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. మిస్సింగ్ కేసులలో, ముఖ్యంగా మహిళలు మరియు బాలికల అదృశ్యం కేసులను అత్యంత ప్రాధాన్యతతో ఆధార్, బ్యాంక్ వివరాలు, గ్యాస్ కనెక్షన్ డేటా వంటి సాంకేతికత ఆధారంగా త్వరితగతిన ట్రేస్ అవుట్ చేయాలన్నారు. దేవరగట్టు బన్నీ ఉత్సవాలు మరియు రాబోయే ఎన్నికల దృష్ట్యా సిబ్బంది నిష్పక్షపాతంగా, అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) శ్రీ హుస్సేన్ పీరా, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, డీఎస్పీలు రాఘవేంద్ర, వెంకట్రామయ్య, వెంకటరమణ, ఉపేంద్ర బాబు, దుర్గాప్రసాద్, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.



# ప్రజా సేవ మరువలేనిది...మండల అధ్యక్షురాలు



**బనగానపల్లె సెప్టెంబర్ 25నంది పత్రిక** బనగానపల్లె మండల అధ్యక్షురాలుగా గత ఐదు సంవత్సరాలుగా ప్రజలకు నేను చేసిన సేవ మరువలేనిదని బనగానపల్లె మండల అధ్యక్షురాలు మానస వీణ అన్నారు. ఎంపిపి గా ఆమె ఐదు సంవత్సరాల పదవీ కాలాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించి, నాపై నమ్మకం ఉంచిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.ముఖ్యంగా , మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి కి, బనగానపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ కాటసాని రామిరెడ్డి కి, బనగానపల్లి మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు నా ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నట్లు తెలిపారు. అదేవిదంగా ఈ ఐదు సంవత్సరాల కాలంలో నాకు సహకరించిన మండల ప్రజలకు, ఎంపీటీసీ సభ్యులకు, సర్పంచులకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, సిబ్బందికి మరియు నా శ్రేయోభిలాషులందరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.నేను నమ్మిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం, పార్టీ బలోపేతం కోసం, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రజల్లో ఉంటూ, ప్రజా సమస్యలపై నా వంతు కృషి చేస్తూ ముందుకు సాగుతాను.మీ అందరి సహకారం, ఆశీస్సులు, ఆదరణ వల్లే ఈ ఐదు సంవత్సరాల ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తి చేయగలిగాను.బనగానపల్లి మండల ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం పనిచేసే అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికీ నేను ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను ఆమె అన్నారు.

# జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారిగా కలెక్టర్ డా. ఏ. సిరి బాధ్యతల స్వీకరణ

**కర్నూలు సిటీ నందిపత్రిక** జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా పరిషత్‌కు సంబంధించిన పరిపాలనా వ్యవహారాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆమె సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా పరిషత్ అధికారులు, సిబ్బంది కలెక్టర్‌కు అభినందనలు తెలిపారు. అనంతరం జిల్లా పరిషత్‌కు సంబంధించిన వివిధ అంశాలపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

# నూతన జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం ప్రారంభం





### పరిపాలనా కార్యకలాపాలను సజావుగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల బ్యూరో, సెప్టెంబర్ 25(నంది పత్రిక):-** నూతనంగా ఏర్పాటైన నంద్యాల జిల్లా ప్రజా పరిషత్ (జడ్పీపీ) పరిపాలనా కార్యకలాపాలను సజావుగా, సమర్థవంతంగా కొనసాగించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారి జి. రాజకుమారి తెలిపారు. శుక్రవారం నంద్యాల మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలోని మండల్ రిసోర్స్ సెంటర్ (ఎం ఆర్ సీ) భవనంలో ఏర్పాటు చేసిన నూతన జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నూతన నంద్యాల జిల్లా ప్రజా పరిషత్ పరిపాలనా వ్యవస్థకు శ్రీకారం చుట్టడం సంతోషంగా ఉందన్నారు. నూతన జిల్లాకు, నూతన జిల్లా ప్రజా పరిషత్‌కు తాత్కాలిక భవనంలో పరిపాలనా కార్యకలాపాలు ప్రారంభించే అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. నంద్యాల జిల్లా ప్రజా పరిషత్ తొలి ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించడం సంతోషంగా ఉందన్నారు.

**గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సమర్థవంతమైన పరిపాలన** పరిషత్ వ్యవస్థ ప్రజలు, ప్రజాప్రతినిధులతో నేరుగా అనుసంధానమై పనిచేసే కీలకమైన స్థానిక పాలనా వ్యవస్థ అని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ వ్యవస్థను పటిష్టంగా, సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. స్థానిక సంస్థలు గ్రామాల సమస్యలు, అభివృద్ధి అవసరాలను ప్రజలతో చర్చించి, గ్రామసభలు, వార్డు సభల ఆమోదంతో కార్యక్రమాలను చేపడుతున్న విధంగానే జిల్లా ప్రజా పరిషత్ పరిపాలన కూడా ప్రజల భాగస్వామ్యంతో కొనసాగుతుందని స్పష్టం చేశారు.

**జిల్లాలో సమృద్ధిగా వనరులు.. అభివృద్ధికి విస్తృత అవకాశాలు** నంద్యాల జిల్లాలో సమృద్ధిగా సహజ, మానవ వనరులు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. జిల్లా ప్రజా పరిషత్‌కు కూడా సముచితమైన ఆదాయ వనరులు సమకూరే అవకాశం ఉందని,

అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ జిల్లా ప్రజా పరిషత్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకునేందుకు విస్తృత అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. నూతన జిల్లా ప్రజా పరిషత్‌కు సీఈఓ , డిప్యూటీ సీఈఓ లను త్వరలో నియమించే ప్రక్రియ జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అప్పటివరకు ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న సీ ఈ సీ డిప్యూటీ సీఈఓ లు బాధ్యతలను కొనసాగిస్తారని చెప్పారు. ఉమ్మడి జిల్లా ప్రజా పరిషత్ నుంచి 45 మంది ఉద్యోగులను నూతన నంద్యాల జిల్లా ప్రజా పరిషత్‌కు కేటాయించినట్లు తెలిపారు. ఇకపై వారు నంద్యాల జిల్లా పరిధిలోనే విధులు నిర్వహిస్తారని వెల్లడించారు. జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ సుధాకర్ రెడ్డి, డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, ఆర్డీఓ విశ్వనాథ్, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు రెండు లక్షలు రుణమాఫీ చేయాలి.

## బెలగల్ మండలాన్ని కరువు మండలాలు ప్రకటించాలి. సిపిఐ



**కర్నూలు సిటీ నందిపత్రిక** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం పిలుపుమేరకు కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని అలాగే బెలగల్ మండలాన్ని కరువు మండలం గా ప్రకటించాలి కరువు సహాయక చర్యలు చేపట్టాలని రైతులకు రెండు లక్షల దాకా రుణమాఫీ చేయాలని నష్టపరిహారం 50 వేల రూపాయలు చెల్లించాలని పశుగ్రాసం ప్రభుత్వం రైతులకు ఉచితంగా పంపిణీ చేయాలని ఉపాధి హామీ పథకముల కూలీల రోజువారి కూలీలు 700 రూపాయలు ఇవ్వాలని కోరుతూ బెలగల్ పట్టణంలోని సచివాలయం దగ్గర ధర్నా చేసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి రాజు .మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి 50,000 నష్టపరిహారం అందించాలని కోరుతూ అలాగే బ్యాంకుల్లో ఉన్న రెండు లక్షల రుణాలను మాఫీ చేయాలని పశువులకు ఉచితంగా పశుగ్రాసం పంపిణీ చేయాలి రాష్ట్రవ్యాప్తంగా ప్రతి కుటుంబానికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 15 రకాల నిత్యవసర సరుకు ఉచితంగా పంపిణీ చేయాలి జాతీయ ఉపాధి హామీ పథకం కింద ప్రజలు వలసలకు వెళ్లకుండా తక్షణమే ఉపాధి హామీ పనులు ప్రారంభించాలి రోజువారి కూలి 700 రూపాయలు చెల్లించాలి కరువు తీవ్రత దృశ్యాన్ని ఉంచుకొని అన్ని రకాల విద్యార్థులకు ఉచితంగా ఫీజులు చెల్లించాలి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సచివాలయం ముందు నిరసన తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు వీరన్న.శేషు దస్తగిరి వల్యూరు మునిస్వామి వెంకటేశు సూరి దుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 9వ జాతీయ పోషణ మాసం



**ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 25 నంది పత్రిక** ఆళ్లగడ్డ మండలంకోట కందుకూరు గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలలో 9వ జాతీయ పోషణ మాసం కార్యక్రమంతో పాటు అంగన్వాడి ఉత్సవాలు నిర్వహించారు. అంగనవాడి సూపర్వైజర్ పార్వతి మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 25 సంవత్సరాల ప్రజాసేవను పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని జరిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సేవల గురించి గింజల గురించి అంగన్వాడి మధ్యాహ్న భోజన మెనూ చార్ట్ అవగాహన కల్పించడం అలాగే ప్రీస్కూల్ కార్యక్రమాలపై కూడా అవగాహన కల్పిస్తూ ఫుడ్ పిరమిడ్ ఏర్పాటు చేసి పోషణ పై నన్ను ప్రాముఖ్యత వివరించడం ఆరోగ్యకరమైన ఆహారం సంతోషకరమైన జీవితం కోసం రంగురంగుల సహజ సిద్ధ ఆహార కూరగాయల ధాన్యాలు చిరుధాన్యాలు పండ్లు ప్రోటీన్లు నీరు ఇవన్నీ ఉండేలాగా ఆహారం తీసుకోవాలని వారికి వివరించారు. ఇందులో భాగంగానే తల్లులకు పూల బొకేలు ఇచ్చి ప్రశంసించడం జరిగింది ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు

# 8 ఏళ్లుగా అసంపూర్తిగానే వర్మీ కంపోస్టు షెడ్!



### నిధులు మంజూరైనా ముందుకు సాగని నిర్మాణ పనులు అధికారుల పర్యవేక్షణ లోపంతో మూలనపడిన ప్రాజెక్టు.. సేంద్రీయ ఎరువుల తయారీకి బ్రేక్

**వెలుగోడు, సెప్టెంబరు 25 (నంది పత్రిక):** వెలుగోడు పట్టణంలో పారిశుధ్యాన్ని మెరుగుపరచడంతో పాటు చెత్తను సద్వినియోగం చేసి సేంద్రీయ ఎరువులు తయారు చేయాలనే లక్ష్యంతో చేపట్టిన వర్మీ కంపోస్టు షెడ్ నిర్మాణం ఎనిమిదేళ్లుగా అసంపూర్తిగానే ఉండిపోయింది. ఉపాధి హామీ పథకం, స్వచ్ఛ భారత్ మిషన్ కింద చేపట్టిన ఈ నిర్మాణం మధ్యలోనే నిలిచిపోవడంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు. నిధులు మంజూరైనా పనులు పూర్తికాకపోవడంపై స్థానికులు, రైతులు, స్వచ్ఛ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**షెడ్డు మాత్రమే.. అసలు పనులు పెండింగ్** పట్టణంలో సేకరించే తడి, పొడి చెత్తను వేరు చేసి, తడి వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో వినియోగిస్తూ వర్మీ కంపోస్టు తయారు చేయాలనే ఉద్దేశంతో ఈ ప్రాజెక్టును ప్రారంభించారు. అయితే నిర్మాణంలో భాగంగా షెడ్‌కు పైకప్పు తదితర పనులు మాత్రమే పూర్తికాగా.. ఎరువుల తయారీకి అవసరమైన తొట్ల నిర్మాణం, ఇతర సాంకేతిక పనులు పూర్తికాకుండానే నిలిచిపోయాయి. దీంతో నిర్మాణం పూర్తయినట్లు కనిపిస్తున్నప్పటికీ వర్మీ కంపోస్టు తయారీ మాత్రం ప్రారంభం కాలేదు. ఎనిమిదేళ్లుగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నా సంబంధిత అధికారులు సమస్యను పరిష్కరించడంలో చొరవ చూపడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**కాంట్రాక్టర్ మృతితో నిలిచిన పనులు** స్థానికుల సమాచారం ప్రకారం, నిర్మాణ పనులు జరుగుతున్న సమయంలో సంబంధిత కాంట్రాక్టర్ ఆకస్మికంగా మృతి చెందడంతో పనులు మధ్యలోనే ఆగిపోయాయి. అనంతరం పెండింగ్ పనులను పూర్తి చేసేందుకు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టకపోవడంతో ప్రాజెక్టు ముందుకు సాగలేదని చెబుతున్నారు.కాంట్రాక్టర్ మరణించినప్పటికీ పనులను పునఃప్రారంభించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉండగా, సంవత్సరాలు గడుస్తున్నా నిర్మాణం పూర్తి కాకపోవడం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**స్వచ్ఛ కార్మికులకు అందని ప్రయోజనం** వర్మీ కంపోస్టు యూనిట్ ఏర్పాటు వెనుక పట్టణ పారిశుధ్యంతో పాటు స్వచ్ఛ కార్మికులకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశం కూడా ఉంది. పట్టణంలో సేకరించిన చెత్తలోని తడి వ్యర్థాలను వినియోగించి సేంద్రీయ ఎరువులు తయారు చేసి, వాటిని విక్రయించడం ద్వారా ఆదాయం సమకూర్చి కార్మికులకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ఈ వ్యవస్థను ఏర్పాటు చేయాలని భావించారు. అయితే షెడ్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాకపోవడంతో వర్మీ కంపోస్టు తయారీ నిలిచిపోయింది. ఫలితంగా పథకం ద్వారా కల్పించాల్సిన ఉపాధి, ఆదాయ అవకాశాలు కూడా అందుబాటులోకి రాలేదని స్థానికులు చెబుతున్నారు.

**చెత్త సమస్యకు పరిష్కారం దొరికే అవకాశం ఉన్నా..** ప్రస్తుతం పట్టణాల్లో చెత్త నిర్వహణ ప్రధాన సమస్యగా మారుతున్న నేపథ్యంలో వర్మీ కంపోస్టు యూనిట్ పూర్తిస్థాయిలో పనిచేస్తే తడి వ్యర్థాలను సద్వినియోగం చేయడంతో పాటు పారిశుధ్య సమస్యను కొంతవరకు పరిష్కరించే అవకాశం ఉంటుంది. తడి చెత్తను కంపోస్టుగా మార్చడం ద్వారా ఒకవైపు వ్యర్థాల పరిమాణాన్ని తగ్గించడంతో పాటు మరోవైపు రైతులకు ఉపయోగపడే సేంద్రీయ ఎరువును అందుబాటులోకి తీసుకురావచ్చు. కానీ వెలుగోడులో మాత్రం లక్షల రూపాయల ప్రజాధనం వెచ్చించి నిర్మించిన షెడ్ ఏళ్ల తరబడి ఉపయోగంలోకి రాకపోవడం చర్చనీయాంశంగా మారింది.

**రైతులకు సేంద్రీయ ఎరువుల కొరత** రసాయన ఎరువుల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో సేంద్రీయ ఎరువులకు డిమాండ్ పెరుగుతోంది. వర్మీ కంపోస్టు యూనిట్ అందుబాటులోకి వస్తే స్థానిక రైతులకు తక్కువ ఖర్చుతో సేంద్రీయ ఎరువు లభించే అవకాశం ఉందని రైతులు అంటున్నారు.ప్రభుత్వం సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్న సమయంలో స్థానికంగా వర్మీ కంపోస్టు తయారు చేసే అవకాశం ఉన్నప్పటికీ, యూనిట్ అసంపూర్తిగా ఉండటం వల్ల ఆ ప్రయోజనం రైతులకు అందడం లేదని వారు పేర్కొంటున్నారు.

**ఉన్నతాధికారులు స్పందించాలి** ఎనిమిదేళ్లుగా అసంపూర్తిగా ఉన్న వర్మీ కంపోస్టు షెడ్ నిర్మాణాన్ని వెంటనే పరిశీలించి, పెండింగ్ పనుల అంచనాలను సిద్ధం చేసి అవసరమైన నిధులు కేటాయించి నిర్మాణాన్ని పూర్తిచేయాలని స్థానిక రైతులు, ప్రజలు కోరుతున్నారు. అలాగే పథకం కింద మంజూరైన నిధులు, ఇప్పటివరకు జరిగిన పనులు, పెండింగ్‌లో ఉన్న పనుల వివరాలను అధికారులు బహిర్గతం చేయాలని డిమాండ్ చేస్తున్నారు."ఎనిమిదేళ్లుగా షెడ్ అసంపూర్తిగా ఉండటం బాధాకరం. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి పెండింగ్ పనులను పూర్తి చేసి వర్మీ కంపోస్టు తయారీ యూనిట్‌ను వినియోగంలోకి తీసుకురావాలి. దీనివల్ల పట్టణ పారిశుధ్యంతో పాటు రైతులకు, స్వచ్ఛ కార్మికులకు ప్రయోజనం కలుగుతుంది" అని స్థానిక రైతులు, ప్రజలు కోరుతున్నారు.

# డాక్టర్ కె వి ఎస్ ఆర్ ఫార్మసీలో ప్రపంచ ఫార్మసీ దినోత్సవ వేడుకలు

## రక్తదానం చేసిన అధ్యాపకులు విద్యార్థులు

**కర్నూలు సిటీ నంది పత్రిక** కర్నూల్ నగర శివారులోని డాక్టర్ కేవీ సుబ్బారెడ్డి ఫార్మసీ కళాశాలలో (ఆటానమస్) ప్రపంచ ఫార్మసిస్టు దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలోని 52 మంది అధ్యాపకులు విద్యార్థులు రక్తదానం చేశారు. డాక్టర్ కె వి ఎస్ ఆర్ ఫార్మసీ కళాశాల చైర్మన్ లయన్స్ క్లబ్ సభ్యులు డాక్టర్ కెవి సుబ్బారెడ్డి కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ విజయలక్ష్మమ్మ మాజీ కార్పోరేటర్ లయన్స్ క్లబ్ సభ్యులు కైప పద్మలత రెడ్డి ఆపోపా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, కన్వీనర్ యుగంధర్ కళాశాల ప్రిన్సిపల్ బివి రమణ నోడల్ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సామాజిక కార్యక్రమాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు ప్రజారోగ్యంలో చాలా కీలకమైనదని వివరించారు ప్రతి విద్యార్థి సామాజిక దృక్పథంతో ముందుకు సాగాలన్నారు రక్తదానంపై ఉన్న అపోహలను తొలగించుకుని ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రమాదంలో ఉన్న వారి ప్రాణాలను కాపాడాలన్నారు రక్తదానం చేసిన వారిని ధ్రువీకరణ పత్రాలు అందజేసి సత్కరించారు కార్యక్రమంలో కళాశాల హెచ్ ఓ డి లు అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# 'రాయలసీమ రైజింగ్'తో ప్రాంతీయ అభివృద్ధికి నూతన దిశ



### ఉద్యాన, వ్యవసాయ, నీటిపారుదల రంగాల సమన్వయంతో సమగ్ర అభివృద్ధి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

**జూపాడు బంగ్లా/నంద్యాల బ్యూరో, సెప్టెంబర్ 25(నంది పత్రిక):-** రాయలసీమ ప్రాంతంలో వ్యవసాయ, ఉద్యాన, నీటిపారుదల రంగాలను సమన్వయంతో అభివృద్ధి చేసి రైతుల ఆదాయాన్ని పెంచే లక్ష్యంతో ప్రభుత్వం చేపడుతున్న "గ్లోబల్ హార్టికల్చర్ హబ్ – రాయలసీమ రైజింగ్" కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. శుక్రవారం జూపాడు బంగ్లా మండల కేంద్రంలో "వన్ మంత్ – ఫోర్ విజిట్స్" కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన అనంతరం, నందికొట్కూరు ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్‌ను ఎమ్మెల్యేకు కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రాయలసీమ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రాంతంలోని వ్యవసాయ, ఉద్యాన, నీటిపారుదల, రహదారి తదితర రంగాల అభివృద్ధిపై సమగ్రంగా సమీక్షిస్తున్నారని తెలిపారు. రాయలసీమలోని ఎనిమిది జిల్లాల అభివృద్ధికి కొత్త దిశను నిర్దేశించేలా "రాయలసీమ రైజింగ్" కార్యక్రమాన్ని రూపొందించినట్లు పేర్కొన్నారు.

**గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా రాయలసీమ** రాయలసీమలో విస్తృతంగా సాగు చేస్తున్న ఉద్యాన పంటలను అంతర్జాతీయ మార్కెట్లకు అనుసంధానం చేసి రైతులకు మెరుగైన మార్కెటింగ్ అవకాశాలు, అధిక ఆదాయం కల్పించడమే గ్లోబల్ హార్టికల్చర్ హబ్ లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. మదనపల్లెలో గ్లోబల్ ఇంటిగ్రేటెడ్ హార్టికల్చర్ హబ్‌ను ప్రారంభించనున్నట్లు, దీనికి "రాయలసీమ రైజింగ్" అనే నినాదాన్ని రూపొందించినట్లు చెప్పారు. రాయలసీమ అభివృద్ధి కోసం ప్రభుత్వ, ప్రైవేట్ పెట్టుబడులను సమీకరించడంతో పాటు ఉద్యాన, నీటిపారుదల, రహదారి మౌలిక వసతులపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు.

**నంద్యాల జిల్లాలో ఉద్యాన సాగు విస్తరణకు ప్రణాళిక** ప్రస్తుతం నంద్యాల జిల్లాలో సుమారు 40 వేల హెక్టార్లలో ఉద్యాన పంటలు సాగవుతున్నాయని కలెక్టర్ తెలిపారు. జిల్లాను 15 క్లస్టర్లుగా విభజించి, మూడు దశల్లో ఉద్యాన రంగ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయనున్నట్లు చెప్పారు. రానున్న కాలంలో ఉద్యాన సాగు విస్తీర్ణాన్ని మరింత పెంచి, రైతుల ఆదాయాన్ని గణనీయంగా పెంచేలా సమగ్ర కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. తక్కువ ఆదాయం ఉన్న మండలాల్లో ఉద్యాన పంటలు, ఆయిల్‌పామ్ వంటి ప్రత్యామ్నాయ అధిక ఆదాయ పంటలను ప్రోత్సహించి స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు.

**డోన్ ప్రాంతంలో ఉద్యాన పంటలకు ప్రత్యేక ప్రాధాన్యత** డోన్ ప్రాంతంలో వివిధ రకాల ఉద్యాన పంటలు సాగవుతున్నాయని, భూమి స్వభావం ప్రతికూలంగా ఉన్నప్పటికీ రైతులు ఉద్యాన పంటల ద్వారా మంచి ఆదాయాన్ని సాధిస్తున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ ప్రాంతంలోని రైతుల అనుభవాలను ఇతర ప్రాంతాలకు విస్తరించేలా కార్యాచరణ చేపట్టాలని సూచించారు.

**ప్రతి స్థాయి అధికారి భాగస్వామ్యంతోనే 'రాయలసీమ రైజింగ్' విజయవంతం** రాయలసీమ రైజింగ్" కార్యక్రమం విజయవంతం కావాలంటే గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అధికారులు, సిబ్బంది, రైతులు, ప్రజలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అన్నారు. ఉద్యాన, వ్యవసాయ శాఖలు పరస్పర సమన్వయంతో కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. రైతుల పొలాల్లో చేపడుతున్న వినూత్న కార్యక్రమాలు, సాగు విధానాలు, ఉద్యాన పంటల అభివృద్ధికి సంబంధించిన కార్యకలాపాలను వీడియో రూపంలో చిత్రీకరించి, వాటిని సంబంధిత వేదికలకు ట్యాగ్ చేసి పంపాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

**తలసరి ఆదాయం పెంపుపై ప్రత్యేక దృష్టి** నియోజకవర్గాల వారీగా, మండలాల వారీగా తలసరి ఆదాయంలో ఉన్న వ్యత్యాసాలను గుర్తించి, తక్కువ తలసరి ఆదాయం ఉన్న మండలాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఉద్యాన, ఆయిల్‌పామ్ తదితర అధిక ఆదాయ పంటల ద్వారా వ్యవసాయ ఆధారిత ఆర్థిక కార్యకలాపాలను పెంచి, ఆయా మండలాల స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ), తలసరి ఆదాయాన్ని పెంచేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు.

**నందికొట్కూరు ప్రాజెక్టు డీపీఆర్ పూర్తి** నందికొట్కూరు ప్రాంతానికి సంబంధించిన అభివృద్ధి ప్రాజెక్టు డీపీఆర్ పూర్తయిందని కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్యే సమక్షంలో తదుపరి ప్రక్రియను పూర్తి చేసి, ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లేందుకు చర్యలు చేపడతామన్నారు. "గ్లోబల్ హార్టికల్చర్ హబ్ – రాయలసీమ రైజింగ్" కార్యక్రమం ద్వారా రాయలసీమలోని ఉద్యాన, వ్యవసాయ రంగాలకు కొత్త అవకాశాలు కల్పించడంతో పాటు రైతుల ఆదాయం పెంపు, మార్కెటింగ్ సౌకర్యాల విస్తరణ, మౌలిక వసతుల అభివృద్ధికి సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని కలెక్టర్ తెలిపారు.



## వినాయక నిమజ్జనం ఘనంగా నిర్వహించడానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు , శుభాకాంక్షలు తెలిపిన పరిశ్రమలు , వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా



**కర్నూలు సిటీ నందిపత్రిక** కర్నూలు మున్సిపల్ కౌన్సిల్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వినాయక నిమజ్జనం ఘనంగా నిర్వహించడానికి సహకరించిన అందరికీ పరిశ్రమలు , వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా కృతజ్ఞతలు , శుభాకాంక్షలు తెలియజేశారు. శుక్రవారం ఉదయం మున్సిపల్ కౌన్సిల్ హాలులో మంత్రి టీజీ భరత్ గుప్తా విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ... 45 సంవత్సరాల నుండి కర్నూలులో గణేష్ నిమజ్జనం ఘనంగా జరుగుతూ ఉన్నదని , ఈ సంవత్సరం ఎల్ఈనో ప్రభావంతో వర్షాలు లేక కేసీ కాలువ కు నీరు రాలేదని ఈ సందర్భంగా జిల్లా అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి నిమజ్జనానికి ఏ విధంగా ఏర్పాటు చేయాలి అన్న విషయం పై సుదీర్ఘంగా చర్చించడం జరిగిందని తెలిపారు.ఆ తర్వాత రాష్ట్ర మంత్రులు, అధికారుల తో చాలా మార్లు విచారించడం జరిగిందని తెలిపారు. సుంకేసుల బ్యారేజ్‌లో నీటి లభ్యత లేకపోవడం, గత రెండు దశాబ్దాల రికార్డులతో పోలిస్తే అత్యల్ప నీటి మట్టం ఉండటం వల్ల అక్కడి నుంచి కేసీ కెనాల్‌కు నీరు వచ్చే అవకాశం లేని పరిస్థితి నెలకొం దన్నారు. ఉన్న కొద్దిపాటి నీటిని త్రాగునీటి అవసరాల కోసం నిలువ చేయడం జరిగిందని తెలిపారు.ప్రజలు త్రాగునీటికి ఇబ్బంది పడకుండా నిర్ణయం తీసుకోవటానికి నిశ్చయించి ఈ నిమజ్జనం విషయానికి కూడా అత్యంత ప్రాముఖ్యత ఇస్తూ నన్నూరు టోల్గేట్ ,తడకనపల్లి మరియు ఉల్లిందకొండ హెచ్ ఎన్ ఎస్ ఎస్ కెనాల్ లో నిమజ్జనం కు ఏర్పాట్లు చేయటం జరిగింది అని మంత్రి తెలిపారు.ఈ నేపథ్యంలో కేసీ కెనాల్‌లోని అప్‌స్ట్రీమ్, డౌన్‌స్ట్రీమ్ ప్రాంతాల్లో అవసరమైన గోడలను నిర్మించి, సుమారు 600 మీటర్ల మేర ప్రాంతాన్ని ట్యాంక్ తరహాలో నీటి నిల్వ చేయడానికి సిద్ధం చేసి కర్నూలు నీటి సరఫరా కేంద్రం నుండి రోజువారీగా ట్రీట్మెంట్ తర్వాత వచ్చే నీరు, బ్యాక్‌వాటర్ తదితర మార్గాల ద్వారా సుమారు 20 లక్షల లీటర్ల శుద్ధి చేసిన నీరు అందుబాటులోకి తెచ్చి నిమజ్జన సమయానికి అక్కడ దాదాపు 9 అడుగుల మేర నీటి మట్టం ఉండే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది అని తెలిపారు. దీనివల్ల భక్తులు, వినాయక విగ్రహాల ను నిమజ్జనం చేసుకునే అవకాశం కల్పించడం చేశామని అన్నారు. ప్రజలు సంతోషంగా కేసీ కెనాల్ లో నిమజ్జనం కార్యక్రమం చేసుకున్నారని తెలిపారు. పెద్ద విగ్రహాల వినాయక మండపాల నిర్వహకులు స్వచ్ఛందంగా నన్నూరు టోల్గేట్ , ఉలిందకొండ తడకనపల్లి హెచ్ ఎన్ ఎస్ ఎస్ కెనాల్ లలో నిమజ్జనాలు నిర్వహించుకున్నారని తెలిపారు.కర్నూలు నగరంలోని దాదాపు 2500 విగ్రహాలు నిమజ్జనము కొరకు తరలివచ్చాయని మంత్రి తెలిపారు. వినాయక నిమజ్జనాన్ని విజయవంతం చేసిన విధంగా ఈ విధమైన పట్టుదలతో కర్నూలు ను స్మార్ట్ సిటీగా చేసేందుకు కృషి చేస్తున్నానని , ఏ బి సి క్యాంపులలో హైకోర్టు బెంచ్ ఏర్పాట్లు తప్పక జరుగుతాయని , ఓర్వకల్లు ఇండస్ట్రియల్ కారిడారుకు నీటి సౌకర్యం వెంటనే ఏర్పడుతుందని తెలిపారు. మూడు రోజుల క్రితం ముఖ్యమంత్రి కేటాయించిన 143 కోట్ల రూపాయలతో కర్నూలు ను అభివృద్ధి చేస్తామని మంత్రి భరత్ గుప్త తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి టీజీ భరత్ గుప్త ఈ నిమజ్జన కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేసి అన్నివేళలా అందుబాటులో ఉండి ఘనంగా నిర్వహించిన కర్నూల్ మున్సిపల్ కార్పొరేషన్ , పోలీస్ , హెచ్ ఎన్ ఎస్ ఎస్ ఇంజనీర్లు , ఇరిగేషన్ ఇంజనీర్లు , మత్స్యశాఖ , విద్యుత్ , మెడికల్ , ఎక్సైజ్ అగ్నిమాపక దళం , ఆర్ అండ్ బి , ఆర్ టి సి , రెవిన్యూ , గణేష్ ఉత్సవ సమితి , గాయత్రి గో సేవ సంస్థ మొదలగు సిబ్బంది అందరికీ పేరుపేరును చదివి శుభాకాంక్షలు , కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కర్నూల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చల్లా ఓబులేసు మాట్లాడుతూ మంత్రి భరత్ గుప్త ఆదేశాల మేరకు కేసీ కెనాల్ మరియు హెచ్ ఎన్ ఎస్ ఎస్ కెనాల్ లో నిమజ్జనం కు ఏర్పాట్లు ఘనంగా చేశామని అనుకున్న దానికంటే ఎక్కువ విగ్రహాలు నిమజ్జనాలు పూర్తి చేసుకున్నాయని తెలిపారు. కేసీ కెనాల్ నీటిని శుభ్రపరచడానికి మంత్రి భరత్ గుప్త కంపెనీ ద్వారా దాదాపు 8 లక్షల రూపాయల విలువ చేసే హైపో ద్రావణము మరియు ఆలం ను వినియోగించటము జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమం అత్యంత ఘనంగా జరగటానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని తెలియజేశారు. హెచ్.ఏన్.ఎస్.ఎస్ చీఫ్ ఇంజనీర్ కబీర్ మాట్లాడుతూ మంత్రి భరత్ కృషి వలన కెనాల్ పంప్ హౌస్ లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా , వినాయక నిమజ్జనం ప్రశాంతంగా ఘనంగా జరిగిందని ఇందులో మున్సిపల్ కమిషనర్ ముఖ్య భూమిక పోషించారని తెలియజేశారు ఎస్.ఈ. రాజన్ బాబు మాట్లాడుతూ గతంలో 2017 లో నేను డిఈ గా ఉన్నప్పుడు కేసీ కెనాల్ లో ఈ విధంగానే గోడలు కట్టి నిమజ్జనానికి సహకరించాన ని ఇప్పుడు ప్రత్యేకమైన పరిస్థితులలో ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసి అతి తక్కువ సమయంలో అందరి సహకారంతో ఘనంగా కార్యక్రమం నిర్వహించగలిగామని తెలిపారు.ఈ సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ సూపరిండెంట్ ఇంజనీర్ రమణమూర్తి , ఇరిగేషన్ సూపరిండెంట్ ఇంజనీర్ శైలేశ్వర్ , ఆర్ అండ్ బి ఇంజనీర్ సునీల్ రెడ్డి , డాక్టర్ రఘు , డీడీ ఫిషరీస్ రంగనాథ్ , ఎలక్ట్రికల్ ఇంజనీర్ సుబ్బన్న , మంత్రి ఓ ఎస్ డి తిరుపాల్ బాబు , గణేష్ ఉత్సవ సమితి మరియు గాయత్రి గో సేవ సభ్యులు జగదీష్ గుప్తా , గోరంట్ల రమణ , రంగ స్వామి , వేణుగోపాల్ మొదలగు వారు ఈ కార్యక్రమంలో తమ అనుభవాలను తెలుపుతూ మంత్రి టీజీ భరత్ గుప్త మరియు అధికారులను అభినందిస్తూ ప్రసంగించారు.ఈ సమావే శానికి నిమజ్జన కార్యక్రమంలో పాలుపంచుకున్న అధికారులు సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని, కరువు సహాయక చర్యలు చేపట్టాలని సిపిఐ ఏపీ రైతు సంఘం



**కర్నూలు సిటీ నందిపత్రిక** మునగాలపాడు మామిడాల పాడు గ్రామ సచివాలయాల సెక్రెటరీ వారికి సిపిఐ ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగాసిపిఐ, కర్నూలు జిల్లా సహాయ కార్యదర్శి మునెప్ప నగర సహాయ కార్యదర్శి రామకృష్ణారెడ్డి ఎ.పి. రైతు సంఘం, కర్నూలు జిల్లా సహాయ కార్యదర్శి దంభోళంశ్రీనివాసరావు నగర కార్యవర్గ సభ్యుడు నాగరాజు సచివాలయం సెక్రటరీ వారికి ఈ విధంగా వివరిస్తూ ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో కురిసిన అర, కొర వర్షాలకు జిల్లాలో రైతులు పత్తి, వేరుశనగ, కంది, ఆముదము, ఉల్లి, జొన్న, సజ్జ, టమోట తదితర పంటలను లక్షలాది ఎకరాల్లో సాగు చేశారని. పంటలు వేయడం కోసం బ్యాంకుల్లో, మరియు ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల దగ్గర అప్పులు చేశారు, పంట వేసి నాలుగు నెలలు కావస్తున్నప్పటికీ వర్షాలు లేకపోవడంతో వేసిన పంటలు కళ్ళముందే ఎండిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. కర్నూలు జిల్లాలో ఏర్పడిన తీవ్ర కరువు పరిస్థితులను క్షేత్రస్థాయిలో గుర్తించి తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని గుర్తించి కర్నూలు జిల్లాలోని అన్ని మండలాలను కరువు జిల్లాగా ప్రకటించి కరువు సహాయ చర్యలు చేపట్టాలని అన్నారు వినతిపత్రం ఇచ్చిన వారిలో స్థానికులు రైతులు మొదలగు వారు పాల్గొన్నారు.

## శ్రీ మద్దులేటీ స్వామి దేవస్థానంలో పల్లకి సేవా కార్యక్రమం.



**బేతంచెర్ల సెప్టెంబర్ 25 ( నంది పత్రిక ).**నంద్యాల జిల్లా,బేతంచెర్ల మండలం ఆర్.ఎస్. రంగాపురం పరిధిలో కొలువైన శ్రీ మద్దిలేటి లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో ప్రతి శుక్రవారం తిరుచ్చి మహోత్సవం (పల్లకి సేవ) వైభవంగా జరుగుతుంది. తిరుచ్చి ఉత్సవం (పల్లకి సేవ): ఆలయంలో ప్రవచనాలు,ప్రత్యేక అర్చనల అనంతరం శుక్రవారం రోజున ఉత్సవమూర్తులను సుందరంగా అలంకరించి 'తిరుచ్చి' (చిన్న పల్లకి/వాహనం)పై వేంచేపు చేస్తారు.డిప్యూటీ కమీషనర్ మరియు శ్రీ మద్దులేటీ నరసింహ స్వామి దేవస్థానం కార్య నిర్వహణాధికారి ఎం. రామాంజనేయులు ఆధ్వర్యంలో, వేద పండితుల మంత్రోచ్ఛారణలు మరియు మంగళవాయిద్యాల నడుమ ఆలయ ప్రాంగణంలో స్వామివారి పల్లకి సేవను అత్యంత వైభవంగా నిర్వాహించడం జరిగింది.

## ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పరిష్కారం చూపాలి



### అర్జీల పరిష్కారంలో వేగం, నాణ్యతతో పాటు అర్జీదారులకు స్పష్టమైన సమాచారం ఇవ్వాలి వన్ మంత్ - వన్ కాన్స్టిట్యూయెన్సీ - ఫోర్ విజిట్స్‌లో కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల బ్యూరో, సెప్టెంబర్ 25(నంది పత్రిక):-** ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పదేపదే ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, వారి వద్దకే వెళ్లి సమస్యలను తెలుసుకుని, క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. శుక్రవారం జూపాడు బంగ్లా మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలోని ఫంక్షన్ హాల్‌లో "వన్ మంత్ – వన్ కాన్స్టిట్యూయెన్సీ – ఫోర్ విజిట్స్" కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్యతో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు, వివిధ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రజలకు చేరువగా పరిపాలన అందించేందుకు నియోజకవర్గాల వారీగా ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఆళ్లగడ్డ, ఆత్మకూరు నియోజకవర్గాల్లో కార్యక్రమం పూర్తయిందని, ప్రస్తుతం నందికొట్కూరులో ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరిస్తున్నట్లు వివరించారు. ప్రజలు కలెక్టరేట్‌కు రావాల్సిన అవసరం లేకుండా వారి ప్రాంతంలోనే సమస్యలను పరిష్కరించడమే కార్యక్రమం ఉద్దేశమన్నారు. ప్రతి అర్జీని నిబంధనల మేరకు వేగంగా పరిష్కరించి, సమస్య పూర్తిగా పరిష్కారమయ్యే వరకు అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు.

**భూ సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు**

జిల్లాలో అసైన్డ్, ఇనామ్, చుక్కల భూములకు సంబంధించిన సుమారు 65 వేల ఎకరాల సమస్యలకు ప్రభుత్వం క్లియరెన్స్ ఇచ్చిందని కలెక్టర్ తెలిపారు. సర్వీస్ ఇనామ్ భూములను వెబ్‌ల్యాండ్‌లో 'పట్టా'గా నమోదు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని, ఇనామ్ భూముల మార్పిడి అధికారాలు ఆర్డీఓలకు అప్పగించినందున రైతులు కలెక్టరేట్‌కు రావాల్సిన అవసరం లేదన్నారు. చుక్కల భూముల సమస్యలను నిబంధనల మేరకు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని, పాత రికార్డుల కోసం రైతులను ఇబ్బంది పెట్టవద్దని అధికారులను ఆదేశించారు. 20 ఏళ్లకు పైగా సాగు అనుభవంలో ఉన్న అర్హత కలిగిన అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.

**ఇళ్ల స్థలాలు, పింఛన్ల అర్హతపై ప్రత్యేక పరిశీలన**

హౌసింగ్ ఫర్ ఆల్ కింద గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్ల ఇళ్ల స్థలాల కేటాయింపుపై అర్హులైన లబ్ధిదారులను, అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించి అవసరమైతే కొత్త స్థలాలను సేకరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గతంలో 1.5 సెంట్ల స్థలం పొందిన అర్హులైన లబ్ధిదారులు నిబంధనల మేరకు పాత పట్టాను స్వచ్ఛందంగా తిరిగి ఇచ్చినట్లయితే 3 సెంట్ల స్థల కేటాయింపును పరిశీలించాలని సూచించారు. పింఛన్లు, రైస్ కార్డుల అర్హతను కుటుంబ వివరాలు, భూమి విస్తీర్ణం తదితర నిబంధనల ఆధారంగా పరిశీలించి, ఆధార్ అనుసంధానిత సిస్టమ్ ద్వారా భూమి వివరాలను ధ్రువీకరించాలని కలెక్టర్ ఆదేశించారు. నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ నియోజకవర్గంలో రీ-సర్వే అనంతరం తలెత్తిన సర్వే నంబర్ల పునరావృతం, సర్వీస్ ఇనామ్, ఇనామ్, ఎండోమెంట్ భూములు, ఇళ్ల స్థలాల సమస్యలను పరిష్కరించాలని కోరారు. దుద్యాల శ్మశాన వాటిక, పాములపాడు ఇళ్ల స్థలాల సమస్యలపై ఆర్డీఓ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి త్వరితగతిన పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. సీడ్ హబ్ అభివృద్ధి అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని, పల్లె పండుగ-3లో సీసీ రోడ్ల నిధులను రూ.1 కోటి నుంచి రూ.1.50 కోట్లకు పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు,



నియోజకవర్గ స్థాయి అధికారులు, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో అర్జీదారులు పాల్గొన్నారు.

**వన్ మంత్ – ఫోర్ విజిట్స్" ద్వారా స్వీకరించిన కొన్ని ప్రజా సమస్యలు**

1)జూపాడుబంగ్లా గ్రామ పంచాయతీగా ఏర్పడి 40 సంవత్సరాలు పూర్తయినప్పటికీ, గ్రామస్తులకు జారీ చేసే ఆదాయ, కుల ధృవీకరణ పత్రాల్లో ఇప్పటికీ 80 బన్నూరు రెవెన్యూ విలేజ్‌గా నమోదవుతోందని గ్రామ ప్రజలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. జూపాడుబంగ్లాను ప్రత్యేక రెవెన్యూ విలేజ్‌గా ఏర్పాటు చేసి, గ్రామానికి అవసరమైన అన్ని ప్రభుత్వ సౌకర్యాలు కల్పించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు.

2)జూపాడుబంగ్లా గ్రామంలో తాగునీటి సరఫరా కోసం సుమారు 40 సంవత్సరాల క్రితం రెండు కిలోమీటర్ల మేర పైప్‌లైన్ ఏర్పాటు చేశారని గ్రామ ప్రజలు తెలిపారు. పైప్‌లైన్లు పాతబడిపోవడంతో తరచూ లీకేజీలు ఏర్పడుతున్నాయని, ఒక చోట మరమ్మతులు చేపడితే మరోచోట లీకేజీ ఏర్పడుతోందని పేర్కొన్నారు. సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం అధికారులు నూతన పైప్‌లైన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినందున, వాటికి త్వరితగతిన అనుమతులు మంజూరు చేసి కొత్త పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు.

3)నందికొట్కూరు మండలం శాతనకోట గ్రామానికి చెందిన బోరెల్లి సరోజమ్మకు తన పేరు మీద గోకులం షెడ్ మంజూరు కాగా, జనవరి చివరి నాటికి నిర్మాణ పనులు పూర్తయ్యాయని తెలిపారు. అయితే, పీఎఫ్ఎంఎస్ వెండర్ ఐడీ జనరేట్ కాకపోవడంతో ఇప్పటివరకు బిల్లు అప్‌లోడ్ చేయలేకపోయామని పేర్కొన్నారు. ఈ సమస్యపై తగిన చర్యలు తీసుకుని, తనకు రావాల్సిన బిల్లు మొత్తాన్ని చెల్లించేలా చర్యలు చేపట్టాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు.

## కురువల సమస్యలు- రాజకీయ భవిష్యత్తుపై 27న రౌండ్ టేబుల్ సమావేశం



**కర్నూలు సిటీ నందిపత్రిక** మదాసి కురువ / మదారి కురువ,కురువ కులస్తుల హక్కులు,రాజకీయ భవిష్యత్తుపై ఈనెల 27వ తేదీన ఆదివారం కల్లూరు బీరప్పస్వామీ దేవాలయములో రౌండ్ టేబుల్ సమావేశం కలదని మదాసికురువ/మదారికురువ ఎస్సీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మదాసి కురువ సుంకన్న, రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాయలసీమ రవికుమార్ తెలిపారు ఈ సందర్భంగా కల్లూరు బీరప్ప స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో జిల్లాలో అధిక జనాభా కలిగి రాజకీయంగా వెనకబడిన సామాజికవర్గమైన కురువలకు కర్నూలు జిల్లా మేయర్,జడ్పీ చైర్మన్ పదవులలో అన్ని పార్టీలు అవకాశం కల్పించాలని ,మదాసి,మదారి కురువలకు గతంలో తాసిల్దారుల ద్వారా తప్పుగా కురువ బీసీగా జారీచేసిన కుల ధ్రువీకరణ పత్రాల స్థానంలో తిరిగి మదాసి కురువ మదారి కురువ ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేసే విధంగా ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలతో జీవో జారీ చేయాలని,కురువ సామాజిక వర్గానికి చెందిన వారికి ఎమ్మెల్సీ అవకాశం కల్పించాలని,గొర్రెల కాపరుల జీవన పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని 40 సంవత్సరాల వయస్సు నుంచే వారికి పెన్షన్ కల్పించాలని, బీరప్ప గుడి గుడి కట్ల పూజారులు మరియు గురవయ్యలకు దీప, దూప, నైవేద్యం పథకాలు కింద గౌరవ వేతనం ప్రభుత్వం కల్పించాలని, బీరప్ప డోలు కళాకారులకు పెన్షన్ మరియు ఇతర సంక్షేమ సౌకర్యాలు ప్రభుత్వం కల్పించాలని,ఎమ్మెల్సీ పదవిని కురువలకు ఇవ్వాలని కోరుతూ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు కార్యక్రమంలో ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా వివిధ కురువ, మదారి కురువ/మదారికురువ కులసంఘాల నాయకులు పాల్గొని సమస్యలపై చర్చించాలని,భవిష్యత్తు కార్యచరణ తయారు చేసి కురుమల అభ్యున్నతికి పాటుపడాలని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కల్లూరు శివ,రమేష్,బ్రహ్మయ్య, అయ్యన్న,వెంకటేశ్వర్లు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉద్యోగ పోటీ పరీక్షలకు జ్ఞానం ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలి




**ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 25 నంది పత్రిక** ఇవన్నీ ఉచిత సేవ ఆళ్లగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం నాడు ఫ్రెషర్స్ డే ఘనంగా జరిగింది.సీనియర్ విద్యార్థులు ప్రథమ సంవత్సరంలో డిగ్రీలో చేరిన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ ఫ్రెషర్స్ డే నిర్వహించారు.ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి శ్రీనివాస్ రెడ్డి అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ప్రథమ సంవత్సరంలో చేరిన విద్యార్థు లందరికీ ఫ్రెస్సెస్ డే శుభాశీస్సులు తెలిపారు అలాగే అధ్యాపకులు మాట్లాడుతూ ప్రసాద్ డే యొక్క ప్రాముఖ్యతను ఉన్నత విద్యలో అడుగుపెట్టిన విద్యార్థులు ఇక్కడ ఉన్న వాతావరణానికి అలవాటు పడాలని క్రమశిక్షణ రెగ్యులర్గా హాజరవుతూ సీనియర్ విద్యార్థులకు సహకారం సృజనాత్మక శక్తి ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ఉద్యోగ పోటీ పరీక్షలకు తగిన జ్ఞానము ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలని వారు పేర్కొన్నారు అనంతరం విద్యార్థిని విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి నులిపురుగుల దినోత్సవం సందర్భంగా సచివాలయ ఆరోగ్య సిబ్బంది ద్వారా నులిపురుగుల మాత్రలను ప్రథమ సంవత్సరం 40 మంది విద్యార్థులకు అందజేశారు


## జూపాడు బంగ్లాలో వన్ మంత్ -- ఫోర్ విజిట్... ప్రజా సమస్యల పరిష్కార వేదిక.

### వన్ మంత్ -- ఫోర్ విజిట్ కార్యక్రమానికి హాజరైన కలెక్టర్... ఎమ్మెల్యే గిత్త. ప్రజల సమస్యలు పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం.... ఎమ్మెల్యే జయసూర్య. రాయలసీమ గ్లోబల్ హార్టికల్చర్ హబ్ డిపిఆర్ సిద్ధం.. కలెక్టర్.

**జూపాడు బంగ్లా,సెప్టెంబర్ :25 :(నంది పత్రిక )** మండల కేంద్రమైన జూపాడు బంగ్లాలో నందికొట్కూరు నియోజకవర్గస్థాయి వన్ మంత్ -- ఫోర్ విజిట్ కార్యక్రమం శుక్రవారం స్థానిక ప్రవేట్ ఫంక్షన్ హాల్ లో అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా,నందికొట్కూర్ శాసనసభ్యులు గిత్త జయసూర్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆరు మండలాలలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజకుమారి గనియా మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన్ మంత్ -- ఫోర్ విజిట్ కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత ఆయా శాఖల అధికారులదేనన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే గిత్త జయ సూర్య మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం సంక్షేమ,అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎల్లప్పుడు కృషి చేస్తుందన్నారు. అందుకు అనుగుణంగా ప్రభుత్వ శాఖల అధికారులు ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. కలెక్టర్ రాజకుమారి గన్యా మాట్లాడుతూ రాయలసీమలోని పది జిల్లాలను గ్లోబల్ హార్టికల్చర్ హబ్ గా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినది ఆమె తెలిపారు. ఉద్యాన, వ్యవసాయ,నీటిపారుదల వనరుల అభివృద్ధిపై రైజింగ్ గ్లోబల్ హార్టికల్చర్ను అభివృద్ధి చేయడమే దీని యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. నందికొట్కూరు నియోజకవర్గానికి సంబంధించిన డిపిఆర్ ఇప్పటికే తయారు చేయడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. జిల్లా అధికారులు తయారుచేసిన డిపిఆర్ ను స్థానిక శాసనసభ్యులు గిత్త జయసూర్య కు కలెక్టర్



రాజకుమారి గ నియా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీవో శివ, జిల్లా ఉద్యానవన అధికారి నాగరాజు, ఆత్మకూరు డిఎస్పి రామాంజనేయులు నాయక్, నందికొట్కూరు రూరల్ సిఐ టి. సుబ్రహ్మణ్యం, ఎస్సై మల్లికార్జున ల తోపాటు స్థానిక తహసిల్దార్ లు చంద్రశేఖర్ నాయక్, శ్రీనివాసులు, సుభద్రమ్మ,ఉషారాణి, ఎంపీడీవోలు గోపికృష్ణ, సుబ్రహ్మణ్యం,చంద్రశేఖర్, టిడిపి నాయకులు యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాదరెడ్డి టిడిపి కన్వీనర్లు గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి లతోపాటు వివిధ మండలాల్లోని ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## మంత్రి టీజీ భరత్ చొరవతో నలుగురికి రూ.9.34 లక్షల సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సహాయం

**కర్నూలు సిటీ నందిపత్రిక** ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం ఆర్ యఫ్ ) ద్వారా కర్నూలు నగరానికి చెందిన నలుగురు లబ్ధిదారులకు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ చొరవతో ఆర్థిక సహాయం మంజూరైంది. ఇందుకు సంబంధించిన సీఎం ఆర్ యఫ్ చెక్కులను మంత్రి టీజీ భరత్ ఆయన కార్యాలయంలో లబ్ధిదారులకు అందించారు. కర్నూలు నగరంలోని అశోక్ నగర్‌కు చెందిన మాధవికి రూ.4,00,400 చెక్కును అందించారు. అలాగే పఠాన్ నవాజ్ ఖాన్‌కు రూ.2,84,734, నూరున్నిసాకు రూ.95,790, షేక్ నజ్మీన్ (చైల్డ్), జ/శీ ఎన్. మాలిక్ బాషాకు రూ.1,53,930 ఆర్థిక సహాయం మంజూరైంది. నలుగురు లబ్ధిదారులకు కలిపి మొత్తం రూ.9,34,854 ఆర్థిక సహాయం అందింది.ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మంత్రి టీజీ భరత్ తెలిపారు. ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా నిలుస్తూ, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు.



# నంద్యాల మున్సిపల్ చైర్మెన్ రేసులో అభిరుచి మధు సతీమణి మాధవిలత.







**బిజెపి పెద్దల దృష్టికి తీసుకొని వెళ్లిన అభిరుచి మధు.**

**ఓసీ రిజర్వేషన్ ఖరారైతే బిజెపి కి కేటాయించాలని కోరిన నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు.**

**బిజెపి కి కేటాయిస్తే చైర్మెన్ పీఠం గెలిచి చూపిస్తామంటున్న బిజెపి శ్రేణులు.**

**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 25 ( నంది పత్రిక )** రాష్ట్రంలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలు వేడి పుట్టిస్తున్నాయి.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మున్సిపల్ ఎన్నికలు రావడం కూటమి అభ్యర్థులు పీఠం దక్కించుకోవడమే ధ్యేయంగా ప్రయత్నాలు ముమ్మరంగా సాగిస్తున్నారు.రాష్ట్రంలో 2024 ఎన్నికల్లో కలిసికట్టుగా కూటమి నేతలు కష్టపడి కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయడంతో హ్యాట్రిక్ కొట్టింది. గాడి తప్పిన పాలన ను అంచెలంచెలుగా అభివృద్ధి చేయడంలో బిజెపి ప్రభుత్వం ప్రధాన పాత్ర పోషించిన విషయం విదితమే.విశ్వ గురువు ప్రధాని మోదీ చేపడుతున్న అభివృద్ధి పనులు కూటమి ప్రభుత్వానికి కలిసి వచ్చింది.మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తుండటంతో ఎన్నికల్లో అభిరుచి మధు సతీమణి మాధవీలతను చైర్మెన్ అభ్యర్థిగా నిలబెట్టనున్నారు.ప్రభుత్వం రిజర్వేషన్లు ఖరారు చేస్తే బిజెపి కి అవకాశం కల్పించాలని బిజెపి పెద్దల దృష్టికి తీసుకొచ్చినట్టు తెలుస్తోంది.మరో వైపు బిజెపి అభ్యర్థికి అవకాశం కల్పిస్తే మున్సిపల్ చైర్మెన్ పీఠం సాధిస్తామని బిజెపి శ్రేణులు పేర్కొంటున్నారు.ఈ నేపథ్యంలో నంద్యాలలో చిన్న కార్య కర్తగా అభిరుచి మధు కొన్నేళ్ళు టీడీపీ లో కష్టపడి పని చేసి మంచి పేరు సంపాదించుకున్నారు.పార్టీ ఏదైనా పార్టీ ఇచ్చిన ప్రతి పని విజయవంతం చేసి అందరి దృష్టి ఆకర్షించారు. టీడీపీ పార్టీలో చురుకుగా పనిచేస్తూ 2019 ఎన్నికల్లో అభిరుచి మధు బిజెపి పార్టీలో చేరారు.నంద్యాలలో బిజెపి అంతంత మాత్రమే ఉన్న కాస్త సమయంలో అభిరుచి మధు నంద్యాల బిజెపి పార్టీ నీ భుజాలకు ఎత్తుకున్నారు.బిజెపి పెద్దలు చెప్పిన ప్రకారం ఒక ఆలోచన ఆయనకు,బిజెపి కి కలిసివచ్చింది.బిజెపి లో ఉన్న ప్రతి కార్యకర్తలతో సమావేశం నిర్వహించి నేను ఉన్నాను అంటూ భరోసా కల్పిస్తూ కార్యకర్తల్లో ఉత్సాహం నింపినారు.బిజెపి లో సామాన్య కార్యకర్తగా పనిచేస్తూ అంచెలంచెలుగా ఒకొక్క మెట్టు ఎక్కుతూ బిజెపి సత్తా నిరూపించడానికి అప్పటి రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి దేవి నంద్యాల కు పిలిపించి ఘన స్వాగతం పలికి బిజెపి పెద్దలు,కార్యకర్తలతో సమావేశం నిర్వహించి బిజెపి బలాన్ని చాటుకున్నారు.అభిరుచి మధు పార్టీ కోసం,కార్యకర్తల కోసం కష్టపడుతూనే సొంతంగా సేవా కార్యక్రమాల్లో తన వంతు సహాయం చేస్తూ ప్రజల్లో గుర్తింపు పొందారు.వ్యాపారాల్లో వచ్చే ఆదాయంలో కొంత మేర సేవా కార్యక్రమాలు, పేదలకు,విద్యార్థులకు,దేవాలయాలకు సహాయ సహకారాలు అందిస్తున్నారు.బిజెపి పెద్దల దృష్టిలో అభిరుచి మధు చేస్తున్న అంకితభావం తో చేస్తున్న పనికి అధిష్టానం ఏకంగా నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్ష పదవి అభిరుచి మధు కు కట్టబెట్టింది.అధ్యక్ష పదవి చేపట్టిన కొన్ని రోజుల్లోనే రాష్ట్రంలో బిజెపి లో మార్పులు చోటుచేసుకున్నాయి.రాష్ట్ర బిజెపి అధ్యక్షులుగా పి.వి.మాధవ్ ఎన్నికైన విషయం తెలిసిందే.ఆయన ఎన్నికైన తర్వాత రాష్ట్ర పర్యటనలో భాగంగా రాయలసీమ లో సమస్యలు,బిజెపి బలోపేతం చేయడానికి పర్యటనలు మొదలు పెట్టడం మొదటగా నంద్యాల నీ ఎంచుకోవడం తో అభిరుచి మధు ఏ పార్టీ నాయకు ఊహించని విధంగా ఘన స్వాగతం పలికారు.ఎన్నికలు ,పార్టీ బలోపేతం పై కలిసికట్టుగా పని చేయాలని జిల్లా లోని అన్ని ప్రాంతాలు తిరిగి బలోపేతం చేయడానికి మంచి నాయకుడు అభిరుచి మధు దొరకడం మీ ప్రాంత నాయకుల అదృష్టమని పేర్కొన్నారు.అప్పటి నుంచి అభిరుచి మధు జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో తిరుగుతూ కమిటీలు ఏర్పాటుచేస్తూ ప్రతి నియోజక వర్గంలో బిజెపి గ్రాఫ్ పెంచేందుకు కృషిచేశారు.గత ఎన్నికల్లో నంద్యాల అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు సిద్ధం అయిన కూటమి పెద్దలు టీడీపీ అభ్యర్థికి కేటాయించడంతో అభ్యర్థి విజయానికి కృషి చేశారు.రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు సమీపించడం నంద్యాలలో బిజెపి కి అన్ని వార్డుల్లో పట్టు ఉండడం ఖర్చుకు వెనకాడని అభిరుచి మధు ఆయన సతీమణి కి అవకాశం కల్పించాలని బిజెపి పెద్దల దృష్టికి తీసుకొచ్చారు.రిజర్వేషన్లు ప్రకటించి అవకాశం ఉంటే ఆయన సతీమణి మాధవీలతకు అవకాశం కల్పిస్తే మున్సిపల్ పీఠం గెలిచి సాధిస్తామని ఆయనతో పాటు బిజెపి శ్రేణులు సిద్ధగా ఉన్నారు. నంద్యాలలో అన్ని వార్డుల్లో పట్టు కలిగి అంగ బలం,అంగ బలం కలిగి అన్ని వర్గాల ప్రజలతో మంచి స్నేహభావ సంబంధాలు,భరోసా కల్పించే నాయకుడు,సేవా కార్యక్రమాలు,దాన ధర్మాల్లో ముందు ఉండే నాయకుడుగా అభిరుచి మధు పేరు తెచ్చుకున్నారు.నంద్యాలలో ఇప్పటివరకు అన్ని పార్టీలకు అవకాశం కల్పించినట్టే బిజెపి కి అవకాశం కల్పిస్తారని ఆశిద్దాం.



## 45 రోజుల చికిత్సతో స్పృహలోకి వచ్చిన యువతి

### కర్నూలు జి జి హెచ్ లో మల్టీడిసిప్లినరీ వైద్య బృందం సమన్వయంతో విజయవంతమైన చికిత్స



**కర్నూలు సిటీ నందిపత్రిక** బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై, శస్త్రచికిత్స అనంతరం ఇంట్యూబేషన్‌తో కూడిన వెజిటేటివ్ స్టేట్‌లో ఉన్న 18 ఏళ్ల యువతికి కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో (జి జి హెచ్ ) అత్యంత శ్రద్ధతో అందించిన చికిత్సతో స్పృహ తిరిగి రావడంతో వైద్యులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.గార్గేయపురానికి చెందిన రేష్మ, ఐ/శ్రీ కలీల్ బాషా 15-07-2026న బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై శస్త్రచికిత్స అనంతరం జి జి హెచ్ కు వచ్చింది. అనంతరం ఎం యస్ -5 విభాగంలో డా. మాధవి శ్యామల, ఎం యస్ , ప్రొఫెసర్ పర్యవేక్షణలో చికిత్స పొందింది. ఆర్ ఐ సి యు లో రోగికి నిరంతర వైద్య పర్యవేక్షణతో పాటు వివిధ విభాగాల వైద్యుల సమన్వయంతో మల్టీడిసిప్లినరీ విధానంలో చికిత్స అందించారు. సర్జరీ యూనిట్‌కు చెందిన డా. మాధవి శ్యామల, డా. చంద్రారెడ్డి, డా. కార్తీక్, అనస్థీషియా విభాగానికి చెందిన డా. శివ నాయక్, డా. మురళి ప్రభాకర్ తో పాటు న్యూరాలజీ, జనరల్ మెడిసిన్ విభాగాల వైద్య బృందాలు చికిత్సలో భాగస్వామ్యమయ్యాయి.ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వరులు, (ఎం యస్ , ఆర్థోపెడిక్స్) పర్యవేక్షణలో రోగికి అవసరమైన వైద్య సేవలు, మందులు నిరంతరాయంగా అందేలా చర్యలు తీసుకున్నారు. చికిత్సలో భాగంగా అల్బుమిన్, సెలమైన్ తదితర ఖరీదైన మందులను కూడా అవసరానికి అనుగుణంగా అందించారు.సుమారు 45 రోజుల పాటు ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం రేష్మకు స్పృహ తిరిగి రావడంతో ఆమె ఆరోగ్య పరిస్థితిలో గణనీయమైన మెరుగుదల కనిపించింది. అనంతరం 15-09-2026న వైద్యుల సూచనల మేరకు ఆమెను డిశ్చార్జ్ చేశారు. ప్రస్తుతం రోగి తదుపరి వైద్య పరీక్షలు మరియు ఆరోగ్య పరిస్థితి సమీక్ష కోసం శుక్రవారం ఆసుపత్రికి రాగా, వైద్యులు ఆమె ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. అవసరమైన చికిత్సను కొనసాగిస్తూ, వైద్యులు సూచించిన మందులు, జాగ్రత్తలు క్రమం తప్పకుండా పాటించాలని కుటుంబ సభ్యులకు సూచించారు.

## నంది బజాజ్ అధినేత చింత సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు



**సిరివెళ్ల (నంది పత్రిక)** నంద్యాల ప్రధమనంది దగ్గర గల నంది బజాజ్ షోరూం నందు చింత సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ యొక్క జన్మదిన వేడుకలు తదానంతరం సిరివెళ్ల మండల పరిధిలోని వీరారెడ్డి పల్లె అంగన్వాడి సెంటర్లో పిల్లలకు స్వీట్లు బిస్కెట్లు పంచిపెట్టారు.పలు సేవా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో నంది బజాజ్ అధినేత చింత సుదర్శన్ రెడ్డి గారికి స్టాఫ్ అందరు కలిసి జన్మదిన వేడుకలు తెలియజేయడం జరిగింది. ఆయన అభిమానులు జీరెడ్డి చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ నంది బజాజ్ షోరూం ఎండి ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని స్వామివారికి పూజలు నిర్వహించి తదానంతరం చిన్న పిల్లలకి స్వీట్లు మరియు బిస్కెట్లు ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.

## విద్యార్థులకు ఆల్బెండ జోల్ మాత్రలు పంపిణీ



**చాగలమర్రి సెప్టెంబర్ 25 నంది పత్రిక** చాగలమర్రి మండలం నగళ్లపాడు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో డీవార్మింగ్ డే సందర్భంగా శుక్రవారం విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసినట్లు ప్రధానోపాధ్యాయుడు సయ్యద్ దావూద్ తెలిపారు. వైద్య సిబ్బంది భాగ్యలక్ష్మి, ఆశా వర్కర్ స్వాతి లు పాఠశాలలోని విద్యార్థులకు నులి పురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు మింగించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది ఈ మాత్రల ఉపయోగం గురించి విద్యార్థులకు వివరించారు.

## శిక్షణలో ఉన్న పోలీసులకు సంక్షేమ సమాచార దీపికల పుస్తకాలను అందజేసిన డీఎస్పీ (డీటీసీ వైస్ ప్రిన్సిపల్) దుర్గాప్రసాద్



**కర్నూలు సిటీ నందిపత్రిక** కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా పోలీసు శిక్షణ కేంద్రంలో శిక్షణ లో ఉన్న ట్రైనీ పోలీసులకు డీఎస్పీ (డీటీసీ వైస్ ప్రిన్సిపల్) దుర్గాప్రసాద్ ' పోలీసు సంక్షేమ సమాచార దీపిక' పుస్తకాలను శుక్రవారం అందజేశారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఐపిఎస్ ఆదేశాలతో పోలీస్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన ఈ పోలీసు సంక్షేమ సమాచార దీపికలో పోలీసు సేవా నిబంధనలు, జీవోలు ఉన్నాయి. నూతనంగా పోలీసు విధుల్లోకి చేరబోతున్న ట్రైనీ పోలీసులకు ఇది ఎంతో ఉపయోగకరమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు , పోలీసు శిక్షకులు, ఇతర అధికారులు, ట్రైనీ పోలీసులు పాల్గొన్నారు.

## కల్లూరు అర్బన్ లో రూ 4.11 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు

### శిలాఫలకం ఆవిష్కరించిన ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి



**కర్నూలు సిటీ నంది పత్రిక** కల్లూరు అర్బన్ 19, 20, 21వ వార్డ్ లలో జోహారపురం 60 అడుగుల రోడ్, ఆయేషా నగర్, స్కేబుల్డ్ స్కూల్, అరుంధతి నగర్, పార్థసారథి నగర్ మెయిన్ రోడ్ నందు సీసీ రోడ్లు, సీసీ డ్రెయిన్ లు, బీటీ రోడ్లకు రూ 4 కోట్ల 11 లక్షల 81 వేలు (411,81) విలువ గల నిధులతో భూమి పూజ చేసి శిలాఫలకాలను పాణ్యశ్రీ నియోజకవర్గం ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమంలో ఏపీ విశ్వ బ్రాహ్మణ కార్పోరేషన్ చైర్మన్ కే పార్వతమ్మ, మార్కెట్ మాజీ యార్డ్ చైర్మన్, కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి, ప్రభాకర్ యాదవ్, బ్రాహ్మణ పల్లె నాగిరెడ్డి, రాఘవేంద్ర రెడ్డి, పల్లె రఘునాథ్ రెడ్డి, కృష్ణ యాదవ్, చాంద్ బాషా, లక్ష్మణ్, గంగాధర్, భరత్ నాయక్, శ్రీకాంత్, మున్సిపల్ అధికారులు కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వందేమాతరం సామూహిక గీతాలాపన

### వందేమాతరం కేవలం గీతం కాదు.. ప్రతి భారతీయుని ప్రాణం: రిటైర్డ్ జడ్జి శివప్రసాద్

### దేశభక్తి భావనను ప్రతి ఒక్కరిలో పెంపొందించుకోవాలి



**వెలుగోడు, సెప్టెంబర్ 26 (నంది పత్రిక)**:వందేమాతరం గీతం 150వ జయంతిని పురస్కరించుకుని 'నమామి భారతంవిద్యాభారతి అఖిల భారతీయ విద్యా సంస్థ' ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా సామూహిక వందేమాతరం గీతాలాపన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం శ్రీ సాయి మందిరంలో ఘనంగా నిర్వహించారు. శ్రీ సరస్వతి శిశు మందిర్ నిర్వహించిన కార్యక్రమంలో ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన రిటైర్డ్ జడ్జి శివప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరుకాగా, మాజీ ఎంపీపీ . సీతాలక్ష్మమ్మ అధ్యక్షత వహించారు. మొదట జ్యోతి ప్రజ్వలన, ధ్వజారోహణ, జాతీయ గీతాలాపన. అనంతరం వందేమాతరం గీతం ప్రాధాన్యత, స్వాతంత్ర్య ఉద్యమంలో దాని పాత్రపై ప్రసంగాలు జరిగాయి.

**పూర్వీకుల త్యాగాలను స్మరించుకోవాలి** మాజీ ఎంపీపీ అన్నారపు సీతమ్మ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎంతోమంది పూర్వీకులు తమ ప్రాణాలను సైతం త్యాగం చేశారని గుర్తుచేశారు. వారి త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాతావరణంలో జీవిస్తున్నామని అన్నారు. స్వాతంత్ర్యం కాపాడుకోవడంతో పాటు దేశ ఐక్యత, సమగ్రతను పరిరక్షించాల్సిన బాధ్యత నేటి తరంపై ఉందని పేర్కొన్నారు.

**స్వాతంత్ర్య పోరాటానికి ఊపిరి పోసిన మహామంత్రం:** ముఖ్య అతిథి రిటైర్డ్ జడ్జి శివప్రసాద్ మాట్లాడుతూ వందేమాతరం గీతం ఔన్నత్యం, ప్రాధాన్యతను వివరించారు. 1875లో బంకించంద్ర చటోపాధ్యాయ రచించిన వందేమాతరం గీతానికి 150 సంవత్సరాలు పూర్తయ్యాయని చెప్పారు. ఈ గీతం కేవలం ఒక పాటగా చూడకూడదని, భారత స్వాతంత్ర్య పోరాటంలో ప్రజల్లో దేశభక్తి, జాతీయ చైతన్యాన్ని రగిలించిన ప్రేరణాత్మక గీతంగా నిలిచిందని అన్నారు.బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన అనేకమంది స్వాతంత్ర్య సమరయోధుల నోట వందేమాతరం నినాదం మార్మోగిందని తెలిపారు. వందేమాతరం అనే పదమే దేశభక్తి భావనను ప్రతి భారతీయుడిలో మేల్కొల్పే శక్తిని కలిగి ఉంటుంది.

**'వందేమాతరం' అంటే.. అమ్మ నీకు వందనం** అని అర్థమని శివప్రసాద్ వివరించారు. భారతదేశాన్ని కన్నతల్లిగా భావించి గౌరవించడం, దేశం పట్ల బాధ్యతను కలిగి ఉండటం అనే భావనను ఈ గీతం ప్రతి ఒక్కరిలో పెంపొందిస్తుందని అన్నారు. దేశభక్తి ప్రతి భారతీయుడి హృదయంలో ఉండాలని, దేశం పట్ల బాధ్యతాయుతమైన భావనతో ముందుకు సాగాలని సూచించారు. వందేమాతరం గీతంలోని ప్రతి పదానికి ఉన్న భావం, దేశభక్తి, మాతృభూమిపై గౌరవం వంటి అంశాలను ఆయన వివరించారు. అనంతరం హాజరైన వారందరితో కలిసి సామూహికంగా వందేమాతరం గీతాన్ని ఆలపించారు. దీంతో శ్రీ సాయి మందిర ప్రాంగణం దేశభక్తి నినాదాలతో మార్మోగింది.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జనార్దన్ రెడ్డి, ఎం. భాస్కర్ రెడ్డి, యాదాటి రవీంద్రుడు, జి. రామలింగారెడ్డి, రాఘవరావు, లాలం సుధాకర్, పార్థసారథి రెడ్డి, కృష్ణార్జున రెడ్డి, వీరబ్రహ్మం, మురళీకృష్ణ, తులసి నాయక్ ఇతరులతో పాటు శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, భక్తులు, పట్టణ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 19 వార్డులో అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ కార్యక్రమం లో పాల్గొన్న ఏపీ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్పర్సన్ కమ్మరి పార్వతమ్మ



**కర్నూలు సిటీ నందిపత్రిక** కల్లూరు అర్బన్ 19వ వార్డ్ లో పలు అభివృద్ధి పనులలో భాగంగ రూ 4 కోట్ల11 లక్షల 81 ల నిధులతో సిసి రోడ్లు,సీసీ డ్రెయిన్ లు,బీటీ రోడ్లకు భూమి పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న పాణ్యం ఎమ్మెల్యే, నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ మరియు 19 వార్డు ఇన్చార్జి ప్రభాకర్ యాదవ్, మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ పెరుగు పురుషోత్తం రెడ్డి టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తో నే ఆత్మకూరు మున్సిపాలిటీ అభివృద్ధి

### ఆత్మకూరు మున్సిపాలిటీ త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం.



**నంది పత్రిక ఆత్మకూరు** నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మున్సిపాలిటీ అభివృద్ధి కొరకు140 కోట్లతో సమగ్ర త్రాగునీటి సరఫరా అభివృద్ధి పథకానికి భూమిపూజ చేసి, పనులుప్రారంభించిన .శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి .గడిచిన రెండేళ్లలో రూ.200 కోట్లతో ఆత్మకూరు మున్సిపాలిటీలో అభివృద్ధి పనులుత్రాగునీరు, రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణం వంటి అనేక అభివృద్ధి పనులు చేపట్టాం. ఎన్డీయేకూటమిప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి పనులతో స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల ముందుకు వెళ్తాం..అధికారంలో ఉన్నప్పుడు అహంకారంతో ప్రజలను గాలికి వదిలేసి, ఒక్క పని కూడా చెయ్యని వైసీపీ నేతలు ఏ మొఖం పెట్టుకొని ఎన్నికల్లో పోటీ చేస్తారు. రెండేళ్లలో పనులు పూర్తి చేసి ఆత్మకూరు మున్సిపాలిటీలో 10వేల గృహాలకు త్రాగునీరు అందిస్తాం. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు యుగంధర్ రెడ్డి బిజెపి నాయకురాలు షబానా ఎమ్మార్వో రత్న రాధిక మున్సిపల్ కమిషనర్ బేబీ టిడిపి ఆత్మకూరు మండల అధ్యక్షుడు రవీంద్రబాబు సీనియర్ నాయకుడు శివ ప్రసాద్ రెడ్డి టిడిపి మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# నూనెపల్లి రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణ సాధనకై ఉద్యమం.

**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 25 ( నంది పత్రిక )** రాజకీయాలకు, కులమతాలకు అతీతంగా వందలాదిమంది పాల్గొని, పుట్టిన ఊరు రుణం తీర్చుకుందాం అని, రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణం సాధిద్దామని నూనెపల్లి శివాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొని ముక్తకంఠంతో తీర్మానించారు. వంద సంవత్సరాలకు పైగా చరిత్ర ఉన్న నూనెపల్లె ప్రాంతంలో అనేక వ్యాపార సంస్థలు బెన్నీ కంపెనీ, మార్కెట్ యార్డు, ప్రభుత్వ ఆసుపత్రి లాంటి ప్రాంతాలు ఉండి విశాలమైన వీధులతో నిత్యం కళకళలాడుతూ ఉండేదని, రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం వల్ల అది కుగ్రామంగా మారిపోయిందని, అయినప్పటికీ 30 గ్రామాల నుంచి రైల్వే ట్రాక్ ను దాటి వేలాదిమంది ఈ ప్రాంతానికి రావడం వల్ల ప్రజల జీవన ఉపాధి కొనసాగుతున్నదని, కొత్తగా ఏర్పాటు చేసే రెండవ రైల్వే ట్రాక్ వల్ల భవిష్యత్తులో ఈ ప్రాంతం పూర్తిగా కుగ్రామంగా మారిపోయే పరిస్థితి ఉందని అందుకే రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణం జరగాలని, గత ఏడు సంవత్సరాలుగా ప్రయత్నం చేస్తున్నప్పటికీ, ఆ ప్రయత్నాలు విఫలం అయినాయని, ప్రస్తుతం గుంటూరు రైల్వే డివిజనల్ మేనేజర్ గారు ఈ ప్రాంతంలో రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మిస్తామని, అయితే రాష్ట్ర ప్రభుత్వము స్థల సేకరణ చేసి ఇవ్వాలని కలెక్టర్ కు లెటర్ పంపడం జరిగినది. ఆ విషయంలో స్థానిక మంత్రివర్యులు ఫరూక్ అలాగే పార్లమెంటు సభ్యురాలు బైరెడ్డి శబరి ఈ విషయంలో జోక్యం చేసుకొని త్వరగా నష్టపరిహార అంచనా వేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపమని అధికారులను చెప్పి ఉన్నారని, అయినప్పటికీ ఇప్పటికీ 10 మాసాలుగా అందులో ఎలాంటి పురోగతి లేకపోవడం దురదృష్టకరమని, వందేమాతరం స్ఫూర్తితో మన ఊరు ఋణం తీర్చుకుందాం అనేటువంటి పట్టదలతో ఈరోజు శివాలయంలో అన్ని వర్గాల ప్రజలు వందలాది మంది పాల్గొని ఇక ఉద్యమాన్ని ప్రారంభించాలని, ఆ ఉద్యమం 28.9.2026 నుంచి నిరవధిక రిలే నిరాహార దీక్షలు ప్రారంభించాలని ఈ రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణం జరిగేంతవరకు ఆ ఉద్యమాన్ని కొనసాగింపు క్రమంలో అనేక ఉద్యమ పరిణామాలకు ప్రజాప్రతినిధులే బాధ్యత వహించాల్సి వస్తుందని నూనెపల్లె ప్రజలు ఈ సమావేశంలో హెచ్చరిస్తూ తీర్మానించడం జరిగింది.



# రిజిస్ట్రేషన్ లేకుండా రైతులు స్వాధీనంలో ఉన్న భూములకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా చర్యలు







## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 25 నంది పత్రిక** పశ్చిమ గోదావరి జిల్లా మొగల్తూరు మండలం కాళీపట్నం,రిజిస్ట్రేషన్ లేకుండా చాలా కాలంగా రైతులు స్వాధీనంలో ఉన్న భూములకు శాశ్వత పరిష్కారం చూపే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. శుక్రవారం మొగల్తూరు మండలం కాళీపట్నం భూములకు సంబంధించి జగన్నాధపురం పాతపాడు కాళీపట్నం వెస్ట్ గ్రామాలలో ఆమె పర్యటించారు. కాళీపట్నం భూములువివరాల పరిశీలన నిమిత్తం నియమించిన బృందాల పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయా గ్రామాలలో భూములలో ఉన్న రైతులు వద్ద నుండి బృందాలు సేకరిస్తున్న వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. భూములకు సంబంధించిన హక్కు పత్రాలు ఇతర ఆధారాల పరిశీలన తదితర అంశాలను ఆమె పరిశీలించారు. అనంతరం కాళీపట్నం వెస్ట్ గ్రామంలో రైతు సేవా కేంద్రం సందర్శించి రైతులు నుండి వివరాలను సేకరిస్తున్న బృందాలతో మాట్లాడారు. భూములకు సంబంధించిన హక్కుల పత్రాలు అందుబాటులో ఉన్న ఇతర ఆధారాలను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. భూ వివరాలు సేకరణలో ఏటువంటి పొరపాట్లకు అవకాశం లేకుండా అత్యంత జాగ్రత్తగా చేయాలని అధికారులకు ఆమె దిశ నిర్దేశం చేశారు. చాలా కాలంగా రిజిస్ట్రేషన్ లేకుండా రైతులు స్వాధీనంలో ఉన్న భూములు కు పరిష్కారం చూపే ప్రక్రియలో భాగంగా నిర్వహిస్తున్న ఈ సర్వే పత్రాల సేకరణ నిబంధనలకు అనుగుణంగా నిష్పక్షపాతంగా పారదర్శకతతో చేయాలని అధికారులతో అన్నారు.

భూములకు సంబంధించిన యజమానులు, రైతులు, తమ వద్ద ఉన్న హక్కు పత్రాలు పాత రికార్డులు ఇతర సంబంధిత ఆధారాలను అధికారులకు అందించి సర్వే పరిశీలన ప్రక్రియకు పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. ఈ సందర్భంలో నరసాపురం రెవిన్యూ డివిజనల్ అధికారి దాసిరాజు, తాహసిల్దార్ షేక్ మహమ్మద్ ఫరూక్, సంబంధిత డీటీలు, మండల సర్వేలు, వీఆర్వోలు సిబ్బంది, రైతులు, తదితరులు ఉన్నారు.

# భీమవరంలో నూతన జిల్లా పరిషత్ కార్యాలయం అత్యంత వైభవంగా ప్రారంభం







## ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 25 నంది పత్రిక** నేడు సెప్టెంబర్ 25 నుండి అధికారికంగా ప్రారంభమైన నూతన జెడ్పీ పాలన. 30 మంది సిబ్బందితో తాత్కాలికంగా భీమవరం పాత బస్టాండ్ వద్ద పంచాయతీరాజ్ కార్యాలయం ఏర్పాటు. జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సీఈవో ఛాంబర్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు చేతుల మీదుగా జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ ఛాంబర్ ప్రారంభం. పశ్చిమ గోదావరి జిల్లా ప్రజల సౌలభ్యం కోసం భీమవరం హెడ్‌క్వార్టర్‌గా నూతన జిల్లా పరిషత్ కార్యాలయం శుక్రవారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. భీమవరం పాత బస్టాండ్ వద్ద పంచాయతీరాజ్ కార్యాలయం మొదటి అంతస్తులో ఏర్పాటు చేసిన ఈ తాత్కాలిక కార్యాలయంలో తొలుత అధికారిక శిలాఫలికాన్ని ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సీఈవో ఛాంబర్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించగా, స్థానిక శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారి అయిన జిల్లా కలెక్టర్ ఛాంబర్‌ను రిబ్బన్ కట్ చేసి అధికారికంగా ప్రారంభించారు. గత ఉమ్మడి జిల్లా పరిషత్ పాలకవర్గం పదవీకాలం సెప్టెంబర్ 24తో ముగియడంతో, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సెప్టెంబర్ 25 నుండి నూతన జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పదవీ బాధ్యతలు స్వీకరించారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరిగి, నూతన బాడీ ఏర్పడే వరకు కలెక్టర్ ఆధ్వర్యంలోనే జెడ్పీ పరిపాలన కొనసాగుతుంది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, జిల్లాల విభజన జరిగి నాలుగున్నర ఏళ్లు గడిచినా ఇప్పటివరకు జిల్లా పరిషత్ కార్యాలయం ఏలూరులోనే ఉమ్మడిగా కొనసాగిందని, నేడు భీమవరంలో నూతన జెడ్పీ ఏర్పాటు కావడం జిల్లా అభివృద్ధికి శుభసూచకమని అన్నారు. ఈ కార్యాలయానికి 30 మంది సిబ్బందిని నియమించామని, వీరంతా అధికారులకు, ప్రజాప్రతినిధులకు, ప్రజలకు అందుబాటులో ఉండేలా వెంటనే తమ నివాసాలను కుటుంబ సమేతంగా భీమవరానికి మార్చుకోవాలని ఆదేశించారు. అధికారులు సమన్వయంతో పనిచేసి పశ్చిమ గోదావరి జిల్లాను మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షించారు. నూతన జిల్లా పరిషత్ ఏర్పాటుతో గ్రామీణ ప్రాంతాల ప్రజలకు పాలన మరింత దగ్గరైందని, ఎలాంటి ఆలస్యం జరగకుండా, పూర్తి పారదర్శకతతో సేవలు అందించాలన్నారు. జిల్లా పరిషత్ నిధులతో అభివృద్ధిలో ఉన్న పశ్చిమగోదావరి జిల్లాను మరింతగా అభివృద్ధి చేసేందుకు తోడ్పడుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్, ఉండి శాసనసభ్యులు రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ, 99 ఏళ్ల క్రితం ప్రారంభమైన ఉమ్మడి జెడ్పీ ఇప్పుడు విభజన జరిగి భీమవరానికి రావడం సంతోషకరమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నేటి నుండి 28 కొత్త జిల్లా పరిషత్‌లు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. భీమవరంలో జెడ్పీ శాశ్వత భవన నిర్మాణానికి వీలుగా, రాబోయే మూడు నెలల లోపు స్థల సేకరణ పూర్తి చేసి శంకుస్థాపన చేసేలా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపాలని ఆయన అన్నారు. భీమవరం స్థానిక శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నాయకత్వంలో రాష్ట్రం సృజనాత్మకమైన ఆలోచనలతో ముందుకు వెళ్తోందన్నారు. జెడ్పీ కార్యాలయంతో పాటు జిల్లా హెడ్‌క్వార్టర్‌లోని అన్ని ప్రభుత్వ శాఖలు ఒకే చోట ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ లో ఉండేలా 20 నుండి 25 ఎకరాల స్థలాన్ని సేకరించేందుకు స్థానికంగా సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు. అలాగే, భీమవరం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయ ఏర్పాటుకు కూడా కలెక్టర్ చొరవ చూపాలని కోరారు. గతంలో జిల్లా శివారు ప్రాంతాలైన పేరుపాలెం వంటి గ్రామాల ప్రజలు ఏలూరు జిల్లా పరిషత్ కార్యాలయంకు వెళ్లాలంటే ఇబ్బంది పడేవారని, ఇప్పుడు భీమవరంలో జెడ్పి ఏర్పాటు కావడం వల్ల కేవలం 30 నిమిషాల నుండి గంట వ్యవధిలోనే జెడ్పీ సేవలు అందుతాయని వివరించారు. పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ పనితీరుపై రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రశంసలు కురిపించారు. జిల్లా ప్రగతికి సంబంధించిన ఏ ఫైల్ అయినా ఆలస్యం కాకుండా, తక్షణమే పరిశీలించి ఆమోదం తెలిపే సమర్థురాలైన కలెక్టర్ అక్కడ ఉన్నారని కొనియాడారు. ఆమె సమర్థవంతమైన నాయకత్వంలో పశ్చిమగోదావరి జిల్లా అన్ని రంగాలలో చక్కటి అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఉంగుటూరు శాసనసభ్యులు పచ్చమట్ల ధర్మరాజు మాట్లాడుతూ, పరిపాలనా సౌలభ్యం కోసం నూతన జెడ్పీ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. జెడ్పీ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ కు గ్రామాల్లో ముఖ్యంగా తాగునీటి సౌకర్యం, డ్రైనేజీ వ్యవస్థల ఆధునికీకరణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భీమవరం ఏఎంసి చైర్మన్ కలిదిండి సుజాత, కృష్ణ బలిజి కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జుత్తిగ నాగరాజు, డిపిఓ వై దోసి రెడ్డి, జిల్లా స్వచ్ఛ గ్రామం స్వచ్ఛ వార్డు శాఖ అధికారి వెంకటలక్ష్మి వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# 581 మంది పోలీసు కానిస్టేబుళ్ల పాసింగ్ అవుట్ పరేడ్







## నూతన చట్టాలు, సైబర్ క్రైమ్‌పై ప్రత్యేక శిక్షణ క్రమశిక్షణ, నిజాయితీతో ప్రజలకు సేవ చెయ్యాలి రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**తిరుపతి,బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 25: నంది పత్రిక** తిరుపతి జిల్లాలోని పోలీస్ ట్రైనింగ్ కాలేజీ (పీటీసీ)లో శిక్షణ పూర్తి చేసుకున్న 581 మంది స్టైపెండరీ క్యాడెట్ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్ల (ఎస్ సి టి పి సి) పాసింగ్ అవుట్ పరేడ్ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి వెంకట మణి ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తిరుపతి జిల్లా



ఎస్పీ సుబ్బారాయుడు, పీటీసీ అధికారులు, పోలీసు శాఖ ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీటీసీ ప్రిన్సిపాల్ ఎం. మహేష్ కుమార్ మాట్లాడుతూ.. శిక్షణలో భాగంగా నూతనంగా అమల్లోకి వచ్చిన భారతీయ న్యాయ సంహిత ( బి ఎన్ ఎస్), భారతీయ నాగరిక సురక్షా సంహిత ( బి ఎన్ ఎస్ ఎస్ ), భారతీయ సాక్ష్య అధినియమం( బి ఎస్ ఏ) తదితర నూతన క్రిమినల్ చట్టాలపై శిక్షణార్థులకు సమగ్ర అవగాహన కల్పించినట్లు తెలిపారు. అలాగే పోక్సో చట్టం, ఎస్సీ/ఎస్టీ చట్టం, ఐటీ యాక్ట్, స్పెషల్ అండ్ లోకల్ లాస్, సి సి టి ఎన్ ఎస్ తదితర అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లు పేర్కొన్నారు.

**శారీరక దారుఢ్యం నుంచి సైబర్ క్రైమ్ వరకు..** పోలీసు విధుల్లో కీలకమైన ఫిజికల్ డ్రిల్, పరేడ్, ఆయుధాల వినియోగం, ఫైరింగ్‌తో పాటు శారీరక దారుఢ్యం, క్రమశిక్షణ, సమయపాలన, బృంద స్ఫూర్తిపై శిక్షణ ఇచ్చారు. ట్రాఫిక్ నిబంధనలు, ట్రాఫిక్ నియంత్రణ, సైబర్ క్రైమ్, ఆధునిక పోలీసింగ్ విధానాలు, సాంకేతిక పరిజ్ఞానంపైనా అవగాహన కల్పించారు. సాంకేతిక ఆధారిత నేరాలను గుర్తించడం, దర్యాప్తు చేయడం, పోలీసింగ్‌లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించడంపై ప్రత్యేక దృష్టి సారించారు.

**ఇప్పటివరకు 6 వేల మందికి శిక్షణ** రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందికి నాణ్యమైన శిక్షణ అందించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇప్పటివరకు సుమారు 6 వేల మంది పోలీసు సిబ్బందికి శిక్షణ అందించినట్లు పేర్కొన్నారు. నూతన చట్టాలతో పాటు సాంకేతిక, ప్రాక్టికల్ అంశాలకు శిక్షణ కార్యక్రమాల్లో ప్రాధాన్యం ఇస్తున్నట్లు వివరించారు.

**రేపటి నుంచి విధుల్లోకి 581 మంది** శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన 581 మంది ఎస్సీ టి పి సి లు రేపటి నుంచి తమకు కేటాయించిన విధుల్లో చేరనున్నట్లు అధికారులు తెలిపారు. శిక్షణలో నేర్చుకున్న నూతన చట్టాలు, సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక పోలీసింగ్ విధానాలు, ప్రాక్టికల్ నైపుణ్యాలను విధి నిర్వహణలో సమర్థంగా వినియోగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు ప్రజల సమస్యలను సానుభూతితో విని చట్టపరమైన పరిధిలో వేగంగా స్పందించాలని, క్రమశిక్షణ, నిబద్ధత, నిజాయితీ, సేవాభావంతో విధులు నిర్వహించి పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని నూతన కానిస్టేబుళ్లకు అధికారులు సూచించారు.



# సహకార సంఘంలో భీమా ఆపదలో ధీమా : కొండమడుగుల



**శిరివెళ్ల (నంది పత్రిక):** రైతు సేవ పరస్పర సహకార సంఘ సొసైటీలలో సభ్యత్వం కలిగి ఆకౌంటు ఉన్న ఖాతాదారులకు భీమా వర్తిస్తుందని ఆపదలో ఒక ధీమాగా అండగా నిలుస్తుందని శిరివెళ్ల సహకార సంఘ సొసైటీ చైర్మన్ కొండమడుగుల శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శిరివెళ్ల మండల కేంద్రంలోని సహకార సంఘం నందు పంట రుణం తీసుకున్న రైతు సగ్గెల ప్రసాద్ 2026 మే నెలలో ప్రమాదవశాత్తు మరణించడం జరిగిందన్నారు. అనుకోకుండా జరిగిన ప్రమాదంలో ప్రసాద్ మృతి చెందడంతో సహకార సంఘం తరపున చైర్మన్ కొండమడుగుల శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా మృతుడి కి నామినీగా ఉన్న బాదిత కుటుంబానికి 2 లక్షల ప్రమాద బీమా అందజేయడం జరిగిందని తెలియజేశారు. సహకార సంఘం సొసైటీలో సభ్యత్వం కలిగి సహకార బ్యాంకులో అకౌంట్ ఉండి క్రమం తప్పకుండా లావాదేవీలు జరుపుతూ పంట రుణాలు సకాలంలో చెల్లిస్తూ ఉన్న సహకార సంఘ సభ్యులకు భీమా వర్తిస్తుందని తెలియజేశారు. బ్రాంచ్ మేనేజర్ మరియు బ్రాంచి సూపర్వైజర్ సుబ్బరాయుడు మరియు సహకార సంఘం సీఈఓ ఎం మహబూబ్ బేగ్, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి నేరుగా వినతులను స్వీకరించి పరిష్కరించిన కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి



**కర్నూలు సిటీ నందిపత్రిక** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి ఆదేశాల మేరకు శుక్రవారం కోడుమూరు నియోజక వర్గం శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి తన నివాసం నందు నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో నియోజకవర్గం నలుమూలల నుంచి విచ్చేసిన వివిధ వర్గాల ప్రజల నుంచి వచ్చిన సమస్యలపై ఎమ్మెల్యే ప్రత్యక్షంగా అర్జీలు స్వీకరించారు అర్జీలను పరిశీలించి సంబంధిత అధికారులతో ఫోన్‌లోనే మాట్లాడి కొన్ని సమస్యలకు తక్షణ పరిష్కారం అందించారు. మరికొన్ని సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# ఇంటి స్థలం కోసం దరఖాస్తు చేసుకోండి -తహసిల్దార్ ఉమారాణి



**కొత్తపల్లి – నంది పత్రిక** : గ్రామీణ ప్రాంతాల్లోని ఇంటి స్థలం లేని వారు అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని మండల తహసిల్దార్ ఉమా రాణి అన్నారు . శుక్రవారం కొత్తపల్లి మండల పరిధిలోని కొక్కెరంచ పొలిమేర, గువ్వలకుంట్ల గ్రామాలలో ఇంటి స్థలం లేఅవుట్లను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం ఖాళీగా ఉన్న ప్లాట్లు, గతంలో ఇచ్చిన ప్లాట్లు ఎన్ని అనే అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ప్రభుత్వ నిబంధనల మేరకు ఇంటి స్థలం లేని అర్హులైన వారందరూ ఇంటి స్థలం కోసం దరఖాస్తులను స్థానిక స్వర్ణ గ్రామ వార్డు సచివాలయాలలో ఎవరికి వారు దరఖాస్తు చేసుకోవాలని వెల్లడించారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వా నిబంధనల మేరకు గ్రామీణ స్థాయిలో 3 సెంట్లు ఇంటి స్థలం ఇవ్వడానికి అవసరమైన స్థలం కోసం క్షేత్రస్థాయిలో స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు చంద్రశేఖర్ అశోక్ కుమార్ లు పాల్గొన్నారు

# వి అర్ ఏ ల డిమాండ్లపై ప్రభుత్వం స్పందించాలి.




**శిరివెళ్ల (నంది పత్రిక)** : సిరివెళ్ల మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట వి ఆర్ ఏ లు నిరసన కార్యక్రమాన్ని ఉధృతం చేశారు. రాష్ట్ర సహాయకుల సంఘం జేఏసీ పిలుపుమేరకు వారు గత కొద్ది రోజుల నుండి చేస్తున్న ఆందోళన కార్యక్రమాలలో భాగంగా ఆయా గ్రామాలలోని నలుమూలల నుండి గ్రామ రెవెన్యూ సహాయకులు తరలివచ్చి ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు. పే స్కేలు అమలు చేయాలని, నామిని విఆర్ఏలను రెగ్యులర్ చేయాలని, వన్ టైం సెటిల్మెంట్ గా గ్రేడ్ 2 పదోన్నతి కల్పించాలని అటెండర్, నైట్ వాచ్మెన్, డ్రైవర్ పోస్టుల ప్రమోషన్ కోట 70% పెంచాలని డిమాండ్ చేశారు. సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాములేటి, ఉపాధ్యక్షులు మాలి, కార్యదర్శి ముని ట్రెజరీ మస్తాన్, చెన్నూరు తిరుపాలు, కోనేటి తిరుపాలు, సాహెల్ టీ సాగర్ , నరసమ్మ తదితర వీఆర్ఏలు పాల్గొని న్యాయబద్ధమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని కోరారు.

# హెచ్ఐవీ నివారణకు 95 శాతం లక్ష్యాల సాధనపై ప్రత్యేక దృష్టి....

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం బ్యూరో చీఫ్ సెప్టెంబరు 25 నంది పత్రిక** హెచ్ఐవీ వ్యాధి నియంత్రణ, నివారణకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు సమన్వయంతో పనిచేయాలని నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ అథారిటీ డైరెక్టర్ జనరల్ సూచించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, రాజస్థాన్, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన జిల్లా కలెక్టర్లతో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించి హెచ్ఐవీ నియంత్రణకు చేపడుతున్న చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాల్లో హెచ్ఐవీ వ్యాప్తి పరిస్థితి, వ్యాధి నివారణకు తీసుకుంటున్న చర్యలు, మరింత సమర్థవంతంగా పనిచేయాల్సిన ప్రాంతాలపై సమీక్షించారు. హెచ్ఐవీ నియంత్రణలో భాగంగా నిర్దేశించిన మూడు కీలక 95 శాతం లక్ష్యాలను సాధించడం ద్వారా వ్యాధి వ్యాప్తిని గణనీయంగా నియంత్రించవచ్చని తెలిపారు. హెచ్ఐవీ స్థితిగతులను తెలుసుకునేలా ప్రజలకు విస్తృతంగా పరీక్షలు నిర్వహించడం, హెచ్ఐవీ పాజిటివ్‌గా నిర్ధారణ అయిన వారికి వైద్యుల పర్యవేక్షణలో నిరంతర చికిత్స అందించడం, చికిత్స ద్వారా హెచ్ఐవి నియంత్రించేలా చర్యలు తీసుకోవడం వంటి అంశాలపై దృష్టి సారించాలని సూచించారు. అలాగే హెచ్ఐవీ ఉన్న వ్యక్తులను పరీక్షల ద్వారా గుర్తించి వారి నుంచి ఇతరులకు వైరస్ సంక్రమించకుండా అవసరమైన నివారణ చర్యలు చేపట్టడంతో పాటు, ప్రజల్లో హెచ్ఐవీపై అవగాహన పెంపొందించే కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ప్రోగ్రామ్ డైరెక్టర్ జనరల్ ఇచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో హెచ్ఐవీ నివారణకు నిర్దేశించిన అన్ని లక్ష్యాలను సాధించేందుకు సమన్వయంతో పనిచేస్తామని తెలిపారు. హెచ్ఐవీ పరీక్షలు, చికిత్స, నివారణ, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. నిర్దేశించిన 95 శాతం లక్ష్యాలను సాధించేందుకు క్షేత్రస్థాయిలో ఏ విధంగా పనిచేయాలి, లక్ష్యాలను చేరుకోవడానికి తీసుకోవాల్సిన చర్యలు, సంబంధిత శాఖల మధ్య సమన్వయం తదితర అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ భారతలక్ష్మి, డీఎల్ఏటీఓ ఇన్‌చార్జి డాక్టర్ రవికుమార్, సీఎస్ఓ సాక్షి గోపాల్ పాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com